కుప్పం నియోజకవర్గానికి
కృష్ణా జలాలు..
అనంత వెంకటరెడ్డి హంద్రీ-నీవా సుజల స్రవంతిలో భాగంగా రూ. 560.29 కోట్ల వ్యయంతో చేపట్టిన కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేసి, కుప్పం నియోజకవర్గానికి నేడు చిత్తూరు జిల్లా రాజుపేట వద్ద కృష్ణా జలాలు విడుదల చేసి, గుండుశెట్టిపల్లె వద్ద బహిరంగ సభలో పాల్గొననున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
26-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 26 పేజీలు: 10+4 వెల: 6.50



కుప్పం నియోజకవర్గానికి
కృష్ణా జలాలు..
ఈ 57 నెలల్లో కుప్పం నియోజకవర్గంలోని లబ్ధిదారులకు (ఒక్కొక్కరు ఒకటికన్నా ఎక్కువ పథకాల ద్వారా లబ్ధి పొందిన నేపథ్యంలో) డీబీటీ ద్వారా రూ. 1,400 కోట్లు.. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ. 1,889 కోట్ల లబ్ధి అందించిన జగనన్న ప్రభుత్వం..


తాగు, సాగునీటి కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కుప్పం ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ...
కరువు తాండవమాడిన కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలను తరలిస్తానన్న మాట నిలబెట్టుకుంటూ..



# కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు..

కుప్పం నియోజకవర్గంలోని **110** మైనర్ ఇరిగేషన్ చెరువుల ద్వారా **6,300**ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని **4.02** లక్షల జనాభాకు తాగు నీరు అందిస్తూ.. అనంత వెంకటరెడ్డి హంద్రీ-నీవా సుజల స్రవంతిలో భాగంగా రూ. **560.29** కోట్ల వ్యయంతో చేపట్టిన కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేసి, కుప్పం నియోజకవర్గానికి నేడు చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం రాజుపేట వద్ద కృష్ణా జలాలు విడుదల చేసి, శాంతిపురం మండలం గుండుశెట్టిపల్లె వద్ద బహిరంగ సభలో పాల్గొననున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

## కుప్పం బ్రాంచ్ కెనాల్ ప్రత్యేకతలు

- పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 207.80 కి.మీ వద్ద (చిత్తూరు జిల్లా పెద్ద పంజాణీ మండలం అప్పినపల్లె చెరువు వద్ద) కుప్పం బ్రాంచ్ కెనాల్ ప్రారంభం..
- నీటి సామర్థ్యం : 6.130 క్యూమెక్స్ (216 క్యూసెక్కులు)
- కాలువ పొడవు : 123.641 కి.మీ
- వ్యయం : రూ. 560.29 కోట్లు
- కట్టడాలు : 330
- లిఫ్ట్ లు : 3
- ఆయకట్టు : 110 చెరువుల క్రింద 6,300 ఎకరాలు
- త్రాగునీరు : పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు చెందిన 4.02 లక్షల మంది ప్రజలకు..

## 'కుప్పం' అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు

- కుప్పంకు మున్సిపాలిటీ హెూదా.. రెవెన్యూ డివిజన్, పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు..
- **రూ. 66 కోట్లతో** కుప్పం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు..
- నియోజకవర్గంలోని 4 మండలాల అభివృద్ధికి మరో **రూ.100 కోట్లు** మంజూరు..
- కుప్పం జలప్రదాయిని పాలారు ప్రాజెక్టులో భాగంగా **రూ. 215 కోట్ల** వ్యయంతో **0.6 టీఎంసి** సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మాణానికి పరిపాలనా అనుమతుల మంజూరు..
- శాంతిపురం మండలం మాదనపల్లె వద్ద, గుడిపల్లె మండలం యామిగానిపల్లె వద్ద **రూ.535 కోట్ల** వ్యయంతో నిర్మించనున్న రెండు జలాశయాలకు పరిపాలన అనుమతుల మంజూరు
- కుప్పం పట్టణంలో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, కుప్పం నియోజకవర్గంలో మరో 2 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తి..
- **"వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష"** ద్వారా ఇప్పటివరకు 104 గ్రామాల్లోని **53,718 ఎకరాల్లో** రీసర్వే చేపట్టి **16,676 మంది** లబ్ధిదారులకు భూహక్కు పత్రాలు జారీ..


ఈ **57** నెలల్లో కుప్పం నియోజకవర్గంలోని లబ్ధిదారులకు (ఒక్కొక్కరు ఒకటికన్నా ఎక్కువ పథకాల ద్వారా లబ్ధి పొందిన నేపథ్యంలో) డీబీటీ ద్వారా రూ. **1,400** కోట్లు..
డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ. **1,889** కోట్ల లబ్ధి అందించిన జగనన్న ప్రభుత్వం..

## కుప్పం నియోజకవర్గం పరిధిలో వివిధ సంక్షేమ పథకాల అమలులో తేడా గమనించండి

| పథకం పేరు | లబ్ధి పొందిన విధానం | గత 5 ఏళ్ల పాలనలో (2014-2018) | ప్రస్తుత పాలనలో (2019 - నేటి వరకు) |
|---|---|---|---|
| జగనన్న అమ్మఒడి | లబ్ధిదారులు | లేదు | 35,951 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | | 154.93 Cr |
| వైఎస్సార్ చేయూత | లబ్ధిదారులు | లేదు | 19,921 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | | 84.96 Cr |
| వైఎస్సార్ ఆసరా | లబ్ధిదారులు | లేదు | 44,888 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | | 171.69 Cr |
| ఆరోగ్యశ్రీ | లబ్ధిదారులు | 7,002 | 33,795 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | 28,20,00,000 | 76,99,00,000 |
| ఆరోగ్య ఆసరా | లబ్ధిదారులు | లేదు | 21,286 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | | 9,98,00,000 |
| పెన్షన్లు | లబ్ధిదారులు | 31,252 | 38,162 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | 203.01 Cr | 507.40 Cr |
| సున్నావడ్డీ (మహిళలు) | లబ్ధిదారులు | 29,355 | 59,662 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | 15,49,00,000 | 30,30,00,000 |
| ఇళ్లు | మంజూరు చేసిన ఇళ్లు | 3,547 | 7898 |
| | పూర్తయిన ఇళ్లు | 2,968 | 4,871 |
| ఇళ్ల పట్టాలు | మంజూరైన ఇళ్లపట్టాలు | సున్నా | 14,898 (మరో 15,000 త్వరలో ) |
| సంపూర్ణ పోషణ | నమోదు చేసుకున్న తల్లులు | 10,156 | 21,020 |
| | నమోదు చేసుకున్న పిల్లలు | 24,367 | 58,541 |
| | చేసిన వ్యయం | 3,51,00,000 | 7,94,00,000 |
| రైతు భరోసా-PM Kisan | లబ్ధిదారులు | లేదు | 39,168 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | | 1,41,22,17,000 |
| విద్యా దీవెన | లబ్ధిదారులు | 8,459 | 12,093 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | 27,87,15,417 | 41,12,04,004 |
| వసతి దీవెన | లబ్ధిదారులు | 7,384 | 11,504 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | 5,84,68,646 | 20,20,38,691 |



## కుప్పం బ్రాంచ్ కెనాల్ రూట్ మ్యాప్





కుప్పం బ్రాంచ్ కెనాల్ అక్విడక్ట్

శ్రీ. అంబటి రాంబాబు,
జలవనరుల శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి " కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు" విడుదల చేసే కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా రాజుపేట వద్ద 26 ఫిబ్రవరి, 2024 నాడు ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గుజరాత్‌లోని ద్వారకా ద్వీపాన్ని కలుపుతూ నిర్మించిన సుదర్శన్ సేతును ఆదివారం ప్రధాని మోడీ ప్రారంభించిన దృశ్యం

# ద్వారకలో ప్రధాని ప్రత్యేక పూజలు

>> (గుజరాత్)ంలో ప్రధాని మోడీ మరోసారి డైవింగ్ చేశారు. ఆయన ఆదివారం హిందువుల పురాతన ఆధ్యాత్మిక నగరమైన ద్వారక వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఇందుకోసం ఆయన స్కూబా డైవింగ్ ద్వారా సముద్రజలాల్లోకి వెళ్లారు. ఒకప్పుడు శ్రీకృష్ణుడు ఈ నగరాన్ని పరిపాలించి నట్లు హిందువులు బలంగా విశ్వసిస్తారు. బెట్‌ద్వారకా ద్వీపంవద్ద ప్రధాని మోడీ ఆదివారం స్కూబా డైవింగ్ చేశారు. ఇందుకు అవసరమైన పరికరణాలను ధరించారు. అనంతరం నీటిలోకి దిగి పురాతన నగరం అవశేషాల వద్దకు చేరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తన అనుభవాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. 'సముద్ర గర్భాన ఉన్న ద్వారకలో పూజలుచేయడం ఓ దివ్యానుభవం. పురాతన యుగాల్లోని కలాతీత భక్తికి అనుసంధానమైన అనుభూతిని పొందాను. శ్రీకృష్ణుడు అందరినీ ఆశీర్వదించాలి' అని పోస్టులో పేర్కొన్నారు. దీనికి ఆ చిత్రాలను జతచేశారు. ప్రధాని కొన్ని నెలల క్రితం లక్షద్వీప్‌వద్ద స్కూబా డైవింగ్ చేసిన విషయం విదితమే. భారత్‌లోని సప్త మోక్షదాయక నగరాల్లో ద్వారక ఒకటిగా సంప్రదాయం చెబుతోంది. పశ్చిమ సముద్ర తీరంలో సౌరాష్ట్ర (నేటి గుజరాత్)లో ద్వారక పట్టణం ఉంది. దాన్ని 'ద్వారావతి' అనే పేరుతోనూ వ్యవహరించేవారు. అనేక ద్వారాలు ఉండటం వల్ల ఈ పేరు వచ్చిందని భావిస్తున్నారు. ద్వారకలో నందన, చైత్రరథ, మిశ్ర, వైభ్రాజ అనే నాలుగు ఉద్యానవనాలుండేవి. వైష్ణవ సంప్రదాయంలోని 108 దివ్య దేశాల్లో ఇది ఒకటి. మహాభారతం సభా, శాంతి పర్వాల్లో ద్వారకను గురించి అనేక విషయాల ప్రస్తావన ఉంది. జరాసంధుడు అనే రాక్షసుడి దాడుల నుంచి రక్షణ పొందేందుకు సురక్షితమైన ప్రాంతం కావాలన్న శ్రీకృష్ణుడి కోరికపై విశ్వకర్మ ద్వారకను నిర్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ సుందర నగరం అరేబియా సముద్రంలో మునిగినతో భక్తులెవరు అక్కడికి వెళ్లలేకపోతున్నారు. ఈ ప్రాచీన నగరాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా గుజరాత్ ప్రభుత్వం జలాంతర్గామి సేవలను ప్రారంభించింది. ఇందు కోసం ముంబయికి చెందిన ప్రభుత్వరంగ నౌకా సంస్థ మజ్‌గావ్ డాక్‌యార్డ్‌తో ఇటీవల ఒప్పందం కుదుర్చుకుంది. ఈ జలాంతర్గామికి 24 మంది యాత్రికులను తీసుకెళ్లే సామర్థ్యం ఉంది. పర్యాటకులతోపాటు ఇద్దరు పైలట్లు, ఇద్దరు డైవర్లు, టెక్నీషియన్, గైడ్ కూడాఉంటారు. ఇది భక్తులను అరేబియా సముద్రంలో 300 అడుగుల దిగువకుతీసుకెళ్తుంది. అక్కడినుంచి పురాతననగర శిథిలాలతోపాటు అరుదైన సముద్రజీవాలను చూడగలరు.

**దేశంలోనే అత్యంత పొడవైన తీగలవంతెన ప్రారంభం**

దేశంలోనే అత్యంత పొడవయిన తీగల వంతెనను ప్రధాని నరేంద్రమోడీ గుజరాత్‌లోని ద్వారకలో ప్రారంభించారు. 2.3 కిలోమీటర్ల పొడవున్న దీనికి సుదర్శన్‌సేతు అని పేరు పెట్టారు. ఇది ఓఖా ప్రాంతాన్ని బెట్ ద్వారకతో అనుసంధానిస్తుంది. ద్వారకాధీశ్ ఆలయ సందర్శనకు వచ్చే యాత్రికులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. మొత్తం 979 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. మొత్తం 27.20 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసల్లో నిర్మించిన ఈ బ్రిడ్జిపై 2.5 మీటర్ల వెడల్పు ఉన్న ఫుట్‌పాత్‌కూడా ఉంది. దీనిపై రెండు వైపులా భగవద్గీత శ్లోకాలు, శ్రీకృష్ణుడి చిత్రాలు ఉంచారు. ఈ వంతెనపై పలుచోట్ల సోలార్ ప్యానెళ్లు ఏర్పాటుచేసి ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తిచేయనున్నారు.



ఆదివారం మంగళగిరిలో 'ఎయిమ్స్'ను వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్ జ్యోతిప్రజ్వలన చేస్తున్నచిత్రం

# మంగళగిరి ఎయిమ్స్ జాతికి అంకితం

## వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ, హాజరైన గవర్నర్ నజీర్

**అమరావతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) మంగళగిరిలో ఆదివారం సాయంత్రం ప్రధాని మోడీ రాజ్‌కోటి నుంచి వర్చువల్‌గా జాతికి అంకితం చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాక మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యాశాఖ మంత్రి విడదల రజనీ, వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి. కృష్ణబాబు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ దూడీ, రాజ్యసభ సభ్యులు జీవిఎస్ నరసింహం, సిఎం రమేష్, పార్లమెంట్ సభ్యులు సత్యవతి, ఎయిమ్స్ డైరెక్టర్, సిఇఒ డాక్టర్ మధుబానందకర్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. మంగళగిరిలో 183.11 ఎకరాల్లో 960 పడకలు, ఆసుపత్రి, 125 సీట్ల వైద్య కళాశాలతో ఏర్పాటు చేసిన ఎయిమ్స్‌ను ప్రధాని నరేంద్ర మోడీ రాజ్‌కోట్ నుంచి వర్చువల్‌గా జాతికి అంకితం చేస్తూ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.. దీంతోపాటు ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్‌హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో కడప, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ నెల్లూరు, ఎసిఎస్సార్ గవర్నమెంట్ మెడికల్‌కాలేజీ, శ్రీకాకుళం, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, తిరుపతి , శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ, రాజమహేంద్రవరం (తూర్పుగోదావరి జిల్లా) గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, కర్నూలు, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ విజయనగరం, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ తెనాలి (గుంటూరుజిల్లా), జిల్లా ఆసుపత్రి హిందూపూర్ (శ్రీ సత్యసాయి జిల్లా) ఆసుపత్రుల్లో 9 క్రిటికల్ కేర్ బ్లాక్‌ల నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫకాలు, పెదవాల్తేరు (విశాఖపట్నం)లోని స్టేట్ ఫుడ్ ల్యాబ్ క్యాంపస్‌లో నిర్మించిన మైక్రో బయాలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్, నాలుగు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ప్రధానిమోడీ వర్చువల్‌గా ఆవిష్కరించారు.

# లారీని ఢీకొన్న స్కార్పియో

## మదనపల్లె-బెంగళూరు జాతీయ రహదారిపై ఘోరప్రమాదం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనం

**మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** మదనపల్లె – బెంగళూరు జాతీయ రహదారిపై ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారి రక్తంతో తడిసిన విషాదకర సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. స్కార్పియో వాహనం లారీని ఢీకొట్టడంతో పాటు, నడిచి వెళ్లుతున్న ఇద్దరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో మదనపల్లె పట్టణంకు చెందిన తిలక్ (19), శ్రీనాథ్ (25), విక్రమ్ (30), బార్లపల్లికి చెందిన చంద్ర (50), సుబ్రమణ్యం ఆచారి (60)లు దుర్మరణం చెందగా, చరణ్‌కుమార్ (25), మహేష్ (39), హరీష్ (30)లు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం జగన్‌కాలనీకి చెందిన మల్లికార్జున, భాగ్యమ్మ దంపతుల కుమారుడు తిలక్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. తట్టివారిపల్లికి చెందిన శ్రీనాథ్ ఆర్మీకి వెళ్లటంకోసం శిక్షణలో వుండగా, లేట్ చలపతి కుమారుడు విక్రమ్ అమెరికా ఉద్యోగం చేస్తూ ఇటీవలే వెకేషన్ పిరియడ్‌లో మదనపల్లెకు విచ్చేశాడు. మరో వారం రోజుల్లో విక్రమ్ తిరిగి అమెరికాకు వెళ్లాల్లి వుంది. ఈ ముగ్గురు పట్టణంకు చెందిన చరణ్‌కుమార్, మహేష్, హరీష్‌లతో కలిసి స్కార్పియోలో బార్లపల్లికి వెళ్లి తిరిగి మదనపల్లెకు వస్తుండగా, బార్లపల్లి సమీపంలోనే లారీనిఢీకొంది. ఆదే సమయంలో పాలువిక్రయించుకుని ఇంటికి నడిచి వెళ్లుతున్న చంద్ర, సుబ్రమణ్యం అచారిలను కూడా ఈ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తిలక్, శ్రీనాత్, విక్రమ్‌లతోపాటు, నడిచివెళ్లుతున్న రైతులు చంద్ర, సుబ్రమణ్యం అచారిలు అక్కడికక్కడే మృతి చెందగా, మహేష్, హరీష్, చరణ్‌కుమార్‌లు గాయపడ్డారు. గాయ పడిన వీరిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, వీరిలో మహేష్, హరీష్‌ల పరిస్థితి విషమంగా వుందని వైద్యులు తిరుపతికి రెఫర్ చేశారు. సంఘటనా జరిగిన విషయం తెలుసుకున్న తాలుకా సిఐ ఎన్.శేఖర్ సిబ్బందితో సంఘటనాస్థలంకు చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను శవపరీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

**రోడ్డుపై ధర్నా నిర్వహించిన బార్లపల్లి గ్రామస్తులు...**

నడిచి వెళ్లుతున్న ఇద్దరు రైతులు చంద్ర, సుబ్రమణ్యం అచారిలో రోడ్డు ప్రమాదంలో చనిపోవటంతో ఆ గ్రామ ప్రజలు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడపటంతోనే తమ గ్రామస్థులు చనిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యంగా వహరిస్తుండటంతోనే వాహనదారులు కర్ణాటకరాష్ట్ర సరిహద్దులో మద్యంసేవించి వస్తున్నారన్నారు. పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి కేసులు పెడితే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇకపై రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని పోలీసులు హామీ ఇవ్వటంతో వారు ధర్న విమర్శించారు.

# గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతం

## 889 పోస్టులకు 4.43 లక్షలమంది హాజరు: చైర్మన్ గౌతం సవాంగ్

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రూప్–2 ప్రిలిమినరీ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిసాయి.889 గ్రూప్–2 పోస్టులకు ఈపరీక్షలు జరిగాయి.రాష్ట్ర వ్యాప్తంగా 1327 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. ఉదయం 10.30గంటల నుంచి 1గంట వరకు ఎగ్జామ్స్ నిర్వహించిన ఈ పరీక్షా కేంద్రాల్లో కొన్నింటిని ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్‌సవాంగ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 4.63లక్షల మంది ఈ పరీక్షలు రాసారని తెలిపారు.ఈ పరీక్షలు సజావుగా జరిగేందుకు నిరంతర పర్యవేక్షణకై 24 మంది అఖిల భారత సర్వీసులు అధికారులు 450మంది రూట్ అధికారులు,1330 మంది లైజనింగ్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 24వేల 142మంది ఇన్విజిలేటర్లు. మరో 8500 ఇతర సిబ్బందిని ఆయా పరీక్షా కేంద్రాల్లో నియమించడం జరిగిందన్నారు.విస్తృత బందోబస్తు చర్యల్లో భాగంగా 3971 మంది పోలీసు సిబ్బందిని నియమించడంతో పాటు పరీక్షా పత్రాలు, జవాబు పత్రాలు తదితర కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్దేశిత ప్రాంతాలకు సురక్షితంగా తరలించేందుకు వీలుగా 900 మంది ఎస్కార్ట్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.ఈ చర్యల కారణంగా ఎటువంటి మాల్ ప్రాక్టిస్ నమోదు కాలేదని తెలిపారు.



చిత్తూరు జిల్లా నకిలీ అడ్మిట్ కార్డుతో వచ్చిన వ్యక్తిని పట్టుకున్నా మన్నారు. నకిలీ హాల్ టిక్కెట్టు తయారుచేసిన వ్యవహారంపపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. జూన్ లేదా జూలై నెలల్లో గ్రూప్–2 ప్రిలిమినరీ పరీక్షా ఫలితాలు ఉంచాయన్నారు. మార్చి17న గ్రూప్–1 పరీక్ష ఉంటుందన్నారు. వాయిదా వదంతులు నమ్మకుండా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు -148

## మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 148 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,29,035కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,94,660 మంది కోలుకోగా 897 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,478కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

**వారం - వర్జ్యం**

తేది : 26-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
విదియ రా.11.17, ఉత్తర తె.4.30
వ.ఉ.9.31-11.20, దు.మ.12.52-1.39
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

**వార్తాఫలం**

**మేషం :** మనస్సును ప్రశాంతంగా ఉంచుకొనడానికి ప్రయత్నిస్తారు. రాజకీయంగా అనుకూలం.

**వృషభం :** మిత్రులు లేక బంధువులకు కొంత ధనాన్ని ఋణంగా ఇస్తారు. సభలలో పాల్గొంటారు.

**మిథునం :** కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిణమించే సూచనలున్నాయి.

**కర్కాటకం :** సొంతవర్గాన్ని బలోపేతం చేసుకునే చర్యలను ముమ్మరం చేస్తారు.

**సింహం :** నిష్కారణమైన కలహాలను పరిష్కరించుకొనడానికి మౌనమే శరణ్యం.

**కన్య :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అండదండగా నిలుస్తాయి. వాహన యోగ సూచన.

**తుల :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగు చూస్తాయి. పేరు ప్రఖ్యాతలను కలిగి ఉంటారు.

**వృశ్చికం :** స్థిరాస్తుల తాలూకా వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి. సమావేశాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు :** వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు కలిసి వస్తాయి. చెల్లింపులను సకాలంలో చెల్లిస్తారు.

**మకరం :** చాలా వరకు అనేక విషయాలు మీ కనుసన్నలలో నడుస్తున్నట్లుగా భావిస్తారు.

**కుంభం :** ఆవేశానికన్నా ఆలోచనకు ప్రాధాన్యతనిస్తారు. చాలా విషయాలలో నష్టపోతారు.

**మీనం :** ఎవరినీ నొప్పించకుండా జాగ్రత్తగా మసలుకుంటారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గ్రామీణ రోడ్ల నిర్మాణం పూర్తి

>> శ్రద్ధను పెట్టాలన్నారు.ఈ బీచ్ కారిడర్ ప్రపంచంలోనే అత్యుత్తమైనదిగా నిలవాలన్నారు. విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు వీలైనంత త్వరగా చేరుకోవాలన్నారు.అదే విధంగా ఎయిర్‌పోర్టు నుంచి కుడా నగరానికి వీలైనంత త్వరగా రావాలన్నారు.దీంతో పాటుగా రహదారిని అనుకుని పర్యాటక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయన్నారు.దీని వలన రోడ్డుకు అత్యంత ప్రాధాన్యత పెరుగుతుందన్నారు.ఇప్పుడున్న విమానాశ్రయంలో పౌర విమానాల రాకపోకలపై నిరంతరం ఆంక్షలు ఉంటున్నాయన్నారు. రాత్రి పూట ల్యాండింగ్ కుడా నేవి ఆంక్షలు కారణంగా కష్టం అవుతొందన్నారు. ఇటువంటి నేపథ్యంలో బీచ్ కారిడార్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.108 సర్వీసులు మరింత సమర్థవంతంగా పని చేయాలన్నారు.ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడటం,నిర్ణీత సమయంలో ఆస్పత్రులకు చేర్చడంలో 108 కీలక పాత్రను పోషిస్తోందని అధికారులు సమావేశంలో అధికారులు సీఎం జగన్మోహనరెడ్డికి తెలిపారు. గోల్డెన్ అవర్‌లోగా వారిని ఆస్పత్రులకు చేర్చడంతో చాలా మంది ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1190 బ్లాక్‌స్పాట్స్‌ను గుర్తించామన్నారు. ఇందులో 520 స్పాట్స్‌రు రెక్టిపై చేసామన్నారు.ఆర్అండ్‌బీ నిర్వహిస్తున్న నేషనల్ హైవేల్లోను 78 బ్లాక్‌స్పాట్స్‌ను రెక్టిపై చేసినట్లు అధికారులు తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు అధికారులు పలు కారణాలు సమావేశంలో వెల్లడించారు.

ప్రమాదాలను నివారించేందుకు రోడ్డుపై లేన్‌మార్కింగ్ చాలా స్పష్టంగా ఉండే విధంగా చూడాలన్నారు.బైక్‌లకు ప్రత్యేక లేన్, నాలుగు చక్రాల వాహనాలకు ప్రత్యేక లేన్స్ ఏర్పాటు చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.రోడ్ల పక్కన దాబాల్లో మద్యం అమ్మకాలు జరుగకుండా చూస్తూ ప్రమాదాలు చాలా వరకు తగ్గుతాయన్నారు,ప్రధాన రహదారులు ముఖ్యమైన రోడ్ల పక్కన యాక్సెస్ బారియర్స్ ఉండాలన్నారు,ఈ మేరకు తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో విస్తారంగా పటిష్టంగా రహదారులను నిరి మ్మిస్తామని సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు,రోడ్‌సెఫ్టీ కౌన్సిల్ (రహదారి భద్రతా మండలి) ద్వారా రహదారి రక్షణ ఏజెన్సీ ఏర్పాటు, ఫండ్ ఏర్పాటుకు సీఎం జగన్ అనుమతిని ఇచ్చామన్నారు. ప్రతి పార్లమెంటరీ నియోజక వర్గానికి ఒక ఆర్టీసీ ప్రభుత్వ భాగస్వామ్యంతో డ్రైవింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సదుపాయాలను ఆర్టీసీ వినియోగించుకోవడంతో పాటుగా, ప్రస్తుతమున్న సిబ్బందికి డ్రైవింగ్‌లో మరిన్ని మెళుకులను ఇవ్వడానికి వినియోగించుకోవచ్చునన్నారు. ట్రామా కేర్ సెంటర్లను కొత్త జిల్లాలకు అనుసంధానంగా ప్రతి జిల్లాలోను ఏర్పాటు చేయాలన్నారు.కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 మెడికల్ కళాశాలల్లో కుడా ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.దీని వలన రోడ్డు ప్రమాద బాధితులకు మేలు జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం ఎక ౖవగా జరగాలనే దిశలో ప్రభుత్వ అడుగడుగున చర్యలు చేపట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అభివృద్ధి చెందితే రవాణా వ్యవస్థకు మెరుగుపడుతుందన్నారు. రోడ్డుప్రమాదబాధితులకు చికిత్స కోసం క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అందే విధంగా ఆరోగ్యశ్రీనెట్‌వర్క్ ఆస్పత్రుల జాబితాలోకి ప్రోత్సహం ఇవ్వాలన్నారు. ఐరాడ్ యాప్ వినియోగించుకుని ప్రమాదాలపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలన్నారు.ఈ అప్డేట్స్ ద్వారా బాధితులకు సహయం అందాలన్నారు, రోడ్డు ప్రమాద బాధితులకు బీమా పరిహారం దక్కేవిధంగా ప్రత్యేకచర్యలు తీసుకోవాలన్నారు. పిపిపి పద్ధతిలో రవాణాశాఖ ద్వారా ఆటోమేటెడ్ ఎఫ్‌సి టెస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖనగరానికి ప్రపంచంలోనే అత్యంత బీచ్ కారిడర్ నిర్మాణంతో గుర్తింపును తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఒక నిర్దిష్ట వ్యవధిలో రహదారులన్నింటిని పూర్తి స్థాయిలో రవాణాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో దశలవారిగా మొత్తంగా రూ.నాలుగువేల కోట్లకు పైగా నిధులను వ్యయం చేస్తూ గ్రామాలో రోడ్లకు మహర్దశను తీసుకుని వచ్చేందుకు చర్యలను నిర్మాణాత్మకంగా ప్రణాళికా యుతంగా అమలు చేస్తోందన్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని రహదారులను పిఎంజిఎస్‌వై నిధులతో ఆధునీకరిస్తున్నారు. ఇప్పటికే 2,684 కిలోమీటర్లు రోడ్లను ఆధునీకరించిన నేపథ్యంలో మరో 916.22 కిలో మీటర్లు పొడువు రోడ్లును ఆధునీకరించలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో 115 అధ్వాన్నంగా మారినపాత తారురోడ్డును పునిర్మించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆమోదం తెలిపింది.ఈ రోడ్లతో పాటుగా 74 వంతెనలను కుడా నిర్మించేందుకు కార ౖచరణతో ముందుకు వెళ్ళాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:25/02/24

| DAY - SINGAM SERIES Dr No:227 | DAY - KUIL SERIES Dr No:227 |
|---|---|
| 1st Prize Rs.100000/- 715256 | 1st Prize Rs.100000/- 813773 |
| 2nd Prize Rs.7000/- 99360 | 2nd Prize Rs.7000/- 17592 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23623 39682 42511 49110 65376 | 04099 04594 13033 26395 35545 |
| 65405 69234 85227 87750 94447 | 36121 42887 52830 82741 95220 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1481 1605 1795 2497 2688 4632 5971 | 0089 1138 3148 3328 4600 5169 6035 |
| 7378 8328 8789 | 6213 7602 9369 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1998 2997 3923 4637 5275 7303 7402 | 0719 2379 4254 4463 4479 5855 6450 |
| 7586 8006 8127 | 7436 8820 9969 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0252 1581 2594 4731 6014 7421 9108 | 0032 1701 2907 4381 5939 7677 8807 |
| 0349 1666 2709 4788 6017 7584 9242 | 0057 1775 3045 4423 6154 7704 9217 |
| 0383 1699 2734 4817 6041 7664 9338 | 0335 1806 3194 4573 6163 7820 9232 |
| 0540 1757 2825 4955 6148 7982 9605 | 0374 1909 3325 4701 6505 7965 9310 |
| 0637 2094 2875 5134 6330 8194 9654 | 0432 1920 3385 4773 6589 8039 9374 |
| 0710 2134 2961 5164 6473 8278 9711 | 0746 2073 3409 4806 6737 8196 9489 |
| 0972 2144 3012 5336 6508 8371 9713 | 0960 2168 3621 4878 6753 8247 9611 |
| 0988 2243 3193 5477 6564 8416 9895 | 1008 2423 3714 5003 6764 8248 9685 |
| 1009 2253 3587 5478 6722 8503 9913 | 1077 2483 3735 5067 6788 8328 9697 |
| 1014 2348 3887 5558 6840 8583 9969 | 1245 2492 3754 5164 6862 8504 9921 |
| 1112 2380 4029 5668 6983 8625 | 1378 2595 3768 5209 7148 8588 |
| 1228 2417 4141 5847 7121 8795 | 1435 2677 3909 5222 7311 8631 |
| 1258 2498 4392 5853 7135 8818 | 1598 2710 4119 5552 7356 8659 |
| 1281 2551 4529 5880 7302 8975 | 1631 2719 4276 5776 7411 8717 |
| 1401 2577 4721 5946 7394 9066 | 1676 2777 4316 5814 7578 8720 |

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:25/02/24

| DAY - ROSA SERIES Dr No:227 | DAY - DEAR SERIES Dr No:227 |
|---|---|
| 1st Prize Rs.100000/- 445497 | 1st Prize Rs.100000/- 264599 |
| 2nd Prize Rs.7000/- 58651 | 2nd Prize Rs.7000/- 07472 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15956 21579 25438 42121 43097 | 01816 03607 09754 25206 32660 |
| 72159 80891 92571 95638 99038 | 44368 48014 93908 96639 98784 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0197 1330 1612 2354 4630 5814 8364 | 2263 2989 3314 5022 6586 7331 7350 |
| 8394 8811 9726 | 7483 9525 9839 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0638 1772 2519 4948 5733 5897 6283 | 0697 1251 1722 1830 2159 3555 6308 |
| 7236 7734 9632 | 7097 9538 9625 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1564 2913 4306 5929 7305 9020 | 0006 2034 3878 4729 5920 7176 9093 |
| 0202 1715 2915 4360 6087 7322 9141 | 0047 2136 3900 4732 5995 7304 9124 |
| 0276 1796 3027 4364 6125 7607 9295 | 0223 2243 3938 4901 6052 7337 9191 |
| 0293 1852 3056 4551 6192 7610 9380 | 0291 2437 4031 4957 6202 7772 9259 |
| 0369 2135 3061 4649 6331 7685 9418 | 0300 2496 4195 5088 6335 8128 9288 |
| 0475 2246 3102 4776 6483 7686 9447 | 0336 2575 4234 5242 6377 8136 9584 |
| 0687 2316 3110 4856 6495 7804 9582 | 0705 2691 4244 5285 6385 8163 9610 |
| 0918 2378 3184 4981 6515 7842 9757 | 0732 3326 4267 5410 6480 8260 9876 |
| 1178 2395 3338 5212 6538 8001 9877 | 0930 3359 4325 5436 6572 8559 9893 |
| 1200 2436 3428 5272 6638 8197 9909 | 1109 3398 4401 5439 6619 8611 9980 |
| 1207 2462 3451 5440 6704 8382 | 1138 3532 4435 5625 7001 8613 |
| 1426 2569 3513 5441 6956 8414 | 1150 3553 4447 5644 7054 8689 |
| 1443 2598 3515 5588 7071 8604 | 1545 3643 4495 5685 7121 8828 |
| 1533 2690 3865 5798 7119 8646 | 1870 3764 4573 5807 7145 8869 |
| 1548 2691 3923 5873 7229 8954 | 2018 3831 4589 5916 7167 8880 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:25/02/24

| DAY - THANGAM SERIES Dr No:227 | DAY - VAIRAM SERIES Dr No:86 |
|---|---|
| 1st Prize Rs.100000/- 571965 | 1st Prize Rs.50000/- 135499 |
| 2nd Prize Rs.7000/- 41377 | 2nd Prize Rs.7000/- 48542 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03185 06362 22616 28977 57590 | 11247 33138 40432 41052 48521 |
| 58599 68466 71978 89198 92958 | 54672 63476 76743 88319 94418 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1658 3495 4680 5140 6804 6813 7017 | 0348 1820 2098 2184 2359 3211 5019 |
| 8366 8942 9877 | 5078 6781 8481 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0196 0416 1309 1826 2288 3324 9164 | 0022 0151 1220 2383 3228 3564 4228 |
| 9380 9450 9825 | 7116 7735 8903 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0138 1823 2703 3991 5380 7972 9074 | 0068 1201 2416 4132 5771 6754 8448 |
| 0252 1879 2840 4082 5391 8028 9200 | 0126 1283 2540 4316 5798 6804 8700 |
| 0346 1892 2859 4150 5435 8065 9419 | 0212 1586 2558 4449 5820 7010 8961 |
| 0348 1904 2921 4210 5752 8092 9671 | 0227 1665 2582 4465 5850 7077 9105 |
| 0353 2025 2950 4352 6150 8174 9673 | 0266 1707 2688 4800 5969 7082 9135 |
| 0411 2026 3066 4385 6197 8198 9693 | 0388 1735 2769 5085 6016 7156 9248 |
| 0449 2184 3126 4418 6436 8271 9695 | 0423 1773 2928 5238 6100 7307 9439 |
| 0593 2188 3344 4594 6650 8297 9802 | 0448 1926 2939 5267 6150 7404 9465 |
| 0649 2202 3361 4643 6738 8390 9948 | 0602 1965 2994 5403 6226 7571 9946 |
| 0698 2339 3417 4711 6821 8644 9998 | 0627 2078 3056 5453 6350 7623 9975 |
| 0727 2370 3514 4742 7495 8679 | 0769 2130 3077 5460 6364 7658 |
| 1096 2415 3553 4926 7521 8785 | 0856 2167 3290 5547 6551 7856 |
| 1174 2577 3636 4998 7577 8930 | 0878 2227 3489 5557 6636 7989 |
| 1317 2581 3793 5270 7771 9008 | 0901 2307 3672 5654 6669 8024 |
| 1371 2676 3899 5325 7888 9047 | 1028 2412 3990 5742 6696 8350 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:25/02/24

| DAY - NALLANERAM SERIES Dr No:227 | DAY - MANI SERIES Dr No:86 |
|---|---|
| 1st Prize Rs.50000/- 354327 | 1st Prize Rs.50000/- 965854 |
| 2nd Prize Rs.7000/- 79957 | 2nd Prize Rs.7000/- 53663 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16239 27970 39084 39426 47169 | 10129 12955 15395 18835 33614 |
| 49979 56974 58315 62062 79781 | 39860 51473 61238 70123 70227 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2595 3945 4708 5664 6212 7095 8140 | 0066 4779 5041 6113 6596 7974 8492 |
| 8277 8737 9844 | 9489 9608 9881 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0915 3492 4388 4616 5372 6036 6939 | 1562 2027 2845 2883 3468 3755 4448 |
| 7741 9522 9759 | 7156 7650 8346 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 0953 2302 3924 5844 7526 9554 | 0007 1799 3296 4734 6127 7316 8259 |
| 0082 1078 2477 4010 5866 7554 9565 | 0108 1804 3483 4833 6135 7327 8374 |
| 0110 1288 2536 4213 5958 7673 9596 | 0200 1980 3575 4922 6241 7463 8635 |
| 0166 1303 2708 4387 6078 7912 9598 | 0234 2145 3643 5080 6260 7477 8715 |
| 0209 1401 3012 4753 6140 8107 9657 | 0250 2149 3652 5090 6309 7493 9359 |
| 0284 1554 3114 4784 6173 8209 9835 | 0614 2294 3685 5104 6355 7552 9406 |
| 0295 1565 3177 4977 6386 8470 9886 | 1282 2677 3849 5342 6367 7608 9481 |
| 0338 1594 3313 5079 6441 8618 9898 | 1376 2960 4098 5426 6674 7717 9516 |
| 0364 1713 3425 5155 6668 8696 9939 | 1398 2974 4122 5502 6685 7774 9672 |
| 0369 1741 3518 5444 6783 8893 9958 | 1446 2991 4148 5592 6695 7786 9679 |
| 0384 1757 3528 5457 7028 8955 | 1467 3135 4434 5731 6725 7822 |
| 0505 1873 3574 5642 7223 9077 | 1581 3150 4437 5871 6763 7952 |
| 0705 2085 3658 5751 7305 9315 | 1609 3165 4456 5897 7030 8103 |
| 0768 2109 3693 5776 7404 9488 | 1715 3206 4489 5900 7097 8162 |
| 0937 2284 3739 5828 7485 9537 | 1775 3215 4596 6107 7312 8240 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:25/02/24

| DAY - KUMARAN SERIES Dr No:227 | DAY - VISHNU SERIES Dr No:227 |
|---|---|
| 1st Prize Rs.50000/- 658985 | 1st Prize Rs.50000/- 934598 |
| 2nd Prize Rs.7000/- 27897 | 2nd Prize Rs.7000/- 56285 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10003 12003 15068 36470 40170 | 13254 20027 35126 49358 63301 |
| 52480 53432 57194 70668 78291 | 70816 73401 89940 92383 98000 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1035 1626 1782 2434 3595 3961 4444 | 0066 0347 0875 0915 1324 2138 3141 |
| 7959 7971 9258 | 3733 7396 7608 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0619 3414 5838 6627 8121 8514 8602 | 0156 0674 3867 4393 5144 6270 6853 |
| 8634 8678 9694 | 7319 8347 9663 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0192 1934 3546 6110 7323 8490 9215 | 0031 0994 2668 5325 6272 7758 8991 |
| 0328 2009 3601 6210 7433 8531 9286 | 0058 1151 2806 5448 6304 7816 9087 |
| 0454 2098 3659 6247 7581 8547 9347 | 0335 1206 2905 5451 6416 7844 9335 |
| 0734 2405 3830 6298 7912 8548 9449 | 0344 1349 3095 5522 6639 7926 9478 |
| 0755 2536 4333 6301 7939 8578 9472 | 0353 1502 3308 5524 6704 7961 9489 |
| 0828 2760 4580 6325 7949 8676 9541 | 0439 1512 3390 5589 6775 8031 9572 |
| 0880 2802 4603 6356 7997 8732 9636 | 0536 1571 3646 5706 6805 8113 9631 |
| 0905 2821 4664 6479 8015 8743 9754 | 0540 1621 3824 5883 6878 8306 9705 |
| 1040 2856 4720 6503 8027 8854 9824 | 0566 1706 3831 5920 6910 8348 9805 |
| 1353 2884 5023 6509 8067 8886 9937 | 0586 1761 4241 6011 7007 8362 9884 |
| 1446 2994 5103 6656 8081 8898 | 0613 2328 4517 6053 7080 8375 |
| 1819 3003 5425 6817 8176 8963 | 0899 2347 4977 6084 7231 8513 |
| 1849 3020 5723 7024 8207 9033 | 0977 2444 5057 6096 7359 8517 |
| 1868 3218 5910 7104 8247 9089 | 0978 2496 5251 6187 7440 8525 |
| 1873 3457 6008 7306 8294 9096 | 0991 2573 5289 6252 7630 8568 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:25/02/24

| SWARNALAXMI SERIES Dr No:227 | DAY - LION SERIES Dr No:86 |
|---|---|
| 1st Prize Rs.50000/- 347926 | 1st Prize Rs.50000/- 824509 |
| 2nd Prize Rs.7000/- 71610 | 2nd Prize Rs.7000/- 46838 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14980 25426 25876 36857 47336 | 13311 24856 35996 46125 57191 |
| 58303 69178 69822 82162 82956 | 68315 68644 79683 81935 92729 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0095 0912 1356 3975 4888 5588 5650 | 1522 3096 3167 3815 4649 5094 6756 |
| 6411 7717 8260 | 6921 8024 9592 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1771 1933 2150 2195 2824 5321 6699 | 0041 1426 4006 4757 4923 7079 7226 |
| 7207 7714 9934 | 7621 9257 9737 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1522 2752 4493 6166 8013 9599 | 0055 2732 4063 5260 6601 7400 8584 |
| 0094 1538 2979 4501 6200 8252 9611 | 0082 2978 4066 5406 6671 7434 8680 |
| 0097 1739 2982 4613 6249 8317 9675 | 0557 3055 4082 5551 6689 7464 8698 |
| 0119 1818 3076 4785 6373 8385 9786 | 0608 3139 4353 5640 6731 7574 8867 |
| 0272 1951 3292 4845 6401 8483 9861 | 0926 3174 4492 5675 6769 7743 9089 |
| 0644 1952 3511 4905 6802 8557 9869 | 1303 3440 4538 5761 6777 7883 9276 |
| 0723 2108 3634 4943 6830 8589 9930 | 1312 3450 4565 5975 6795 7956 9420 |
| 0737 2185 3711 4999 6848 8642 9952 | 1329 3471 4606 6015 6966 7975 9464 |
| 0877 2254 3777 5159 7183 8706 9959 | 1388 3669 4756 6087 7118 8122 9537 |
| 1141 2334 3976 5203 7348 8717 9981 | 1393 3755 4823 6127 7158 8173 9567 |
| 1305 2511 4038 5325 7368 8779 | 2177 3859 4840 6193 7173 8352 |
| 1391 2573 4228 5352 7419 9228 | 2203 3875 4893 6284 7195 8430 |
| 1447 2618 4382 5582 7690 9280 | 2336 3886 4924 6521 7341 8458 |
| 1470 2648 4397 5625 7807 9518 | 2402 3922 4937 6527 7352 8512 |
| 1478 2714 4438 5930 7818 9521 | 2692 4028 4962 6572 7383 8549 |

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 26 పేజీలు: 10+4 వెల: 6.50


మంగళగిరి ఎయిమ్స్ జాతికి అంకితం 2లో

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు: 8 మంది మృతి 5లో








ఆదివారం సముద్రగర్భంలోని ద్వారక వద్దకు వెళ్లి తిరిగి పైకి వచ్చిన ప్రధాని మోడీ

## సముద్ర గర్భంలోని ద్వారకలో ప్రధాని ప్రత్యేక పూజలు

**దేవభూమి ద్వారకా, ఫిబ్రవరి 25:** పురాతన ఆధ్యాత్మిక నగరం ద్వారకాను వీక్షించేందుకు ప్రధాని మోడీ స్కూబా డైవింగ్ చేశారు. సముద్ర గర్భాన నిక్షిప్తమైన ఆ మహానగరాన్ని దర్శించుకుని పూజలు చేశారు. కొన్ని నెలల వ్యవధిలోనే అరేబియా సము >>2

## లారీని ఢీకొన్న స్కార్పియో మదనపల్లె-బెంగళూరు జాతీయ రహదారిపై ఘోరప్రమాదం

ఐదుగురి మృతి, ముగ్గురికి గాయాలు

### హంద్రీ-నీవా కాలువల నుంచి

# జలజలా కృష్ణా జలాలు

## నేడు విడుదల చేయనున్న సిఎం జగన్

## కుప్పం నియోకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటన

**కుప్పం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుప్పం నియోజకవర్గ ప్రజలు నలభై యేళ్లుగా ఎదురుచూసిన కలను సాకారం చేయనున్నారు. అలాగే కుప్పం ప్రజలు,రైతుల చిరకాల వాంఛకు శ్రీకారం చుట్టనున్నారు. సిఎం జగన్ సోమవారం కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పర్యటించను న్నారు. తొలుత రామకుప్పం మండలంలోని రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువల్లోకి చేరుకున్న కృష్ణాజలాలకు పూజలు నిర్వహించి కృష్ణా జలాలను కుప్పం ప్రజలకు విడుదల చేస్తారు. అనంతరం కుప్పం ప్రాంతరైతులు, ప్రజలచిరకాల వాంఛ అయిన పాలారు ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు 214.81కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద జరిగే బహిరంగ సభలో సిఎం వైఎస్ జగనో ్మహన్‌రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.

**తండ్రి తలచిన ప్రాజెక్టుకు తనయుడు శ్రీకారం :** కుప్పం నియోజకవర్గంలోని రైతులు, ప్రజల సాగు,తాగునీటి కష్టాలు తీర్చేందుకు గాను 2006లో అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుప్పం మండలం గణేష్‌పురం వద్ద పాలారు ప్రాజెక్టు నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం అప్పట్లోనే 55కోట్ల నిధులు కేటాయించి టెండర్లు సైతం పిలిచారు. హైదరాబాదుకు చెందిన సంస్థ కాంట్రాక్టు దక్కించుకుంది. పాలారు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుప్పం వచ్చినా అప్పటికే తమిళనాడుప్రభుత్వం పాలారు ప్రాజెక్టు నిర్మాణంపై సుప్రీంకోర్టు తలుపుతట్టింది. దీంతో ఆనాటి నుంచి నేటి వరకు పాలారు ప్రాజెక్టు సుప్రీంకోర్టు పరిధిలోనే కొనసాగింది. అయితే తాజాగా పాలారు ప్రాజెక్టు నిర్మాణంకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం 214.81 కోట్ల నిధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. ఈనిధులతోనే అటవీ క్లియ రెన్స్, భూములు కోల్పోయే రైతులకు పరిహారం, ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టాలని నిర్ణయించి నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తలచిన పాలారు ప్రాజెక్టు నిర్మాణంకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం శ్రీకారం చుట్టనున్నారు.

2022లో కుప్పంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటించారు. మరలా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 2024లో మరలా కుప్పంలో పర్యటించనుండడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

### మార్చి నాటికి గ్రామీణ

# రోడ్ల నిర్మాణం పూర్తి

### అనుసంధాన దారులు, వంతెనల నిర్మాణం కూడా సత్వరమే పూర్తి

### రోడ్ల నిర్మాణం, నిర్వహణకు రూ. 2205 కోట్లు ఇచ్చాం: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా వ్యవస్థ సులభతరం చేసినట్లు సిఎం వైఎస్ జగన్ స్పష్టం చేసారు.రాష్ట్రంలో దాదాపు నిర్దేశిత గ్రామీణ రోడ్ల నిర్మాణం మార్చి నాటికి పూర్తి కావాలన్నారు. సమాచారశాఖ, సిఎంఒ, రోడ్లు భవనాల శాఖల ప్రగతి నివేదికలను అనుసరించి సిఎం జగన్ గ్రామీణ రహదారులు. అనుసంధాన దారులు, వంతెన నిర్మాణంపై సంబంధిత అధికారుల నుంచి ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారం తీసుకుంటు న్నారు. ఈ సందర్భంలోనే సిఎం జగన్ పలు విష యాలు వెల్లడిస్తున్నారు. నూతన రోడ్ల నిర్మాణం, పాడైన వాటికి మరమ్మత్తులు,నిర్వహణాంశాల్లో అత్యంత బాధ్యతగా ప్రభుత్వం వ్యవహరించా లన్నారు. రోడ్ల నిర్మాణ పురోగతిపై అధికారులను ఆరా తీసారు. రాష్ట్ర చరిత్రలో రోడ్లనిర్మాణ, నిర్వా హణ,మరమ్మత్తులకు రూ.2205కోట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు.అధికారులు వెల్లడించినట్లు ఈ ఏడాది మే చివరినాటికి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ హయంలో నుంచి భీమిలి-భోగాపురం తిరిగి ఎన్‌హెచ్-16 అనుసంధానం అయ్యే బీచ్ కారిడార్ నిర్మాణం కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్‌కు సమావేశంలో అధికారులు వివరించారు, రోడ్డు నిర్మాణ రీతులు(డిజైన్)పై ప్రత్యేక >>2

గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతం 2లో




అనుభవించడం కంటే, అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.

-వోల్టేర్

# యుద్ధం అందరికీ అరిష్టమే!

ఏళ్లు గడుస్తున్నా ఐరోపా ఖండంలో రెండు దేశాల మధ్య రగిలిన చిచ్చుఆరడంలేదు.సరిగ్గా నేటికి రెండేళ్లు పూర్తయిన ఈ మారణ హోమంలో సాధించిందంటూ ఏదీలేదు.కానీ యుద్ధంఆగదు. దమనకాండకు ఫుల్‌స్టాప్ అంటూ లేదు. అదే తీరులో కొనసాగుతోంది. అదేయుద్ధం ఇప్పటికీ సాగుతోంది. యుద్ధంతో సాధించిందేమిటి? ఎవరు లాభపడ్డారు. ఎవరికి ఎంతమేర నష్టం వాటిల్లింది అనేకారణాలు అవలోకిస్తే సాధించింది మాత్రం కనిపించదు. ఎంతో అభివృద్ధి పథంలో నడిచిన ఉక్రెయిన్ ఇప్పుడు మరుభూమిని తలపిస్తోంది. ఆదేశంలో ఏ మూలకు వెళ్లినా క్షిపణిదాడుల్లో ధ్వంసం అయిన శిథిలభవనాలే కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్ పైయుద్ధం ప్రకటించినప్పటి నుంచి గడచిన రెండేళ్లలో రష్యాలో జరిగిన పరిణామాలు పుతిన్‌కు పట్టుపెరిగిందనే తెలుస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం నుంచి పుతిన్ వైఖరిలో కూడా మార్పు కనిపించింది. పాశ్చాత్య వ్యతిరేకవైఖరి మరింత బలపడుతున్నది. తనకు ఎదురునిలిచిన వ్యవస్థలను తొక్కేయడం అనేది పుతిన్‌కు అలవాటుగామారింది. ఈ యుద్ధంతో నష్టపోయింది మాత్రం ఉక్రెయిన్ అని నిస్సందేహంగా చెప్పాలి. ఒకవిధంగా ఇప్పుడు ఉక్రెయిన్ పరిస్థితిని చూస్తే మరణశయ్యపై చేరినట్లు తెలుస్తోంది. ఇరువైపులా భారీ నష్టాలు చవిచూసాయి. ఉక్రెయిన్‌లో రష్యా చేసిన విధ్వంసం చూస్తే కొన్ని లక్షలకోట్లు వ్యయం చేసినా పునరుద్ధరించడం కష్టం అని స్పష్టం అవుతోంది. పాత రష్యా కూటమిని ఏకీకృతం చేసే లక్ష్యంతో ఉన్న పుతిన్ పాత సామ్రాజ్యం సాధించుకునే తపనలోనే ఉన్నారు. అందులో భాగంగానే 2014లో ఉక్రెయిన్ అంతర్భాగంగా ఉన్న క్రిమియాను దండయాత్రతో స్వాధీనం చేసుకుంది. డాన్‌బాస్‌లో మొట్టమొదటిసారి రష్యా సైన్యం జోక్యం చేసుకుంది. వాస్తవానికి ఉక్రెయిన్‌పై దండయాత్రను రష్యాలోనే విపక్షం గళమెత్తింది.యుద్ధం వద్దని కూడా నినాదాలు చేసింది. ఎక్కడా విపక్షవాణి వినిపించకుండా చేయడంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ తనలక్ష్యాలు సాధించుకోగలిగారు. ఇంటా బయటా కూడా తనకు శత్రువులు కనిపించకూడదన్న లక్ష్యంతో పనిచేసినట్లుగానే ఇటీవలి పరిణామాలు స్పష్టంచేసాయి.అసలు ఉక్రెయిన్‌పై యుద్ధం దేనికి? అన్న ప్రశ్నలు వస్తుంటే కేవలం నాటో సభ్యత్వం కోరిందన్న కారణంగానే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రకటించిందా? లేక ఉక్రెయిన్‌పై ఎందుకంత కక్షకట్టిందిఅంటే ఒకప్పుడు కూటమిలో ఉన్నకాలంలో అతిపెద్ద అణువిద్యుత్ కర్మాగారం ఉక్రెయిన్‌లోనే ఉంది. దీనికితోడు వనరుల దృష్ట్యాకూడా ఇతర దేశాలతోపోలిస్తే ఉక్రెయిన్ ఎంతో మెరుగుపడింది.ఈసంపద ఒకప్పుడు రష్యా ఆధీనంలో ఉండేది. అటువంటిది స్వతంత్ర ప్రతిపత్తి కావాలని పట్టుబట్టడం, కూటమి దేశాలు చీలిపోయిన తర్వాత ఉక్రెయిన్ మొదటిసారిగా స్వతంత్ర దేశంగా ప్రకటించుకోవడం వంటి పరిణామాలే రష్యా పుతిన్‌కు మింగుడు పడనివిగా ఉన్నాయి. వాస్తవానికి 59శాతం మంది రష్యన్లు ఐరోపా కూటమిలోనే రష్యాఉండాలని కోరుతున్నారు. ప్రపంచ శాంతికి నాటో,రష్యా ముప్పు ఎంతమాత్రం లేదని కూడా ప్రజల నాడి తెలియజేసింది. అయినా కూడా సామ్రాజ్య విస్తరణకోసమే అన్నట్లుగా పుతిన్ ఈదండయాత్రను కొనసాగించారు. ఉక్రెయిన్‌తోపాటు,ఫిన్‌ల్యాండ్, ఎస్తోనియా, లాత్వియా, బెలారస్,నార్వే,ఉక్రెయిన్ దేశాలు సరిహద్దులుగా ఉన్నాయి. వీటికితోడు ఒకప్పటి కూటమి దేశాలు కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలుకూడా ఉన్నాయి. ఉత్తరకొరియా, చైనా, మంగోలియాలతోకూడా పుతిన్ దేశానికి సరిహద్దులు ఉన్నాయి. ఈ సరిహద్దులను పరిరక్షించుకోవడం ఇప్పుడు ఈ దేశాలకు పుతిన్‌వైఖరి వల్ల సమస్యాత్మకంగా మారుతున్నదనే చెప్పాలి. నాటో విస్తరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్న పుతిన్ ఉక్రెయిన్ సభ్యదేశంగా చేరితే నాటో స్థావరాలన్నీ అక్కడకు మారతాయన్న భావన ఆయనలో బలంగా నాటుకుంది. అదే జరిగితే రష్యాకు పెనుముప్పు తప్పదని,ప్రత్యేకించి తనకు భద్రత కూడా సవాల్‌గా మారుతుందని భావించినందువల్లనే ముందు ఉక్రెయిన్‌నే లక్ష్యంగా చేసుకుని రెండేళ్లుగా యుద్ధం కొనసాగిస్తున్నారు. కొందరు అంతర్జాతీయ పరిశీలకుల అంచనాలనుచూస్తే ఆశ్చర్యకర అంశాలు బయటపడుతున్నాయి.పుతిన్‌లో అధికార దాహం పెరిగిందని చెపుతున్నారు. ఒకప్పుడు ఉక్రెయిన్ సార్వభౌమ స్వతంత్ర దేశమని తన భద్రత నిర్ణయాలు సొంతంగానే తీసుకుంటుందని చెప్పిన పుతిన్ ఇప్పుడు ఎంతమాత్రం కాదని, రష్యాలో అంతర్భాగమని ప్రకటించడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.ఒకనాడు సోవియట్ యూనియన్ ప్రపంచంలో రెండో సూపర్‌పవర్‌గా కొనసాగింది.అలాంటి రష్యా ఇప్పుడు అధికార దాహం,సామ్రాజ్య విస్తరణకాంక్షతో రగిలిపోతోందని అంతర్జాతీయ నిపుణులు చెపుతున్న భాష్యం కూడా కాదనలేం. ఇందుకు ఉక్రెయిన్‌పై రెండేళ్లుగా కొనసాగిస్తున్న యుద్ధమే ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పాలి.పాశ్చాత్య దేశాల్లో ఉన్న బలహీనతలు, కవ్వింపు చర్యలతో ఇప్పుడు పుతిన్‌లో అహం పెరగడానికి కారణాలని కూడా పుతిన్ మిత్రులే చెపుతున్నారు. ఒకప్పుడు నాటోకు పూర్తి సహకారం ఇస్తామని చెప్పిన పుతిన్‌కు ఇప్పుడు నాటో ఒక పెద్ద ముప్పు అని చెప్పడం వింతగా ఉందని నాటోకూటమి నేతల విశ్లేషణలను పరిగణనలోనికి తీసుకుంటేఅగ్రరాజ్యంగా రష్యాను తీర్చిదిద్దాలన్న ఏకైక కాంక్ష ఒక్కటే పుతిన్‌కు ఉన్నట్లు స్పష్టంఅవుతోంది. వీటన్నింటినీ నిశితంగా పరిశీలిస్తే యుద్ధకాంక్ష బలపడటం, పాత రష్యా యూనియన్‌ను కొనసాగించాలన్న తపన పుతిన్‌లో కనిపిస్తున్నాయి.అదే జరిగితే మళ్లీ యూరోపియన్ యూనియన్‌కు భద్రత ముప్పు,నాటో కూటమికి సైతం సవాళ్లు తప్పవని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

సమాజానికి సంఖ్యాబలం ఒక్కటే చాలదు.వారు అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.



అంబేద్కర్

# సహేతుకమైన పన్నుల విధానం అవసరం

**కోటీశ్వరుల పై ఒకే ఒక్కమారు మూడుశాతం పన్నువేస్తే ఐదు సంవత్సరాల పాటు హెల్త్‌మిషన్‌ను నిరాఘాటంగానిర్వహించవచ్చు. రెండు శాతం పన్ను వేస్తే రానున్న మూడు సంవత్సరాల వరకు పౌష్టికాహారం అందించడానికి నిధులు కొరత వుండ దు.2017-2021 మధ్య గాలివాటంగా, అప్పనంగా లాభాలు సంపాదించిన కంపెనీలపై 20శాతం పన్నువేస్తే రూ.1.79 లక్షలు కోట్లు వస్తుంది. దీంతో దేశంలోని ప్రాథమిక పాఠశాల టీచర్లలో 50లక్షల మందికి సంవత్సరానికి సరిపడే వేతనాలు ఇవ్వవచ్చు. పేరుమోసిన బడా కంపెనీలపై ఒకటి, రెండుశాతం పన్నువేసినా దేశంలో చాలా సమస్యలను పరిష్కరించవచ్చునని రకరకాల మార్గాలను ఆక్స్ఫామ్ నివేదిక సూచించింది. కానీ ప్రభుత్వం అవేమీ పట్టించుకోవడం లేదు.**

పి.సతీష్

దేశంలో వసూలు అయ్యే పన్నుల శాతం అంతకంతకూ పెరుగుతోందని, 2022-23లో దేశ ప్రత్యక్ష పన్నుల స్థూల వసూళ్లు రూ.19.72 లక్షల కోట్లకు చేరుకున్నాయని, ఇది దేశ ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుందని పాలకపక్ష పెద్దలు ఊదరగొడుతున్నారు.అయితే, వసూళ్లలో ప్రత్యక్ష పన్నుల కన్నా పరోక్ష పన్నుల వాటా ఎక్కువగా ఉంటోందనేది తిరుగులేని వాస్తవం.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతి నెలా జి.ఎస్‌టీ వసూళ్ల మొత్తం వివరాలు తెలియ జేస్తూ ట్వీట్‌లు పెడుతున్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న పన్ను విధానాల వల్ల దేశంలో నెలకు సగటున రూ.1,60,000 కోట్లు జిఎస్‌టి వసూళ్లు అవుతున్నాయని, ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వ ఘనతగా అభివర్ణిస్తున్నారు. పరోక్ష పన్నుల వసూళ్లను లోతుగా పరిశీలిస్తే అనేక వాస్తవాలు మనకు తెలుస్తాయి.కేంద్రం వసూలు చేస్తున్న పరోక్ష పన్నులు 2020-21 నుంచి 50% పెరిగాయి. అంటే పరోక్ష పన్నులు పెరగడం అంటే, సామాన్యుల నడ్డి విరవడమే. ఇటీవలి సంవత్సరాలలో పరోక్ష పన్నులు పెరుగుతున్నందున మొత్తం పన్నుల వాటాలో ప్రత్యక్ష పన్నుల వాటా క్షీణత కనబడుతుంది. పరోక్ష పన్నులు పెరగడం అంటే, ప్రజలు చేసే వ్యయం పెరిగిందని, కనుక ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని అనుకోవాలని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. కానీ, ఇది సత్యదూరం. నిజానికి పరోక్ష పన్నులు పెరగడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బ తింటాయి. ఏదైనా ఉత్పత్తిని కొనుగోలు చేస్తే, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా, పరోక్ష పన్నులు ప్రతి ఒక్కరూ చెల్లించవలసి ఉంటుంది. పేద, ధనికులు ఇద్దరూ ఒకే రేటుతో చెల్లిస్తారు. ప్రత్యేక్ష పన్నులు అంత్యంత ప్రగతిశీల పన్ను విధానాలుగా పరిగణించబడతాయి. ఎందుకంటే అవి ప్రజల ఆదాయస్థాయిలను బట్టి ఉంటాయి. సాధారణంగా, ఆదాయం పెరిగిన పన్ను చెల్లింపుదారులు అధిక రేటుతో చెల్లిస్తారు. జీఎస్టీ వల్ల పేదలు, సంపన్నుల కంటే ఎక్కువ పన్ను చెల్లిస్తారు. పరోక్ష పన్నుల వసూళ్లు ఇబ్బడిముబ్బడిగా పెరగడం దేనికి సంకేతం? ప్రజలపై పడుతున్న భారాలకి ఇది నిదర్శనం కాదా అని ప్రజానుకూల ఆర్థిక వేత్తలు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం పరోక్ష పన్నుల మోత మోగిపోతోంది. ఒక రొట్టె తిని ఆకలి తీర్చుకునే బిచ్చగాడు సైతం ఈపన్నుల భారంనుండి తప్పించుకోలేకపోతున్నాడు.మనదేశంలో వసూలు అయ్యే ప్రత్యక్ష పన్నుల వాటా క్రమేపీ తగ్గిపోతోంది.2013-14లో మన దేశం మొత్తం పన్నుల్లో 56.32% వాటాగా ఉన్న ప్రత్యక్ష పన్నులు 2020-21లో 46.84%కి,2019-20లో 52.42%కి, 2018-19లో 54.83కి తగ్గాయి. 2022-23లో ఇది 54.62 గా ఉంది. ఒక అధ్యయనం ప్రకారం 5సంవత్సరాలలో, వ్యక్తుల నుండి ప్రభుత్వ పన్ను వసూళ్లు 26%, కార్పొరేట్ల నుండి 24% మాత్రమే. 2018- 19, 2022-23 మధ్య భారతదేశంలో వ్యక్తిగత పన్ను వసూళ్లు 76% పెరిగాయి.కానీ వసూలు చేసిన పన్నులో కార్పొరేట్ వాటా కేవలం 24.45 మాత్రమే ఉంది. సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్‌తోసహా వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు 2018-19 లో రూ.4,73,173 కోట్లుగా ఉన్నాయి. ఇది 2022-23లో రూ.8,33, 307కోట్లకు పెరిగిందనిసెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెని ఉటంకిస్తూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు గత ఐదేళ్ల నుండి ఏ మాత్రం ఉపశమనం ఇవ్వట్లేదు.మరోవైపు కార్పొరేట్‌లకు పన్నుతగ్గింపుతోబాటు, వారు బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాలు కూడా(దాదాపు రూ15లక్షల కోట్లు) ఈ 10ఏళ్లలో మాఫీచేశాయి. ప్రత్యక్ష పన్నుల భారం మధ్యతరగతి ప్రజల నడ్డివిరుస్తోంది. ఈ ఏడాది మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు చూస్తే, కార్పొరేట్‌ల కన్నా వ్యక్తిగత పన్నుకట్టే వారి పన్నుల శాతం




పెరుగుతోందని మనకు అర్థంఅవుతోంది. 2013-24 సంవత్సరంలో కార్పొరేట్ టాక్స్ రూపంలో రూ.9.23 లక్షల కోట్లు వసూలు అవుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇది దేశ జిడిపిలో 3.11%గా ఉంది.అదే సమయంలో వ్యక్తిగత ఆదాయపు పన్ను కట్టేవారి నుంచి రూ.10.22 లక్షలకోట్లు వసూలు అవుతాయని అంచనా.ఇది దేశ జిడిపిలో 3.45% ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ టాక్స్‌ద్వారా రూ.10.43లక్షల కోట్లు, వ్యక్తిగత పన్ను ఆదాయం ద్వారా రూ.11.56లక్షల కోట్లు సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.దీని అర్థం ఏమిటి? కార్పొరేట్ కంపెనీలు నష్టాల్లోఉన్నాయా,లేదా తక్కువ లాభాలు ఆర్జిస్తున్నాయా? వివరాల్లోకి వెళ్తే వాస్తవాలు దిగ్భ్రాంతి గొలుపుతున్నాయి. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ వారి నివేదిక ప్రకారం 2018-19నుండి 2012-22 మధ్యలో 35,000 కంపెనీల పన్నులు చెల్లించక ముందు లాభాలు 144%పెరిగితే,పన్ను చెల్లించాక లాభాలు 244% పెరిగాయి. సెప్టెంబర్, 2019 నుంచి కార్పొరేట్ పన్ను 22%నికి తగ్గించడం (కొన్నిస్టార్‌అప్,ఇతర కంపెనీలకు 15% మాత్రమే)దీనికి ప్రధాన కారణం.ఈ మధ్య కాలంలో లిస్టింగ్ అయిన 5000 కంపెనీల వివరాలు 2018-19 నుండి 2022-23 మధ్యకాలంలో పరిశీలిస్తే, పన్ను చెల్లింపు ముందు ఆ కంపెనీల లాభాలు 128%పెరిగితే, పన్ను చెల్లించాక లాభాలు 186% పెరిగాయి. కార్పొరేట్ టాక్స్ చెల్లింపులు మాత్రంకేవలం 35% పెరిగింది. దీనర్థం కార్పొరేట్ కంపెనీలు లాభాలు జుర్రుకుంటున్నా, పన్నుల చెల్లింపు (15%నుంచి 22%) సాధారణ స్థాయిలో ఉంది. మధ్య తరగతి ప్రజల ఆదాయంలో 31.2 ఆదాయపు పన్ను (సర్చార్జితో సహా) ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఇంతకనిష్ట స్థాయిలో కార్పొరేట్ పన్నులు వసూలు చేస్తున్నా, ఈకార్పొరేట్ కంపెనీలు ఏడాపెడా లాభాలు అప్పనంగా వెనకేస్తున్నారు తప్ప,ఉద్యోగ,ఉపాధి కల్పన ఏమాత్రం చేయడంలేదు. ఇది ఆందోళనకరం. సామాన్య మధ్యతరగతి పై ధరాభారం కొనసాగుతున్నా, ద్రవ్యోల్బణం నివారణకు ఎలాంటి నివారణ చర్యలులేవు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే పరిస్థితి ఉన్నా, దాన్నుంచి సామాన్యులకు ఊరట నిచ్చే ఎలాంటి చర్యను బడ్జెట్‌లో ప్రతిపాదించలేదు. ధరల స్థిరీకరణ నిధి ప్రస్తావన లేదు. అసంఘటిత రంగ కార్మికుల రక్షణకు,కోట్లాదిమంది నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ఎలాంటి కేటాయింపులు లేవు.వీటన్నింటి మూలంగా దేశంలో ఆదాయఅసమానతలు ప్రజ్వరిల్లుతున్నాయి. ఆర్‌బిఐ తాజాగా నిర్వహించిన వినియోగదారుల సర్వే90% భారతీయులు రూ.25వేల కంటే తక్కువ సంపాదిస్తున్నారని, వారి జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయని పేర్కొంది. 32 కోట్ల మంది కార్మికులు రోజులకు 375 కనీస వేతనం కూడా పొందడం లేదు. 52% కార్మికుల స్వయం ఉపాధిలో ఉన్నారు. వీరిలో మెజారిటీ వీధుల్లో అమ్ముకునే చిన్నచిన్న వ్యాపారులు,కూరగాయలు అమ్ముకునే వారు. వీరికి ఎటువంటి సామాజిక భద్రత లేదు. మొత్తం కార్మికులలో 9.7% కార్మికులు మాత్రమే శాశ్వత స్వభావం ఉన్న ఉద్యోగాలలో ఉన్నారు.మొత్తంగా చూస్తే 93% కార్మికులకు ఎటువంటి సామాజిక భద్రత లేదు. దేశంలోని వంద మంది సంపన్నుల దగ్గరి రూ.60లక్షల కోట్లు పైబడి పోగడి ఉంది.అందులో ఎగువున వున్న పది మంది శత కోటీశ్వరుల దగ్గర రూ.27.52 లక్షల కోట్లు పోగుబడ్డాయి. కోటీశ్వరుల పై ఒకే ఒక్కమారు మూడుశాతం పన్నువేస్తే ఐదు సంవత్సరాల పాటు హెల్త్‌మిషన్‌ను నిరాఘాటంగా నిర్వహించవచ్చు. రెండు శాతం పన్ను వేస్తే రానున్న మూడు సంవత్సరాల వరకు పౌష్టికాహారం అందించడానికి నిధులు కొరత వుండదు. 2017-2021 మధ్య గాలివాటంగా, అప్పనంగా లాభాలు సంపాదించిన కంపెనీలపై 20 శాతం పన్నువేస్తే రూ. 1.79 లక్షలు కోట్లు వస్తుంది. దీంతో దేశంలోని ప్రాథ మిక పాఠశాల టీచర్లలో 50 లక్షల మందికి సంవత్సరానికి సరిపడే వేతనాలు ఇవ్వవచ్చు. పేరుమోసిన బడా కంపెనీలపై ఒకటి, రెండుశాతం పన్ను వేసినా దేశంలో చాలా సమస్యలను పరిష్కరించవచ్చునని రకరకాల మార్గాలను ఆక్స్ఫామ్ నివేదిక సూచించింది. కానీ ప్రభుత్వం అవేమీ పట్టించుకోవడంలేదు. సంపద కేంద్రీకృతం కాకుండా చూడాలంటే, సహేతుకమైన పన్నుల విధానం అమలు తప్పనిసరి అవుతుంది. •

# భద్రతా మండలిని సంస్కరించాలి

కనుమ ఎల్లారెడ్డి

ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలిలో ఎప్పటి నుంచో ఐదు దేశాలకే శాశ్వత హోదాఉంది. ఆరవ దేశం చేరికపై భారత్ పేరు అప్పుడప్పుడు వినిపించినా అదంతా ఓనాటకం. శాశ్వతహోదా ఉన్న దేశాలు అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ మొదలగు దేశాలు ఏనాడైనా సమష్టిగా కూర్చొని మాటలాడుకున్నట్లు ఎక్కడా కనిపించదు.ఉట్టిగానే భారత్‌కు శాశ్వత హోదా ఇవ్వడం సముచితం అని ఆయాదేశాలు పలుకుతున్నా అది నెరవేరేది కాదు. చైనా ఏనాడు కూడా భారత్‌కు మద్దతు ఇవ్వదు. భారత్‌కు ఆరవ దేశంగా అవకాశం ఇవ్వదు. పైగా అడ్డుపుల్ల వేస్తుంది. అన్ని దేశాలు ఒకవేళ ఒప్పుకున్నా తన కున్న వీటో అధికారంతో తోసిపుచ్చుతుంది. అందుకే ఆయా రాజ్యాలు ఏక సమావేశం కావడం లేదు.ఇదంతా వీటో పవర్ తెస్తున్న చిక్కు. ముందు వీటో పవర్ రద్దు చేయాలి. ఈ పవర్‌రద్దు చేయాలి అంటే అదిఅగ్ర దేశంతోసహా అన్ని రాజ్యాలు పూనుకోవాలి. దానికి అవి సుముఖంగా ఉండవు. భద్రతా మండలిలో తలవని తలంపుగా భారత్ శాశ్వత హోదాలో చేరితే అటుచైనా, ఇటుపాక్ తాళలేవు. భారత్ చేరికను అవి ఎట్టి పరిస్థితుల్లో చేరానివ్వవు. ఇక్కడ పాక్‌కు ఆ అధికారం లేకపోయినా నక్కజిత్తులతో అది శాశ్వత రాజ్యాలతో రాయబారం నడుపుతుంది. ఫ్రాన్స్ దేశం భారత్‌కు సంపూర్ణ మద్దతు అంటుంది. కాని ఆచరణలో అది జరగదు. రష్యా అయితే ఒకే మాట మీద నిలబడుతుంది. భారత్‌కు అన్ని హంగులు, లక్షణాలు ఉన్నాయి అని చెబుతుంది. ఇలా నాలుగు శాశ్వత రాజ్యాలు చెప్పకనే చెబుతాయి. కాని చైనా మాట వరుసకు కూడా భారత్ పేరు ఎత్తదు. ఆరవ దేశంగా భారత్‌యే కాక సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, జర్మనీ ఇత్యాది దేశాలు కూడా భద్రతా మండలిలో శాశ్వత హోదాలో చేరాలి అని ఉవ్విళ్లూరుతున్నాయి. కాని అది నెరవేరే లక్ష్యం కనుచూపు మేరలోకనిపించడం లేదు. అసలు ఏ దేశాన్ని కూడా చేర్చుకోవాలని అనే ధ్యాస కూడా లేదు. మాదే జరగాలి. మేము మాత్రమే ఉండాలి అనే ధోరణి కనిపిస్తోంది. సంస్కరణలు ఎన్నో చేస్తున్నాయి. అటువంటప్పుడు భద్రతా మండలిలో ఎందుకు సంస్కరణలు తేలేకపోతున్నారు. శాశ్వత హోదాగల దేశాలు ఆలోచించాలి. ఊహు అటువంటివి ఆయా దేశాలు ఆలోచించవు. వివిధ దేశాల శిఖరాగ్ర సమావేశాలలో భద్రతా మండలిని సంస్కరిస్తాం అని ఊదరగొడుతుంటాయి. అప్పుడు మాత్రమే భారత్ పేరు గుర్తువస్తుంది. తర్వాత ఆ ఊసే ఉండదు. ఆ రాజ్యాలు వివిధ రాజకీయాలతోను, కార్యకలాపాలతోను మునిగి ఉంటాయి. వాస్తవంగా చొరవ తీసుకోవాలి.అంటే అమెరికానే ముందడుగు వేయాలి. క్యాలెంటరు ఇయర్‌లో భద్రతామండలి సమావేశం కేవలం శాశ్వత సభ్యదేశాలే పాల్గొనాలి అని ఒకతారీఖు కేటాయించాలి. ఆ సభ్య దేశాల సమావేశంలో ఒక ఆచరణాత్మక నిర్ణయాన్ని ఉమ్మడిగా ప్రకటించాలి.వీటో అధికారం రద్దు చేయాలి. ఒకవేళ సమావేశానికి ఏ దేశమైనా హాజరు కాకపోతే తొలగించి మరో దేశాన్ని చేర్చుకునే అంశాన్ని పరిశీలించాలి. ఇదంతా పారదర్శకంగా జరగాలి. సభ్య దేశాలు అన్ని ఒక మాటకు కట్టుబడిఉండాలి. అప్పుడు కాని భద్రతా మండలిలో ఆరవ దేశంకాదు. మరిన్ని దేశాలు చేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే భద్రతా మండలిలో సంస్కరణలు జరగవు. అంతా ఎండమావే. విస్తరణ అనే మాట ఉండదు. •

# ప్రజావాక్కు



## పెరుగుతున్న మందుబాబుల ఆగడాలు

**బహిరంగ** ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతి మించిపోతూఉన్నాయి.బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు. ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు. మద్యంమత్తులో వాహనాలు నడపొద్దనిఅధికారులుహెచ్చరిస్తూనేఉన్నారు.అయినా క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అయితే ఇక చెప్పనక్కర్లేదు. మద్యం మత్తులో ఏం చేస్తున్నామో తెలియక మందుబాబులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రహదారులను సైతం అడ్డాగా మార్చుకొని మరీతాగుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో రాత్రిపూట తాగిసీసాలు పగులగొడుతున్నారు.పాఠశాలల వాతావరణంకలుషితం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి అన్ని జిల్లా, మండల కేంద్రంలోని మద్యంషాపులవద్ద ఉంది. అధికారులు స్పందించి మద్యం షాపుల వద్ద వారి ఆగడాలను అరికట్టాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## పర్యాటకాన్ని అభివృద్ధి చేయండి

**తెలంగాణ** రాష్ట్రరాజధానిహైదరాబాద్ నగరంఎంతో మంది నవాబులు,రాజులు పరిపాలించిన చారిత్రకనేపథ్యం కలిగిన నగరం మన భాగ్యనగరం.చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం,గోల్కొండకోట, పబ్లిక్‌గార్డెన్, మక్కామసీద్, టూమ్స్, ట్యాంక్‌బండ్ ఇలాఎన్నో పర్యాటక స్థలాలు ఉన్నాయి. దేవాలయాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఇంకా పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలి. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి పర్యాటక అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి.

- ఎస్.రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## అతిక్రమిస్తున్న రూల్స్

**ట్రాఫిక్ రూల్స్** చాలా మంది ఎందుకు పాటించడం లేదు అంటే అది మళ్లీ సరిగ్గా పోలీసు శాఖ వారు దాన్ని కచ్చితంగా అమలు పరచలేకపోతున్నారు.ప్రతిచోట అనవసర యూటర్న్‌లుపెట్టేసిచేతులు దులుపేసుకుంటున్నారు. ముఖ్యంగా మాల్స్ దగ్గర పార్కింగ్ వరెస్ట్‌గా తయారైంది.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

## మానవత్వమే మనిషి కులం

**వందలఏళ్ల** క్రితం ఆదిమానవుడి ఆకారం నుండి మనిషిగా రూపాంతరం చెందిన తర్వాత నాడు కళ్లతోనూ, నోటితోనే భావాన్ని పలికించిన మనిషికి ఏ భాషా, ఏ కులం తెలియదు. ఏ మాయామర్మం తెలియదు. కొంచెం కొంచెం ఏదో ఒక భాషను పలకడం మొదలయ్యాక మనసుల్లోని భావాలకు బాహ్యరూపమిచ్చి ముందుగా జంతువులకు, మనుషులకు తర్వాత ఆడ, మగ, తేడాలతో మొదలై ఒక్కొక్కరు పొట్టకూటికోసం ఒక్కో పని చేసుకుంటూ వృత్తిపరంగా వివిధ పేర్లతో పిలవడినవే కులాలైతే, వాటి మూలాలు మరచి సంస్కారాన్ని విడిచి ఎవరికి వారే గొప్పగా చెప్పుకుని ఎదుటివారిని తక్కువగా చూసే సంస్కృతి విషబీజాలు నాటుకుని, మొక్కలుగా మానులుగా వేళ్లూనుకుంది. ఇది కొంతవరకు బాగానే అందరికీ సాధ్యం కాకపోయినా తనకులాన్ని,మతాన్నిఎంత ఉన్నతంగా భావిస్తారో ఇంకో కులాన్ని మతాన్నికూడా అంతే ఉన్నతంగా భావించి మానవత్వమే మతమనుకుంటే ప్రపంచమంతా వసుధైక కుటుంబం.

-జోస్యుల వేణుగోపాల్,హైదరాబాద్

## మొక్కలు పెంచాలి

**ఆదాయ** వనరులుగా పల్లెప్రకృతివనాలను తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలి. కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద పండ్ల మొక్కలు పెంచి వాటిని ఆదాయ వనరుగా మార్చాలి. అంతేకాదు ఇప్పటికే పెంచిన కోనోకార్పస్ చెట్లను తొలగించి వాటిస్థానంలో గ్రామ పంచాయతీకి ఉపయోగపడే వేప చింత ఎర్ర చెందనం మొక్కలు పెంచాలి. ఇలా చేయడం మూలంగా ముఖ్యంగా చిన్న గ్రామ పంచాయతీలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆ దిశగా అడుగులు పడాలి.

-భారత అవినాష్, జనగామ

## ఉచిత కరెంటు అందరికి అందాలి

**తెలంగాణ** రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమపార్టీ మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు అందచేస్తామని తెలిపింది. తీరా ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే వర్తించేట్లు వివిధ షరతులు, నిబంధనలు విధించాలని చూస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి ఇంటికి, ప్రతి సర్వీస్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. తద్వారా మాది చేతల ప్రభుత్వం అని నిరూపించుకోవాలి.

-కె. శ్రీనివాస్, జనగామ

# ఉక్కు ఉద్యమానికి ముగింపు లేదా?

రామ కిష్టయ్య సంగన భట్ల

విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కుపరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెరలేచి మూడేళ్లు అయింది. విశాఖపట్టణంలో ఉక్కుపరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం. ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుడి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి. అమృతరావు, పత్తి శేషయ్యలాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. నాటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000 ఎకరాలను 1970 లో దానం చేశారు. 1970 జూన్‌లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదలయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరాగాంధీ చేత కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10 వేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమి నిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు.రూ.3897.28 కోట్లఅంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తికావడానికి 20 ఏళ్లు పట్టింది.పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సిఎం బ్రహ్మానంద రెడ్డి కృషికి 1980లో ఇందిరాగాంధీ చొరవతోడై, ఫలితంగా 80నుండి 1983 వరకు విశాఖ ఉక్కుకర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్-కో సమగ్ర నివేదిక సమర్పించింది.కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూప కల్పనకై జరిగింది. 1982 ఫిబ్రవరి రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్,భారతీయ ఉక్కు సంస్థ ఉండి విడివడిగా గుర్తింపు పొందినది. వైజాగ్‌స్టీల్‌గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశంలోని అత్యాధునికమైన ప్రభుత్వరంగం ఉక్కు తయారీదారు. ఇది, విశాఖపట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించబడింది.1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయ్యింది.1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభమైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9వేల కోట్లకు చేరుకుంది.1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటిసారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేకపోవడంతో ఇతర సంస్థలపై ఆధారపడటంతో 1998-



2000 సంవత్సరంలో ఖాయిలా పరిశ్రమలా మిగిలింది.ఈ సందర్భంగా ఉక్కు కార్మికసంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్రప్రభుత్వం దిగివచ్చి ఎక్కువ వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది.ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80% జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు,దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయబడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్,భారతదేశంలో తీరప్రాంతలో ఉన్న ఉక్కు కర్మాగారం 3.6ఎంటిగా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3 ఎం.టికి పంపించే రూ.8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిపాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం భారదేశం, ఆసియా మైనరలలోనే అతిపెద్దది. సంవత్సరానికి 21మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ముడి పదార్థాల కొరత, కొవిడ్ 19మహమ్మారి, మార్కెట్ తిరోగమన కారణాల వల్లే 7.3మిలియన్ టన్నుల ఉత్పత్తిసామర్థ్యంకు తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత ఇనుప ఖనిజం గనులు లేకపోవడం వల్ల యేటా విశాఖ స్టీల్ సుమారు మూడువేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చుచేస్తున్నది. టాటాస్టీల్, స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు స్వీయ ముడిసరుకు సమకూర్పులేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణలో బైలాదిలా గనులు,ఆస్ట్రియా నుండి ముడి బొగ్గు సరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధారపడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి.ఇలా మరోరెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్ర ప్రవేటీకరణ నిర్ణయం తీసుకుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణత్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కుసంస్థ నేడు ప్రవేటు పరం కావడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి.'విశాఖ ఉక్కువ ఆంధ్రప్రదేశ్ ప్రజలహక్కు' అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్‌ను ప్రవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్‌ఆర్సీపీతో పాటు టీడీపీ,వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్,ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్,ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లతో కూడిన ఉమ్మడి కార్యాచరణ కమిటి (జెఎసి)పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు.విశాఖ స్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్రప్రభుత్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తూనే ఉన్నారు. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిలపక్ష సమవేశాలు,కోటి సంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికి ఉధృతంఅవుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని మూడేళ్ల పూర్తి అయింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ నిర్ణయం మానుకోవాలి. •

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 26 పేజీలు: 10+4 వెల: 6.50




# హౌతీలపై సంకీర్ణ సేనలు మళ్లీ వైమానిక దాడులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారులు దాడులను ఆపకపోవడంతో సంకీర్ణ సేనలు నాలుగోసారి వైమానిక దాడులను చేపట్టాయి. ఈ విషయాన్ని పెంటగాన్ ధ్రువీకరించింది. అమెరికా, యుకె యుద్ధవిమానాలు మొత్తం ఎనిమిది ప్రదేశాల్లోని 18 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ముఖ్యంగా ఆయుధ నిల్వలు ఉన్న గోదాములు, డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, రాడార్లు, తిరుగుబాటుదారులు ఉపయోగించే హెలికాప్టర్‌ను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. మరోవైపు యుకె కూడా ఈ దాడులను ధ్రువీకరించింది.'కచ్చితమైన గురితో చేసిన ఈ దాడులు హౌతీల సామర్థ్యాలను దెబ్బతీస్తాయి. వారు ప్రపంచ వాణిజ్యాన్ని ఇబ్బంది పెట్టాలని చూడటమే కాకుండా.. అమాయకపు మెరైన్ల ప్రాణాలకు ప్రమాదంగా పరిణమించారు.

నవంబరు నుంచి వాణిజ్య నౌకలపై 45 దాడులు చేశారు. తాజా దాడులకు ఆస్ట్రేలియా, బహ్రెయిన్, కెనడా, డెన్మార్క్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్ సహకరించాయి' అని పెంటగాన్ ఒప్రకటనలో పేర్కొంది. ఆ తర్వాత అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ మాట్లాడుతూ.. 'హౌతీలపై చర్యలకు అమెరికా ఏమాత్రం వెనుకాడదు. ప్రజలు ప్రాణాలను, స్వేచ్ఛా నౌకాయానం కొనసాగించి వాణిజ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకొంటుంది' అని అన్నారు. మరోవైపు హూతీలు తాజాగా అమెరికా పతాకంతో వెళుతున్న ఎంబి ట్రోన్ అనే చమురు ట్యాంకర్‌పై దాడి చేశారు. గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో ఈ దాడి జరిగింది. హౌతీ ప్రతినిధి యాహ్యా సారెయా ఆదివారం మాట్లాడుతూ.. 'పాలస్తీనాకు మద్దతుగా నౌకా మార్గంపై మా దాడులు కొనసాగుతాయి' అని పేర్కొన్నాడు.

# సీట్లసర్దుబాటులో మమతతోనే మడతపేచీ



## అసోం, మేఘాలయ ఆఫర్ ఇస్తున్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 25:** ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్‌వాదిపార్టీలతో సీట్ల సర్దుబాటుచేసుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇపుడు పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో సీట్ల సర్దుబాటు శిరోభారం కానున్నది. సమస్యలు, చిక్కులు సవాళ్లు ఎదురవుతున్నాయి. కొన్నినెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇండియా బ్లాక్ తన ప్రచారాన్ని బిజెపిని కట్టడిచేసేందుకు నిర్ణయించుకుంది. సీట్ల సర్దుబాటుపరంగా బెంగాల్‌లో మమతా బెనర్జీ టిఎంసి దిగిరావడం లేదు. ఎన్నికల్లో సోలోగానే వెళతామని ఇప్పటికే సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. మరోవైపు అస్సాం, మేఘాలయల్లోకూడా కొన్నిస్థానాలి స్తామని ఆఫర్ ఇస్తున్నా టిఎంసి పట్టించుకోడం లేదు. రాష్ట్ర కాంగ్రెస్ యూనిట్‌పరంగాచూస్తే చీఫ్ ఆధిర్‌రంజన్‌చౌదరి పదిస్థానాలు కావాలని కోరుతుంటే టిఎంసి మాత్రం కేవలం రెండే రెండుస్థానాలకు ఆఫర్‌ఇచ్చింది.

కాంగ్రెస్ పార్టీ తమ ప్రతిపాదనలన్నింటినీ తిరస్కరించిందని అందువల్లనే మేం సోలోగా వెళుతున్నామని బెనర్జీ వెల్లడించిన వెంటనే కాంగ్రెస్ చీఫ్ ఆధిర్‌రంజన్‌చౌదరి మమతా బెనర్జీ పచ్చి అవకాశవాది అంటూ ధ్వజమెత్తారు. ఈరెండుపార్టీలు బెంగాల్‌లో ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాయి. దీనికితోడు ఆధిర్‌రంజన్ టిఎంసీని మరోసారి ఇరుకునపెడుతూ ఆపార్టీలోనే అంతర్గతంగా కాంగ్రెస్‌తో వెళ్లాలా వద్దా అని సతమతం అవుతున్నారని విమర్శించారు. వారు సందిగ్ధంలో ఉన్నారని, అధికారికంగా కూటమి ముగిసిందని కూడా చెప్పలేకపోతున్నారని, పార్టీలో ఒక వర్గం సోలోగానే వెళ్లాలని డిమాండ్‌చేస్తోందని, ఇండియా కూటమి కాకుండా వెళ్లాలని చెప్పుతున్నారని అయితే బెంగాల్‌లోని మైనార్టీల ఓట్లు వారికి దక్కవని ఆధిర్ అన్నారు. మరో వర్గం కాంగ్రెస్‌తో జతకలవాలని, కూటమితోను కలిసి వెళ్లాలనికోరుతుంటూ మూడో వర్గం ఎటూచెప్పలేని స్థితిలో ఉందన్నారు. కూటమికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే మోడీప్రభుత్వం ఈడీ, సిబిఐ లను తమపైకి ఎక్కుపెడుతుందన్న భయాలు వ్యక్తంచేస్తున్నారని అందువల్లనే టిఎంసి సీట్ల సర్దుబాటుకు రాలేకపోతున్నదన్నారు. వీటన్నింటి క్రమంలో మమతా బెనర్జీ రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో పాల్గొనలేదు. ఇందుకోసం ఇపుడు హడావిడిగా అయినా ఉమ్మడిప్రచారం కొనసాగించాలని ప్రముఖులు సూచిస్తున్నారు.

ఇక మహారాష్ట్రలో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. మహావికాస్ అగాడి, కాంగ్రెస్, శివసేన, శరద్ పవార్ ఎన్సీపీలతో చర్చలు తుదిదశలో ఉన్నాయి. ప్రతిస్తంభన తొలగించేందుకు రాహుల్ ఒకసారి థాకరేతో మాట్లాడారని సమాచారం. ముంబయిలో ఆరు లోక్‌షభ స్థానాలు అంటే ముంబయి సౌత్‌సెంట్రల్; ముంబయి నార్త్ సెంట్రల్, ముంబయి నార్త్‌వెస్ట్ స్థానాల్లో పోటీకి కోరుతోంది.

థాకరే 18 లోక్‌సభస్థానాల్లో పోటీచేయాలని వాటిలోముంబయి, ముంబయి సౌత్, ముంబయి నార్త్‌వెస్ట్, ముంబయి నార్త్ ఈస్ట్, ముంబయి సౌత్ సెంట్రల్ స్థానాలున్నాయి. ఇద్దరు నాయకులు గంటకుపైగా చర్చలుజరిపి ఈ అనిశ్చితిని తొలగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ నుంచి ముగ్గురు సీనియర్ నాయకులు మిలింద్ దియోరా, అశోక్‌చవాన్, బాబా సిద్ధికీలు పార్టీని వీడి వెళ్లిపోయారు. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్ మాట్లాడుతూ ఎలాంటి అసమ్మతి కూటమివైపునుంచి లేదని, వివాదాలుకూడా లేవని ఎంవిఎ మిత్రపక్షాలు సజావుగా కొనసాగిస్తున్నాయన్నారు. సమన్వయం లేకపోవడంవల్ల అధికారంలోని మహాయుతికే దిక్కుతోచడం లేదన్నారు.



## మూడునెలలపాటు

# మన్‌కీబాత్‌కు విరామం

## మార్చిలోనే ఎన్నికల నోటిఫికేషన్ సంకేతాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** సార్వత్రిక ఎన్నికలకు కోడ్ అమలులోకి రానున్న క్రమంలో మూడునెలల పాటు మన్‌కీబాత్ కార్యక్రమం ఉండదని ప్రధానిమోడీ వెల్లడించారు. మార్చినెలలోనే లోక్ సభకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్నట్లు ప్రధాని సంకేతాలిచ్చారు.ప్రతినెలా చివరి ఆది వారం దేశప్రజలనుద్దేశించి చేసే ప్రధాని రేడియో ప్రసంగం మన్‌కీబాత్ ఎంతోప్రజాదరణ పొందింది. వచ్చే రెండుమూడునెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమానికి మూడునెలలపాటు విరామం ఇస్తున్నట్లు ప్రధానిమోడీ వెల్లడించారు. తాజాగా 110వ ఎపిసోడ్‌లోప్రసంగించిన ఆయన గతంలో మాదిరిగానే ఈమార్చిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకూ నిర్వహించిన 110 ఎపిసోడ్‌లుప్రభుత్వంతో ఎటువంటిప్రమేయం లేకుండా నిర్వహించామని, దేశ సామూహికశక్తి విజయానికి ఈప్రసారం అంకితమని మోడీ అన్నారు. ఇదిప్రజల కార్యక్రమమని ప్రజలకోసం ప్రజలచే రూపుదిద్దుకుందన్నారు. తదుపరి నిర్వహించేది 111వ ఎపిసోడ్ అని ఈ సంఖ్యకు విశిష్టత ఉందన్నారు. ఇంతకంటే గొప్ప విషయం ఏముంటుందన్నారు. ఇదిలాఉంటే 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోకూడా మన్‌కీబాత్ కార్యక్రమానికి విరామం ఇచ్చారు.

## బాణా సంచా ఫ్యాక్టరీలో పేలుడు ఎనిమిది మందిమృతి

లక్నో, ఫిబ్రవరి 25: రాష్ట్రంలోని కౌశాంబి జిల్లాలోని ఒక బాణాసంచాఫ్యాక్టరీలో సంభవించిన భారీ పేలుడులో ఎనిమిది మంది వ్యక్తులుమరణించారు. మరికొంతమంది తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసి అగ్నిప్రమాదానికి గలకారణాలను అన్వేషిస్తున్నారు. ఇప్పటివరకూ ఫ్యాక్టరీలో చిక్కుకున్న పది మంది బాధితులను బయటికి తెచ్చారు. వీరిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

# జోడోన్యాయ్‌యాత్రలో రాహుల్‌తో నడిచిన అఖిలేష్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ నేత ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అగ్రామీదుగా వెళుతున్న యాత్రలో రాహుల్‌తోపాటు అఖిలేష్‌కూడా పాల్గొన్నారు. సమాజ్‌వాదిపార్టీ, కాంగ్రెస్ పార్టీలమధ్య సీట్ల పంపకాలపరంగా నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు ప్రియాంక గాంధీ రంగంలోకి దిగడంతో మొత్తం సీట్లు ఖరారు కాగలిగాయని నేతలు చెపుతున్నారు. ఈక్రమంలోనే అఖిలేష్ రాహుల్ జోడోయాత్రలో పాల్గొన్నారని అంచనా. పశ్చిమవైపునుంచి తూర్పునకు సాగించిన జోడోయాత్రతో ప్రతిపక్షాలన్నీ ఇపుడు ఒకే వేదికపైకి రాగలవన్న అంచనాతో ఉన్నారు. టిఎంసి చీఫ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ర్యాలీకి దూరంగా ఉన్నారు. ఆమె రాష్ట్రంలో జరిగినప్పటినుంచి కూడా ఆమె దూరంగానే వ్యవహరించారు. సీట్ల పంపకాల సందర్భంగా నెలకొన్న అభిప్రాయభేధాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. బెంగాల్‌లో తమకు ఎదురైన అనుభవంనుంచి బయటపడేందుకు కాంగ్రెస్ పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌కు అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లోకూడా కొన్ని స్థానాలు ఇచ్చేందుకు ఆఫర్ ఇచ్చింది. ఈ రాష్ట్రాల్లో టిఎంసి ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. కొన్ని చోట్ల కాంగ్రెస్‌ప్రతిపక్షంగా నిలిచింది. అఖిలేష్ యాదవ్‌ను కలుసుకోవడం ద్వారా ప్రియాంక గాంధీ వాద్రా జరిపిన విస్తృత చర్చలవల్లనే యుపిలో 17 స్థానాలకు కాంగ్రెస్ పోటీచేయనున్నట్లు తేలింది. ప్రతిగా కాంగ్రెస్ ఒక స్థానం మధ్యప్రదేశ్‌లోఎస్పీకి ఇస్తుంది. రాష్ట్రయూనిట్‌చీఫ్ కమల్‌నాథ్ ఉన్న స్థానాన్ని ఎస్పీకి ఇస్తోంది. యుపిలో కూడా రాయ్‌బరేలి, అమేథి వంటిస్థానాలతోపాటు వారణాసి స్థానంనుంచి కూడా కాంగ్రెస్ పోటీలో ఉంటుంది. ఇతర స్థానాల పరంగాచూస్తే కాన్పూర్‌నగర్; ఫతేపూర్‌సిక్రీ, బస్గాంవ్, షహారన్‌పూర్; ప్రయాగరాజ్; మహారాజ్‌గంజ్; అమ్రోహా, ఝాన్సీ, బులంద్‌షహర్, ఘజియాబాద్; మథురా, సీతాపూర్, బారాబంకి, డియోరియా స్థానాల్లో కాంగ్రెస్ పోటీలో ఉంటుంది. గత ఎన్నికల్లో బిజెపి 80 స్థానాల్లో 71స్థానాలు గెలిచింది. మిత్రపక్షం అప్నాదళ్ రెండుస్థానాల్లో గెలిచింది. 2019లో బిజెపి ఓట్లశాతం కూడా పెరిగింది. సంఖ్యాపరంగా స్థానాలు తగ్గాయి. పార్టీ 62 స్థానాల్లో గెలిచింది. సమాజ్‌వాదిపార్టీ ఐదుస్థానాలుగెలిచింది. మాయావతి బహుజన్‌సమాజ్‌పార్టీ పదిస్థానాల్లో గెలతిస్తే కాంగ్రెస్ కేవలం రాయ్ బరేలినుంచి మాత్రమే గెలిచింది.

# సమాధిలోనే దైవసన్నిధిచేరిన ఆచార్యచంద్రశేఖర్‌జీ




**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 25:** ప్రముఖ ఆధ్యాత్మిక జైనమతగురువు ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ సజీవంగా సమాధిలోకి వెళ్లారు. సల్లేఖ్‌నా పేరిట చేసే ఈ ఆచార సాంప్రదాయంలో జైనగురువు స్వచ్ఛందంగా సమాధిలోకి వెళ్లి తుదిశ్వాస విడిచేందవరకూ దీక్ష నిర్వహిస్తారు. ఈ ప్రక్రియనే జైన మతస్తులు ఆధ్యాత్మిక స్వచ్ఛతగా చెపుతుంటారు. ఛత్తీస్‌ఘర్‌లోని రాజ్‌నందన్‌గాంవ్ జిల్లా చంద్రగిరితీర్థ్ క్షేత్రంలో ఆచార్య సల్లేఖ్‌నా తీసుకున్నట్లు మఠం ప్రకటన వెలువరించింది. ఉదయం 2.35 గంటలకు సమాధుల్లోకి వెళ్లారని గడచిన మూడురోజులుగా సల్లేఖ్‌నా కొనసాగిస్తున్నారని దీనివల్ల స్వచ్ఛదంగానే తుదిశ్వాస విడిచేందుకు దీక్ష తీసుకుంటారన్నారు. ఆహారం, కనీసం ద్రవపదార్థాలు కూడా తీసుకోలేదనని జైన మతంప్రకటనలో వివరించింది. వాస్తవానికి మహరాజ్ గడచిన ఆరునెలలుగా డోంగార్‌ఘర్‌లోనే బసచేసారని, గత కొన్నిరోజులుగా అస్వస్థులయ్యారని మఠంప్రతినిధులు చెప్పారు. గడచిన మూడురోజులనుంచే దీక్షనుప్రారంభించారని అన్నారు. ఆదివారంరోజే భారీ ప్రదర్శనగా అంతిమయాత్రను నిర్వహించి తుదిక్రతువులు కూడా పూర్తిచేసారు. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రధానిమోడీ డోంగార్‌ఘర్ తీర్థ్ సందర్శించి ఆచార్య ఆశీస్సులు తీసుకున్నారు. ఆచార్య దైవసన్నిధికి చేరుకున్నారన్న సమాచారంతో ప్రధానిమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి కూడా ఆచార్య మహామునిరాజ్ సమాధిలో దైవసన్నిధికి వెళ్లారని, దేశానికి ప్రత్యేకంగా జైనమతానికి ఆధ్యాత్మికతను చాటిచెప్పిన మహనీయుడని అన్నారు.

# ఐఎన్‌ఎల్డీ చీఫ్ నాఫేసింగ్‌రాఠీ కాల్చివేత

**ఛండీఘర్, ఫిబ్రవరి 25:** హర్యానాలో ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్ రాష్ట్ర చీఫ్ నాఫేసింగ్ రాఠీని గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. పార్టీ సీనియర్‌నేతల సమాచారం ప్రకారం జజ్జర్ జిల్లాలో రాఠీ తన ఎస్‌యువి వెళుతున్న సమయంలోనే సమీపంలోకి వచ్చిన గుర్తుతెలీని దుండగులు అతి దగ్గరనుంచి కాల్పులు జరిపి హతమార్చారని చెపుతున్నారు. జజ్జర్‌లోని బహదూర్‌ఘర్ పట్టణంలో ఈసంఘటన చోటుచేసుకుంది. ఐఎన్‌ఎల్డీ నేత అభయ్ చౌతాలా తమ నాయకుడు రాఠీని దుండగులు కాల్చి చంపారని పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాఠీకి సరైనభద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని, ఆతనికి ప్రాణ హాని ఉందని ముందునుంచే పలుపర్యాయాలు హెచ్చరించినా పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్‌చేసారు.



## ఆధ్యాత్మిక నిలయాన్ని రాజకీయ వేదిక చేయొద్దు!

### 35 సంవత్సరాల్లో ఏనాడు గోపాలకృష్ణారెడ్డి మాట్లాడలేదు: ధర్మకర్తల మండలి ఆవేదన



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్,సభ్యులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** దివ్యక్షేత్రం ప్రతిష్టను దిగజార్చేలా శ్రీకాళహస్తి తెలుగుదేశం ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి వ్యవహరించటం శోచనీయం అని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు వారి సహచరులు అన్నారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలుగుదేశం నాయకుని తీరును నిరసించారు ఖండించారు. తెలిసీ తెలుసుకోకుండా దేవస్థానం ఖ్యాతిని దిగజార్చేటట్లు వ్యవహరించ చటం తగదన్నారు. ఇటీవల తెలుగుదేశం నేత చేసిన ఆరోపణలను ఖండిస్తూ బహిరంగ విచారణకు తాము సిద్ధమన్నారు. సూక్ష్మనందికి సంబంధించి తొలగించారని గంటలు అమ్ముకు న్నారని చేసిన ఆరోపణలను ఖండించారు. 35 సంవత్సరాలపాటు పాలించిన సుధీర్ రెడ్డి తండ్రి ఏ నాడు దేవస్థానాన్ని దిగజార్చే విధంగా మాట్లాడలేదన్నారు. మరి సుధీర్‌రెడ్డి ఎందుకు దేవస్థానం ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహ రిస్తున్నారని శివమెత్తారు. ఈ విలేకరుల సమా వేశంలో బోర్డు సభ్యులు బుల్లెట్ శ్యాం, మున్నా రాయల్,రమాప్రభ, కొండూరు సునీత, శ్రీలక్ష్మి, నీలా, చింతామణి పాండు, జూలుగంటి సుబ్బా రావు,పాలమంగళం రవి, నరసింహారాజు, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పథకాలు కొన్ని బాగున్నాయి

### వాటిని కొనసాగిస్తూ కొత్తవాటిని అమలు చేస్తాం

### ఎన్నికల్లో చంద్రబాబు సిఎం కావడం ఖాయం

### టిడిపిలో అసంతృప్తులు పాలపొంగులాంటివి

### తెలంగాణ ఎన్నికలకు ముందే షర్మిల వచ్చి ఉంటే బాగుండేది

### ఉమ్మడి అనంతలో 14కు 12 సీట్లు గెలుస్తాం

### మాజీ ఎంపి జెసి దివాకర్ రెడ్డి



**అనంతపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో వైఎస్.జగన్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలలో కొన్ని బాగున్నాయి, నేనుకూడా ఒప్పుకుంటున్నా, టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ పథకాలను కొనసాగిస్తూ కొత్త పథకాలు అమలు చేస్తామని సీనియర్‌నేత, అనంతపురం మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎపి రాజకీయాల్లోకి తెలంగాణ ఎన్నికలకు ముందే షర్మిలా రెడ్డి వచ్చి ఉంటే బాగుండేదని, షర్మిల ట్రైన్ మిస్స య్యిందని, షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ అభ్య ర్థులు బరిలోకి దిగడంవల్ల వైసిపి ఓట్లు చీలు తాయని ఆయన వెల్లడించారు. ఆదివారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెసి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత రాజకీయాలపై స్పందించారు. ఎపిలో ఎలక్షన్ వేడి లేదని, నాకు ఇంకా రాజకీయాల వాసన పోలేదని, అందుకే ప్రస్తుత రాజకీయాలపై స్పందించాలనుకున్నాను అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎలాగైనా జగన్‌ను గద్దె దించాలని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు వారి ఆత్మీయులకు కూడా కొన్ని చోట్ల టికెట్‌లు ఇవ్వలేదన్నారు. సర్వేల ఆధారంగా గెలుపే ధ్యేయంగా చంద్రబాబు అభ్య ర్థులను ఎంపిక చేశారన్నారు. టికెట్ రాని వారికి అసంతృప్తి సహజమని, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి చంద్రబాబుకు అత్యంత సన్నిహితులని అయినా మార్పు తప్పలేదన్నారు. పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి పార్టీలో సీనియర్ అని, పార్టీ కోసం ఎంతో కష్టపడ్డార న్నారు. వివిధ కారణాల వల్ల వారికి కూడా పార్టీ టికెట్ ఇవ్వలేక పోయిం దన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంత మొం దించాలన్న లక్ష్యంతో టిడిపి ముందుకెళ తోందని, ఇందుకు అన్ని పార్టీలు ఏకమయ్యాయని, అందులో భాగంగా షర్మిలా రెడ్డి కూడా జగన్ గద్దె దించేందుకు ముందుకు వచ్చిందని ఆయన అభిప్రాయ పడ్డారు. తెలుగుదేశం పార్టీలో నేతలందరూ ఐక్యంగా అభ్యర్థుల విజయం కోసం పని చేస్తారని, పార్టీ అంతా ఏకతాటిపై ఉందన్నారు. అభ్యర్థుల ఎంపికలో తెలుగుదేశంలో నిన్న ఉన్నంత అసంతృప్తి, టెన్షన్ ఇవాళ లేదని జెసి అభిప్రాయ పడ్డారు. ఈ అసంతృప్తి అంతా పాలపొంగు లాంటిదని ఆయన చెప్పారు. నాలంటి వాళ్ళకు కూడా జగన్ అధికారంలోకి రాకూడదని ఉందని, ఓట్లు చీలకుండా ఉం డేందుకు బిజెపితో పొత్తుకావాలనే కోరుకుం టున్నామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత బాగా ఉందని ఆయన వెల్లడించారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు ఖచ్చితంగా సిఎం అవుతారని జెసి దివాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేనలకు ఎన్ని సీట్లు వస్తాయో తాను చెప్పలేను కానీ,వచ్చే ఎన్నికల్లో అనం త పురంజిల్లాలో మాత్రం 14కు గాను టిడిపి పార్టీకి 12 సీట్లు వస్తాయని ఆయన జోస్యం చెప్పారు.

**జెసి పవన్ రెడ్డికి టికెట్ విషయం తెలియదు:** వచ్చే ఎన్నికల్లో లోక్‌సభకు టిడిపి టికెట్ జెసి పవన్ రెడ్డికి ఇస్తున్నారా? అని విలేకరులు ప్రశ్నించగా, తన కుమారుడు పవన్ రెడ్డికి టికెట్ ఎక్కడా? అన్న విషయం తనకు తెలియదని మాజీ ఎంపి జెసి దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానాన్ని మా సోదరుడు, నా కుమారుడు పవన్ రెడ్డిలు కలసిన మాట వాస్తవమన్నారు. మా కుటుంబానికి ఒక్క టికెట్ అని మాత్రం చంద్రబాబు మాకు చెప్పలేదన్నారు. జగన్ సభలకు జనం ఇతర జిల్లాల నుండి వస్తున్నారు? మందు, ముక్కా ఉంటేనే జగన్ సభలకు జనం వస్తున్నారని ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## తిరుమల సమాచారం



## అందరికీ సంతృప్తికరంగా నేడు నిర్ణయం

### కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంపు

### నేటి బోర్డు సమావేశంలో కల్యాణకట్ట క్షురకులకు న్యాయం

**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తిరుమల తిరుపతిదేవస్థానంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంతృప్తికరంగా వేతనాలు పెంపు జరగనుంది. ఇప్పటికే అందుకుంటున్న వేతనాలకు అదనంగా మరో ఐదారువేల రూపాయల వరకు వేతనం పెరిగే అవకాశాలు ఉన్నాయి.

అదేగాక కల్యాణకట్టలో పీస్‌రేట్ క్షురకులు తమకు కనీస వేతనం ఇవ్వాలని ఇప్పటికే నిరసన కార్యక్రమాలు ప్రకటించారు. ఈ నేపథ్యంలో వీరికి కూడా సముచిత న్యాయం కల్పించడానికి టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకునే సూచనలు ఉన్నాయి. సోమవారం తిరుమలలో జరిగే టిటిడి పాలకమండలి సమావేశంలో సొసైటీ ఉద్యోగులకు పెరిగిన వేతనాలు లాగే కాం ట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంపు విషయంగా శుభవార్తగా ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే టిటిడి ఛైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒగా ఏవి ధర్మారెడ్డి ఇద్దరూ కూడా భక్తుల సదుపాయాలతో బాటు అంకిత భావంతో భక్తులకు సేవ లందిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. తాజాగా నేడు జరగనున్న పాలకమం డలి సమావేశంలో ఈ ఉద్యోగులకు శుభవార్త రానుండటంతో బాటు వచ్చే ఆర్థిక సంవత్స రంలో మార్కెటింగ్ కొనుగోళ్ళు, తిరుపతి నగ రం పుట్టినరోజును క్యాలండర్‌లో చేర్చే అంశం, ఇంకా మరికొన్ని అంశాలు చర్చకు రానున్నాయి. అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించే సూచనలు కనిపిస్తున్నాయి.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత

### ఆమెకు ఘనస్వాగతం పలికిన ముంగండ ప్రజలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ముంగండ గ్రామంలో 400 సంవత్సరాల చరిత్ర కలిగిన గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని కోనసీమలోని అత్యద్భుత ఆలయంగా పునం ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో అర్చకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ముత్యాలమ్మ అమ్మవారి దయ ముంగండ గ్రామ స్థులపైన అలాగే ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల పైన ఖచ్చితంగా ఉంటుందని రెండు రాష్ట్రాలు అమ్మవారి దయ వల్ల అభివృద్ధి చెందుతాయని కవిత అన్నారు. ముంగండ గ్రామం ఎంతో ఘన చరిత్ర కలిగిన గ్రామమని కవిత చెప్పారు.

## నేటి నుండి ద్విసహస్రావధానం

### లోక రక్షణార్థం మాఘమాస సూర్యారాధన





అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలుగు, సంస్కృతాంధ్ర భాషల్లో సోమవారం నుండి మార్చి 1 వరకు తెలుగు మరియు దేవభాష సంస్కృతంలో మాత్రమే ప్రత్యేకంగా వుండే శ్రీ దుర్గా సౌందర్యలహరి మహా శతావధానం నేటి విద్యార్థులకు, ప్రజలకు పరిచయం చేసే దిశగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మ వారిచే ఈ నెల 26, 27, 28, 29 మరియు మార్చి 1 తేదీల్లో ఉదయం 9 నుండి 1 వరకు మధ్యాహ్నాం 3 నుండి సాయంత్రం 8 వరకు 5 రోజుల పాటు నిర్వహించనున్నారు. సంస్కృతం, తెలుగు భాషా పరిరక్షణ దేవాలయాల బాధ్యతగా స్వీకరించి ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇంద్రకీలాద్రి ఈవో కెఎస్ రామారావు తెలిపారు. అవధాన సహస్రఫణి, బృహత్ ద్విసహస్రావధాని వంటి బిరుదాంకితులు బ్రహ్మశ్రీ డా॥ మాడుగుల నాగఫణిశర్మ నేతృత్వంలో ఈనెల 26 నుండి మార్చి 1 వరకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆదేశం మేరకు ప్రతిష్టాత్మకంగా శతావధానం నిర్వహిస్తున్నామని తెలిపారు. 126మంది పృచ్ఛకుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చే ఈ బృహత్ సాంస్కృతిక కార్యక్రమాన్ని భవిష్యత్ తరాలకు భాషను, సాహిత్యాన్ని, సంస్కృతిని అందించేందుకు నిర్వహిస్తున్నామన్నారు.

**అన్నదాన విరాళ:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకమునకు విశాఖపట్నంకు చెందిన కె.వెంకటేశ్వర రావు, జయంతి'లు రూ.1,00,000/- లు విరాళాన్ని ఆలయ ఈవో కె.ఎస్ రామారావు'కు, రాజమండ్రికి చెందిన ఎ చిన్న సత్యనారాయణ కుటు ంబ సభ్యులతో సహా రూ.1,00,000/-లు విరాళ్ళాన్ని ఆలయాధికారులకు అందచేయగా, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, అందజేశారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

**దుర్గమ్మ సన్నిధిలో హరికథా శ్రవణం :** ఆదివారం దుర్గమ్మ సన్నిధిలో కథకురాలు డా॥ సప్పా భారతి (భాగవతారిణి) శ్రీ పార్వతీ కళ్యాణం హరికథా శ్రవణం చేయగా దశిక రమేష్ హార్మోనియం,పొడుగు ప్రభాకర్ మృదంగ సహకారంతో భక్తులకు శ్రవణానందం గావించారు.

**మాఘ ఆదివారం సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో మాఘమాసం ఆదివారం సందర్భంగా సూర్యోపాసనను అర్చకులు నిర్వహించారు. ఆదిత్యహృదయం, అరుణ సౌర పారాయణలతో స్తుతిస్తూ అంగన్యాస కరన్యాస సూర్యనమస్కారాలతో సూర్యారాధన గావించి, శ్రీ స్వామివారికి ధూప, దీప నైవేద్యాలు, భక్తులకు ప్రసాద పంపిణీ గావించారు.

## కడియం నర్సరీలకు కేసీఆర్ అండగా నిలిచారు

### తెలంగాణలో హరితహారం కొనసాగించాలి: ఎమ్మెల్సీ కవిత




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** దేశంలోనే గాక ప్రపంచంలో ఎంతో గుర్తింపు పొందిన తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీ రంగానికి తెలంగాణా ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో తోడ్పాటు ఇచ్చారని ఆయన కుమార్తె ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఆదివారం ఆమె కడియం నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా కడియపులంక శ్రీ సత్యదేవ నర్సరీలో విలేఖరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లాది రూపాయలతో మొక్కలను కడియం నర్సరీల నుండి కొనుగోలు చేసిందన్నారు. ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల్లో ఈ నర్సరీలు విస్తరించి ఉండటం అభినందనీయమన్నారు. దేశంలో ఏ మూలకెళ్ళినా కడియం నర్సరీ మొక్కలు కనిపిస్తుంటాయన్నారు. తెలంగాణా రాష్ట్రాన్ని పచ్చదనంతో విరాజిల్లేలా కెసిఆర్ అద్భుతమైన హరితహారం కార్యక్రమం నిర్వహించినట్లు కవిత పేర్కొన్నారు. ఈ పథకాన్ని నూతన ప్రభుత్వం కొనసాగించి తెలంగాణలో పచ్చదనం పెంపొందించడంతో పాటు కడియం నర్సరీ రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఈ నర్సరీ మొక్కల ప్రత్యేకతలు వాటి పెంపకం తీరుతెన్నులను నర్సరీ రైతులు పుల్లా ఆంజనేయులు, వీరబాబు, రాజశేఖర్‌లు వివరించారు.అనంతరం పుల్లా చంటి నర్సరీని సందర్శించారు. ఆ నర్సరీలో ఏర్పాటు చేసిన అయోధ్య రామ మందిరం కూర్పును పుల్లా పెద్ద సత్యనారాయణ కవితకు చూపించారు. అలాగే పల్ల వెంకన్న నర్సరీని కవిత సందర్శించారు. కవితకు తొలుత నర్సరీ రైతులు పల్ల సత్తిబాబు, సుబ్రహ్మణ్యం, గణపతి, వెంకటేష్, వినయ్‌లు మొక్కను ఇచ్చి ఘనస్వాగతం పలికారు.

## మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు పరిష్కారం కావాలి

### సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.శ్రీనరసింహ



**విజయనగరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి :** వివాదాల పరిష్కారం కోసం న్యాయస్థానాల ఆశ్రయించిన వారు సంత్సరాల తరబడి న్యాయం కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా మద్యవర్తిత్వం ద్వారా వాటిని పరిష్కరించేందుకు న్యాయవాదులు ప్రయత్నించాల్సి ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ అన్నారు. మారుతన్న పరిస్థితుల్లో మనదేశం ప్రపంచ లీడర్‌గా రూపొందోంతని, దీనిని దష్టిలో ఉంచుకుని న్యాయవ్యవస్థలోనూ మార్పులు రావాల్సి ఉందన్నారు. అన్నదమ్ముల మధ్య ఏర్పడిన ఆస్తి వివాదం పరిష్కారం కావాలన్నా, భార్యబర్తల మధ్య స్పర్థలు ఏర్పడితే వారు విడిపోవాలనుకున్నా అటువంటి సమస్యల పరిష్కారం కూడా 20 ఏళ్ళు అవసరమా అనేది ఆలోచించాల్సి ఉందన్నారు. పాత జిల్లా కోర్టు ఆవరణలో నిర్మించనున్న జిల్లా కోర్టు కాంప్లెక్స్ నూతన భవన సముదాయానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ ఆదివారం రాష్ట్ర హైకోర్టు ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాకూర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కోర్టు నూతన భవనాల నిర్మాణానికి రూ.20 కోట్లను మంజూరు చేసింది. 6.58 ఎకరాల విస్తీర్ణంలో సెల్లార్ కాకుండా ఆరు అంతస్తుల్లో ఆధునిక వసతులతో రోడ్లు భవనాలశాఖ ఆధ్వర్యంలో ఈ భవనాలను నిర్మిం చనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్ర మంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిప్ నర సింహ మాట్లాడుతూ కొత్తగా న్యాయవాద వృత్తి లోకి ప్రవేశిస్తున్న యువతీ యువకులు జిల్లా కోర్టు ల్లో తమ వృత్తిని ప్రారంభించేలా సీనియర్ న్యాయవాదులు వారిని ప్రోత్సహించాల్సి ఉందన్నారు.రాష్ట్రంలో కోర్టుల్లో మౌళిక వసతులు కల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.186 కోట్లు కేటాయించి ఇందులో తొలి విడతగా రూ.45కోట్లు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా రూ.30కోట్లు అందజేసిందని, మొత్తం రూ.75 కోట్లతో రూ50 కోట్ల మేరకు పాత పనులకు బిల్లులు చెల్లించామన్నారు. మిగిలిన రూ.20 కోట్లను మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయాల్సి ఉందన్నారు. విజయనగరం ప్రాంతా చారిత్రక వైభవాన్ని ప్రతిబించేలా ఇక్కడ న్యాయస్థానాల భవనాలకు అకృత్లును రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ప్రత్యేక శ్రద్ధ రూపొదించారని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ యు దుర్గాప్రసారావు చెప్పారు. ఈ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు కోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎస్ శ్రీరాం సహ పలువురు న్యాయమూర్తులతో తోడ్పాటు అందించారని చెప్పారు. రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎస్ శ్రీరాం మాట్లాడుతూ ఈ భవనాల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లా పోరు ట పోలియో జడ్జి జస్టిస్ నమ్మిగడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా జడ్జి బి.సాయి కల్యాణ్‌చక్రవర్తి, బార్ అసోసియేష్ ప్రస్తుత అధ్యక్షుడు దామోదరావు, మాజీ అధ్యక్షుడు కె.వి.ఎస్ తమ్మన్నశెట్టి, రాష్ట్ర బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గంటా రామారవు తదితరులు ప్రసంగించారు. జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ మాట్లాడుతూ న్యాయధికారుల సహకారంతో చిన్న పిల్లపై అత్యాచారాలు సంబధించి ఫోక్స్ కేసులు త్వరితంగా పరిష్కరించి నిందుతులకు శిక్ష పడేలా చేయగలుగుతున్నట్లు చెప్పారు. జిల్లా కోర్టు భవినాలను రెండేళ్ల వ్యవధిలో నిర్మాణం పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం ద్వారా సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర నాగలక్ష్మి చెప్పారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ దంపతులను, రాష్ట్ర హైకోర్టు ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టు న్యాయవాదులు, న్యాయాధికారులు, కోర్టు సిబ్బంది ఘనంగా సత్కరించారు.



రైతులతో కలసి ధర్నా చేస్తున్న యార్లగడ్డ వెంకట్రావ్

## ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలి : యార్లగడ్డ

### రైతుల నిరసన దీక్షకు సంఘీభావం

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు చేసి నెలన్నర గడుస్తున్నా వాటి బకాయిలు చెల్లించకపోవటం దారుణమని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్ధి యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతులకు ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కృష్ణాజిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో ఆదివారం ఉదయం రైతుల చేపట్టిన నిరసనదీక్షకు వెంకట్రావ్ సంఘీభావం తెలిపారు. ముందుగా అంబేద్కర్ వి గ్రహానికి పూలమాలలు వేసిన వెంకట్రావ్ రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 8వతేదీన ప్రభుత్వం అకస్మాత్తుగా ధాన్యం కొనుగోలు ఆన్‌లైన్ నిలిపివేసిందని తెలిపారు. అప్పటి నుండి రైతుల ధాన్యం డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి అపులు చేసి పంటలు పండిస్తే చివరకు పంటను కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు కూడా చెల్లించకుండా రైతులను ఇబ్బందులు పెట్టడం దారుణమన్నారు. జిల్లావ్యాప్తంగా ఆర్‌బికేల ద్వారా రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యం బకాయిలు దాదాపు రూ.300కోట్ల వరకు ఉన్నాయని, ఒక్క కృష్ణా జిల్లాలోనే రూ.15కోట్లు రైతులకు బకాయిలు ఉన్నాయని వివరించారు. మిచౌంగ్ తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇంతవరకు ఇవ్వలేదని తక్షణం ధాన్యం బకాయిలతోపాటు తుఫాను పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వంలో తుఫాను కారణంగా రంగుమారి ముక్కిపోయిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి అప్పటి టిడిపి ప్రభుత్వం రైతులను ఆదుకుందని గుర్తు చేసారు. చంద్రబాబు ప్రభుత్వ హాయాంలో రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇచ్చేవారని ఈప్రభుత్వం వచ్చిన తరువాతర రాయితీ ఊసే ఎత్తటంలేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రైతు పచ్చగా ఉంటేనే దేశం బాగుంటుందని తక్షణం రైతుల సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈసందర్భంగా పలువురు వైసిపి కార్యకర్తలు వెంకట్రావ్ సమక్షంలో టిడిపిలో చేరారు. తెలగురైతు జిల్లా అధ్యక్షులు మొవ్వా వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతునాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, దయాల రాజేశ్వరావు, మూల్పూరి వెంకటరత్నం, వేగిరెడ్డి పాపారావు, కాటూరి విజయభాస్కర్, మండవ లక్ష్మీ, కొండేటి కొండలరావు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిని ఆధ్యాత్మిక నగరంగా మారుస్తా..

### ప్రొఫెషనల్ వింగ్ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జలసుధీర్‌రెడ్డి, వేదికపైన హాజరైన నాయకులు

**తొట్టంబేడు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజవర్గాన్ని తిరుమలవలె ఆధ్యాత్మికనగరంగా మారుస్తానని, నిరుద్యోగులకు ఉపాధి, ఐటిహబ్ ఏర్పాటు, స్కిట్ కళాశాలకు పూర్వవైభవం తెప్పిస్తానని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణానికి సమీపంలోని బైపాస్‌రోడ్డు ఉన్న ఎన్‌విఎస్ కళ్యాణ మండపంలో టౌన్ హాల్ మీటింగ్ ప్రొఫెషనల్ కనెక్ట్ విత్ లీడర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగు ప్రొపెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు తేజస్విని, పార్టీ అధ్యక్షులు సుమంత్‌రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు మోహన్‌లాల్, డాక్టర్ చందనస్రవంతి, డాక్టర్ పవన్, ప్రముఖ న్యాయవాదులు భక్తవత్సవనాయుడు, కుమార్, కమలాకర్ తదితరులు విచ్చేశారు. ఈసందర్భంగా బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పలువురు యువత, నాయకులు అడిగిన ప్రశ్నలకు ఎంతో చక్కగా సమాధానం ఇచ్చారు.శ్రీకాళహస్తిలో నేడు ప్రశాంత వాతావరణం లేక అవినీతి, అరాచకాలకు నిలయంగా మారిందని తనపైనే 14 కేసులు పెట్టారన్నారు. తొట్టంబేడు మండలంలోని కజారియా టైల్స్ పరిశ్రమ వచ్చిందన్నారు. ప్రస్తుత ఎంఎల్‌ఏ ఫ్యాక్టరీల నుంచి కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. తాను, తన భార్య రిషితారెడ్డిలు ఇంటింటికి బొజ్జల కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రజల స్థితిగతులను తెలుసుకుంటున్నామని ఇప్పటికే 80శాతం పూర్తిచేశామన్నారు. శివరాత్రి వచ్చిందంటే ఆనందపడేది ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. గత ఏడాది శివరాత్రికి భూగర్భడ్రైనేజీ పనులు, నేడు శివరాత్రి సమీపిస్తుండడంతో రోడ్లు తవ్వకాలు చేసి ప్రజల ను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దోచుకోవడం.. దాచుకోవడం తప్ప వైకాపా ప్రభుత్వంలో ఏమీ లేదన్నారు. శివం టు శివం ఒడ్డుకు రూ.14కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.29కోట్లుపైగా ఖర్చుచేయాల్సి ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంను గెలిపించి ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడును చూడాలని, ఇక్కడ తన గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కుప్పంతో సమానంగా శ్రీకాళహస్తిని అభివృద్ధి చేస్తారా? అని ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సుధీర్‌రెడ్డి బదులిస్తూ తప్పకుండా చేస్తామన్నారు. మరో వ్యక్తి శ్రీకాళహస్తిలో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయని, రౌడీరాజ్యంగా మారిందన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ యాక్ట్ కాదని, ప్రభుత్వం దీన్ని అమలు చేస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తారని అడగ్గా పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు దీన్ని రద్దుచేస్తారని తెలిపారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ రెడ్‌బుక్ ఎలా ఉందో తాను కూడా తన కంప్యూటర్‌లో నమోదు చేశానన్నారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మన్నవరంలో బెల్‌ఫ్యాక్టరీను పునరుద్ధరించాలని కోరగా కేంద్ర సమస్య అని అయినా తాను ఈసమస్యపై పోరాడుతామన్నారు. కాగా సోమశిల స్వర్ణముఖిలను పూర్తిచేయాల్సిన అవసరం ఉందని సుధీర్‌రెడ్డికి వివరించారు. అనంతరం పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి, పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, డాక్టర్ ఉమేష్‌రావు, నెమళ్ళూరుసుబ్రమణ్యం, శ్రీకాళహస్తి జడ్పీటిసి వెంకటసుబ్బారెడ్డి, ఏర్పేడు జడ్పీటిసి తిరుమలయ్య, మాజీ జడ్పీటిసి వెంకటాచలం, మాజీ సర్పంచ్ మునిరత్నం, రంగినేని చెంచయ్యానాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కామేష్‌యాదవ్, గాలిమురళీనాయుడు, పొన్నారావు, చెలికంపాపిరెడ్డి, పేరం ధనంజయులు నాయుడు, రేణిగుంట మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




దళితుల పిలుపు సభలో ప్రసంగిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే, జగ్గయ్యపేట టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

# టిడిపి ద్వారానే రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిలకు సామాజిక న్యాయం

టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, సీనియర్ నేత కేశినేని శివనాథ్

ర్యాలీ జరుగుతుండగా అధికార, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తల గలాటాతో తీవ్ర ఉద్రిక్తత

జగ్గయ్యపేట పట్టణంలో పోలీస్ పికెటింగ్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ద్వారానే ఆంధ్రప్రదేశ్‌లో ఎస్‌సి ఎస్‌టిలకు సామాజిక న్యాయం జరుగుతుందని, రాబోవు ఎనినకల్లో యోగక్షేమాలను కాంక్షించే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారా అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య), సీనియర్‌నాయకులు కేశినేనిశివనాథ్ (చిన్ని) అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు సమావేశ మందిరంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ దళితుల పిలుపు సభ అట్టహాసంగా జరిగింది.

**అధికార, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తల గలాటాతో తీవ్ర ఉద్రిక్తత:** పట్టణంలో భారీ ర్యాలీతో టిడిపి నేతలు రాజగోపాల్, శివనాథ్ ప్రచార రథంపై ర్యాలీగా సభాప్రాంగణానికి వెళ్తుండగా అప్పుడే టిడ్కో ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించి వస్తున్న ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను కారు పట్టణంలోకి ప్రవేశించటం, టిడిపి ర్యాలీ ముందు కారు వస్తుండగా వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్త ఒకరు పార్టీ జెండాను ప్రదర్శిస్తూ రావటం, ఇరుపార్టీ కార్యకర్తల నడుమ గలాటాకు దారితీసింది. పరిస్థితి సరిదిద్దాలని వెళ్ళిన టిడిపి కౌన్సిలర్ నకిరికంటి వెంకట్‌పై అధికారపార్టీ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించారని టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు ఆరోపించారు. పోలీసులు అజాగ్రత్తగా ఉండటం వల్లనే ఘర్షణ వాతావరణం నెలకుందని విమర్శించారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద టిడిపి కార్యకర్తలు, వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలు అరుపులు కేకలతో భయానక వాతావరణం సృష్టించారు. పెద్ద సంఖ్యలో ర్యాలీలోవున్న టిడిపి కార్యకర్తలు రావటంతో వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలు పాత మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్ళి ఐరన్ మెస్ డోర్లు వేశారు. ఈసందర్భంలో జరిగిన ఘర్షణ వాతావరణం తుదకు రాళ్ళు విసురుకునే పరిస్థితికి దారి తీసింది. ఘర్షణ జరుగుతుందని గమనించిన పోలీసులు విప్ ఉదయభాను కారును ముందుగానే అక్కడి నుండి పంపివేశారు. జరిగిన సంఘటనలపై రాత్రి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పోలీసులు తెలిపారు.

**ఎస్‌సిలకు తెలుగుదేశం అండ**

ఎస్‌సిలకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా నిలుస్తుందని టిడిపి నాయకులు భరోసా ఇచ్చారు. శుభమస్తు సమావేశ మందిరంలో జరిగిన దళితుల పిలుపు సభలో నేతలు శ్రీరాం తాతయ్య, కేశినేని శివనాథ్, నందిగామ మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య, దళిత నేతలు సొంగ సంజయ్‌వర్మ, పుచ్చ విజయ్‌కుమార్, దేవతోటి నాగరాజు, జ్యోతిబస్ తదితర స్థానిక నేతలుపాల్గొని ప్రసంగించారు. సభలో నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో అసాంఘిక శక్తులు వైఎస్‌ఆర్ పార్టీ మూకలు దళితులపై దాడులకు తెగబడుతున్నారని, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని ఆరోపించారు. నాలుగున్నరేండ్ల పాలనలో దళితులపై ఆరువేలకు పైగా దాడులు జరిగాయని, 158 మందిని హత్య చేశారని ఆరోపించారు. 27 సంక్షేమ పథకాలను రద్దుచేశారని, అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని నిలిపివేశారని గుర్తుచేశారు. సిఎం సొంత నియోజకవర్గంలోనే నాగమ్మ అనే మహిళపై అత్యాచారం, హత్యకు పాల్పడిన నిందితులను ఇంతవరకు అరెస్ట్‌చెయ్యలేక పొయ్యారని నిందించారు.

కాగా వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు పాతకోటి కళ్యాణ్‌బాబు, అనుమంచిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాతకోటి రాధాభాను, వారి అనుచరులు, గౌరవరం గ్రామానికి చెందిన వైఎస్ ఆర్‌సిపి కార్యకర్తల కుటుంబాలవారు వైఎస్‌ఆర్ సిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.



# టిడ్కో గృహాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చెయ్యాలి : ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** టిడ్కో గృహాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచెయ్యాలని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను అధికారులను ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లో గల టిడ్కో గృహ సముదాయాల వద్ద జరుగుతున్న మౌళిక సదుపాయాల కల్పన పనులను ఆదివారం విప్ ఉదయభాను పరిశీలించారు. పనులను వేగవంతం చెయ్యాలని తొలి విడతగా వెయ్యిమంది లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించాలని సంకల్పించినట్లు ఆయన తెలిపారు. టిడ్కో గృహాల వద్ద రోడ్లు, డ్రైన్లు, విద్యుత్, పైపులైన్లు, పెయింటింగ్ పనులు జరుగుతున్న తీరుతెన్నులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

యుద్ధప్రాతిపదికన నిర్దేశం చుకున్న సమయానికి పూర్తిచెయ్యాలని సూచన లిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఒకే ప్రొసీజర్లు కోసం బిల్లులు పెడుతున్న ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు నోటీసులు


**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత ట్రస్టు ఏపీ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ నిఘా పెట్టింది.దాదాపు ఒకే రీతిలో ఉండే ప్రొసిజర్లకు సంబంధించిన బిల్లులతో నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపుతున్న నెట్ వర్కు ఆస్పత్రులకు నోటీసులు జారీ చేసింది.ఇప్పటి వరకు గుంటూరు. విజయవాడ, కర్నూలుతో పాటు ఇతర జిల్లాల్లోని సుమారు 15 ఆసుపత్రులకు సంజాయిషీ నోటీసులను ఆరోగ్యశ్రీట్రస్టు పంపింది. గైనిక్, పీడియాట్రిక్స్, న్యూరో,ఇతర స్పెషాల్టీ విభాగాల్లో కొన్ని ఆస్పత్రుల నుంచి ఎక్కువ క్లైయిమ్‌లు ట్రస్టుకు అందుతున్నాయి,ఈ బిల్లులకు సంబంధించి ట్రస్టు మెడికల్ ఆడిట్ నిర్వహించింది.ఈ సందర్భంలో పలు అంశాల్లో ఆడిటర్లు అనుమానాలు వచ్చాయి, దాంతో నెట్‌వర్కు ఆస్పత్రులకు నోటీసులను పంపుతున్నట్లు ఆరోగ్యశ్రీ సీఈవో బాలాజీ తెలిపారు.ఈ క్రమంలోనే రోగులకు పక్షవాతం లేకున్నా ఉన్నట్లు రిపోర్టులు సృష్టించి,వైద్యాన్ని అందించినట్లు కేసు షీట్లు చూపించి భారీగా క్లైయిమ్స్ పొందిన కర్నూలులోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నిర్వాకం బయట పడింది. డయాగ్నోస్టిక్స్ సెంటరు నిర్వాహకులతో కుమ్మక్కయి ఆస్పత్రి యాజమాన్యం తప్పుడు నిర్ధారణ పరీక్షలు రిపోర్టులు సృష్టించింది. వీటి ఆధారంగా వైద్యాన్ని అందించినట్లు ఆరోగ్యశ్రీ ట్రస్టుకు ఆధారాలు సమర్పించింది. అసలిక్కడ సంబంధిత వైద్యులు లేకున్నా ఎలా వైద్యాన్ని అందించారు? అనే అంశాన్ని ట్రస్టు ఆడిట్ బృందానికి అనుమానం వచ్చింది.ట్రస్టు నుంచి ప్రీ అథరైజేషన్ చెల్లింపు ఎలా జరుగుతున్నాయనే దిశలో ఆడిట్ బృందాలు విచారిస్తున్నాయి.డోన్‌లోను ఓ ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యం అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతుంది. విజయవాడ,గుంటూరు,మచిలీపట్టణంలో శాఖ లున్న ఓ ప్రైవేటు ఆస్పత్రి కొన్ని వ్యాధులకు ఏళ్ళతరబడి మూస తరహా బిల్లులతో నిధులు పొందినట్లు గుర్తించారు.కార్పోరేట్ సెక్టారులో మంచి పేరున్న ఈ ఆస్పత్రులతో పాటు,రాజకీయంగా కుడా పార్టీకి కీలకంగా కొమ్ముకాసే ఇంకో ప్రముఖ ఆస్పత్రి ఫెక్ బిల్లులతో ట్రస్టును మోసగించే ప్రయత్నం చేసిందంటున్నారు.బిల్లు సక్రమంగా చెల్లించినా ఈ ఆస్పత్రులు ఆడిట్ పరిధిలో బిల్లుంటే తరచు ప్రభుత్వాన్ని యాగీ చేస్తున్నాయని ట్రస్టు అధికారులు చెబుతున్నారు. వీరు నిధులు అందటం లేదనే దిశలో చేసిన ఆరోపణలను పరిశీలించినప్పుడు వారి బాగోతలం బయటపడిందంటున్నారు.

# రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే టిడిపి-జనసేన పొత్తు

విస్తృత కసరత్తు చేసి, ప్రజల ఆమోదం ఉన్నవారినే అభ్యర్థులుగా ఎంపిక చేశాం

అహంకారంతో జగన్ చేసిన విధ్వంసమే ఆయన పతనానికి నాంది

జగన్ కుట్రలు, కుతంత్రాలు చేసే అవకాశం ఉంది: ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలి



టిడిపి-జనసేన ఇప్పటి నుంచే సమన్వయం చేసుకుంటే 100శాతం ఓట్ల బదలీ

తొలిజాబితాలో సీట్లు పొందిన అభ్యర్థులకు చంద్రబాబు దిశానిర్దేశం


**అమరావతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజనాలతోపాటు గెలుపే లక్ష్యంగా టిడిపి అభ్యర్థుల ఎంపిక జరిగిందని, వచ్చే ఎనినకలు రాష్ట్రానికి అత్యంత కీలకమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజల భవిష్యతన కోసమే టిడిపి-జనసేన పొత్తులో పోటీచేస్తున్నాయని స్పష్టంచేశారు.. తొలి జాబితాలో సీట్లు పొందిన అభ్యర్థులతో ఆదివారం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అభ్యర్థులుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపి, పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా నేతలతో చంద్రబాబు మాట్లాడారు. గతంలో ఎపుడూ ఇంత ముందుగా అభ్యర్థుల ప్రకటన జంిగలేదన్నారు. పార్టీ అభ్యర్థులకు సైతం ప్రజల మద్దతు ఆమోదం ఉండాలి అనే కొత్త విధానం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశానని అన్నారు.. 1.3 కోట్ల మంది నుంచి అభిప్రాయాలు తీసుకున్నానని చంద్రబాబు తెలిపారు. సర్వేలు పరిశీలించి, సుదీర్ఘ కసరత్తు చేసి అభ్యర్థులను ఎంపిక చేసినట్టు తెలిపారు.. దేశ చరిత్రలో ఏ రాజకీయపార్టీలోకూడ ఎపుడూ ఇలాంటి ప్రయత్నం జరగలేదన్నారు. ఇక ఇపుడు ఒక్క సీటూ ఓడిపోవటానికి వీలు లేదన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్రానికి , రాష్ట్ర భవిష్యత్‌కు ఎంతో కీలకం అని అన్నారు. ఏస్థాయిలో కూడ చిన్న తప్పు, పొరపాటు జరగకూడదన్నారు. వచ్చే 40 రోజులు అత్యంత కీలకం అని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండాలని, ప్రజలకు భవిష్యత్‌పై నమ్మకం, ధైర్యం కల్గించేలా నాయకత్వం అందించండి అని చంద్రబాబు సూచించారు.

**జగన్ అహంకారమే అతని పతనానికి నాంది:** ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించామని చంద్రబాబుతెలిపారు. ఇపుడు 99 చోట్ల ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించామన్నారు.. జగన్ అహంకారంతో చేసిన విధ్వంసం అతని పతకానికి నాంది కాబోతోందని అన్నారు.చరిత్రలో చూడని విధ్వంస పాలకుడైన జగన్‌ను ఓడించేందుకు జనం సిద్ధంగాఉన్నారని తెలిపారు. ప్రజలతో ఓట్లు వేయించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని , జగన్ ఎన్నికలకు సిద్ధంగా లేరన్నారు. సిద్ధం అని సభలు పెడుతున్న జగన్ అభ్యర్థులను మాత్రం ప్రకటించలేకపోయారన్నారు. సీట్లు ఇచ్చేశారు.. ప్రజల్లోనూ ప్రభుత్వ వ్యతిరేకత ఉంది కదా అని ఏ ఒక్కరూ ఎన్నికలను సులభంగా తీసుకోవద్దని అన్నారు. ఎంత సీనియర్ నేత అయినా, నియోజకవర్గంలో ఎన్ని సానుకూల అంశాలు ఉన్నా చివరి నిముషం వరకు ప్రజల్లో ఉండి కష్టపడ్డాలన్నారు.నియోజకవర్గంలో అసంతృప్తితో ఉన్న నాయకులు, కార్యకర్తలను మీరు కలుపుకుని పోవాలన్నారు. ఎవరైనా అసంతృప్తితో ఉంటే ఒకటికి పదిసార్లు స్వయంగా వెళ్లి మీరే కలవాలన్నారు. నేనే అభ్యర్థి కదా అని ఈగోతో వ్యవహరిస్తే కుదరదు అని అన్నారు.. తటస్థులను కలవాలని, రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి అన్నివర్గాల మద్దతు కోరండి..అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు..

**జగన్ చేసే కుట్రలు, కుతంత్రాలు ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలి:** జనసేన మన మిత్ర పక్షమని, జనసేన నేతలను కలుపుకుపోవాలని, గౌరవించాలన్నారు. అలాగే జనసేన వాళ్లు, మీతో కలిసి ప్రయాణం చేయాలన్నారు. రెండు పార్టీ నేతలు సమన్వయంతో పనిచేస్తే 100 శాతం ఓట్ల బదిలీ జరుగుతుందని తెలిపారు. 5 ఏళ్ల పాలనపై గ్రామాల్లో వైకాపా నేతలు,కార్యకర్తలు కూడ అసంతృప్తితో ఉన్నారని అన్నారు. మంచివారు పార్టీలోకి వస్తే ఆహ్వానించండి అని అన్నారు.. జగన్ ఎన్నికల్లో గెలుపునకు తన పాలనను నమ్ముకోలేదని, దౌర్జన్యాలు, అక్రమాలు, దొంగోట్లు, డబ్బును నమ్ముకున్నారని అనాననరు. ప్రచార విభాగాన్నిబలోపేతం చేసుకోవాలని, ప్రతి అభ్యర్థి ఒక న్యాయవాదిని పెట్టుకోవాల న్నారు. మనం ఊహించని స్థాయిలో జగన్ కుట్రలు, కుతంత్రాలు చేస్తారన్నారు.అన్నింటికీ మీరు సిద్ధంగా ఉండాలని నేతలు,కార్యకర్తల నుద్దేశించి చంద్రబాబు మాట్లాడారు.సీట్లు పొందిన నేతలకు ఆల "దిబెస్ట్‌చెప్పివెంటనేప్రజల్లోకివెళ్లాలని సూచించారు.

# లోకేష్ సమక్షంలో భారీగా టిడిపిలో చేరిక

పార్టీలో చేరిన నియోజకవర్గ ముఖ్యనేతలు, వైఎస్సార్సీ వార్డు సభ్యులు, నియోజకవర్గ అభివృద్ధికి అంతా కలిసి పనిచేద్దామని లోకేష్ పిలుపు



**అమరావతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరిలోని ప్రముఖ నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఆదివారం ఉండవల్లిలో లోకేష్ సమక్షంలోన 600 కుటుంబాలు పార్టీలో చేరినట్టు నేతలు ప్రకటించారు.. వైకాపా ముఖ్యనేతలు, పంచాయతీ వారునడ సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్, వివిధ సంఘాల అధ్యక్షులు , సగర కులపెద్దలు తెదేపాలో చేరారు..ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, అరాచక వైకాపా సర్కారు పని అయిపోయిందని, టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని , రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తుందని భరోసా ఇచ్చారు.. మంగగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.. మంగళగిరి పట్టణ 22 వార్డుకు చెందిన వైకాపా నేత, రాష్ట్ర సగర సంఘం కార్యదర్శి జూటూరి ఏడుకొండలు నేతృత్వంలో 21, 22 వార్డులకు చెందిన బేతంపూడి గ్రామానికి చెందిన 75కుటుంబాలు, జొన్నకూటి మల్లేశ్వరి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు టిడిపిలో చేరాయి.. తాడేపల్లి టౌన్ వైకాపాకు చెందిన నాయకులు దారా నాని, ఎనుబ్రి నరేష్‌తోపాటు 14వ వార్డుకు చెందిన 50 కుటుంబాలు, వైకాపా నేత మేకా శ్రీధర్‌రెడ్డి , ఉండవల్లి వైకాపాకు చెందిన మాజీ సర్పంచ్ మన్నెం సుజాత, మన్నెం కిశోర్ దంపతుల తోపాటు వంద మంది కుటుంబాలకు పసుపు కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.. మంగళగిరి మండలం నీరుకొండ గ్రామానికి చెందిన వైకాపా నేత తాడిబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 15 కుటుంబాలకు, ఆత్మకూరుకు గ్రామానికి చెందిన బుడగ జంగాల కులపెద్దలు ఒంటెద్దు రామచంద్రయ్య, ఒంటెద్దు ఆంజనేయులు సమక్షంలో 70 కుటుంబాలు , ఎర్రబాలెం గ్రామానికి చెందిన అభయాంజనేయస్వామి ఆలయ చైర్మన్, వైకాపా ముఖ్యనేత పలగాని శివప్రసాద్ టిడిపి గూటికి చేరారు.. దుగ్గిరాల మండలం చింతలపూడి వైకాపాకు చెందిన 2వ వార్డు నర్రా శ్రీనివాసరావు, 8వ వార్డు యాదాల సాయిలక్ష్మితోపాటు మొత్తం 600 కుటుంబాలకు పసుపు కండువా కప్పి టిడిపిలోకి నారా లోకేష్ ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నందం అబద్ధయ్య, పార్లమెంట్ పార్టీ కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి మండల అధ్యక్షుడు తోట పార్ధసారధి,తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని వెంకటరావు, మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామర్లరాజు, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అమరా సుబ్బారావు, దుగ్గిరాల మండల టిడిపి అధనయక్షుడు కేశంనేని శ్రీ అనిత, మంగళగిరి నియోజకవర్గ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజమండ్రి రూరల్ టిక్కెట్ గోరంట్లకు గ్రీన్ సిగ్నల్

కందులకు ఇవ్వకపోవడంపై జనసైనికులు నిరసన

నిడదవోలు నుంచి పోటీ చేయమంటున్న అధిష్ఠానం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** రాజమండ్రి రూరల్ అసెంబ్లీ టిక్కెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరికే ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసిందన్న ప్రచారంతో జనసేన క్యాడర్లో అలజడి చోటుచేసుకుంది. కందుల దుర్గేష్‌కే టిక్కెట్ ఇవ్వాలని ఆదివారం జనసైనికులు నియోజకవర్గంలో పలుచోట్ల నినాదాలు చేస్తున్నారు. అయితే మొదటినుంచి జిల్లాలో జనసేన పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఈ టిక్కెట్ కోసం పోటీలో ఉన్న రాజమండ్రి రూరల్ జనసేన ఇంచార్జి , ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్‌కు టిక్కెట్టు ఇవ్వకపోవడంపై జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కందులను నిడదవోలు అసెంబ్లీకి వెళ్ళాలని పవన్ కళ్యాణ్ నిన్న రాత్రే సూచించడంతో జనసేన నాయకులు మండిపడుతున్నారు. రాజమండ్రి రూరల్ టిక్కెట్ జనసేన ఇంఛార్జి కందుల దుర్గేష్‌కే ఇస్తున్నామని, జనసేనాయే అక్కడ పోటీ చేస్తుందని ఈనెల 20న రాజమండ్రి పర్యటనలో జనసేనాని పవన్ అంతర్గత సమావేశంలో చెప్పారు. దాంతో కందులకు టిక్కెట్ ఖరారు అయ్యిందని రాజమండ్రి రూరల్ జనసేనలో సంబరాలు చేసుకున్నారు. ఆ సందర్భంలో అనేక మంది కందులకు అభినందనలు తెలిపారు. నిన్న టిక్కెట్స్ ప్రకటనలో కందుల పేరు లేకపోవడంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. నిన్న రాత్రే కందుల మంగళగిరికి వెళ్ళి పవన్‌కళ్యాణ్‌ను కలిశారు. తనపై తీవ్రమైన ఒత్తిడి ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని, మీరు నిడదవోలు నుంచి పోటీ చేయాలని పవన్ కళ్యాణ్ సూచించినట్లు తెలుస్తుంది. దీనిపై ఆదివారం ఉదయం నుంచి కందుల దుర్గేష్ రాజమండ్రిలోని తన కార్యాలయంలో తన ముఖ్య అనుచరులతో జనసేన నాయకులతో మంతనాలు కొనసాగిస్తున్నారు. కొత్తగా వచ్చిన ప్రతిపాదనపై జనసేన రూరల్ నాయకులు ఆగ్రహం చెందుతున్నారు. గత ఎన్నికల్లోను జనసేన పార్టీ తరుపున పోటీ చేసి అత్యధికంగా ఓట్లు సాధించిన దుర్గేష్ గత ఐదేళ్లుగా జనసేన పార్టీని జిల్లాలో నడిపిస్తూ రాజమండ్రి రూరల్‌లో ఎంతో పటిష్టం చేశారని, అలాంటి కందులకు సీటు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కందులకే రాజమండ్రి రూరల్ సీటు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. నిడదవోలులో పోటీకి పరిస్థితులు పరిణామాలు ఎలా ఉంటాయని మరోవైపు దుర్గేష్ ఆరా తీస్తున్నారు. నిడదవోలు అయినా మంచి నియోజకవర్గమని, టిడిపి జనసేన కలిసి నిడదవోలులో పోటీ చేస్తే గెలుపు ఖాయమని కొందరు దుర్గేష్‌కు సూచిస్తున్నారు. సాయంత్రం లోపు ఈ పరిణామాలపై నాయకులు అందరితో సమాలోచనలు జరిపి పోటీ విషయంపై ఓ నిర్ణయం తీసుకుంటామని దుర్గేష్ భావిస్తున్నట్లు చెప్తున్నారు. మొదటి నుంచి అనుకుంటున్నట్టే రాజమండ్రి రూరల్ టిక్కెట్ విషయంలో తెలుగుదేశం జనసేన మధ్య విభేదాలను రాజేసిందది. గోరంట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేగా సీనియర్ నాయకులుగా హైదరాబాద్‌లో చక్రం తిప్పి తన టిక్కెట్‌ను ఖరారు చేయించుకున్నారు. గోరంట్ల మొదటి నుంచి టిక్కెట్ నాదే గెలుపు నాదే అంటూ ప్రకటనలు చేస్తూ వచ్చారు. రాజమండ్రి రూరల్‌లో జనసేన పోటీ చేస్తుందని స్వయంగా పవన్‌కళ్యాణ్ ప్రకటించినప్పటికీ, ఆ నిర్ణయాన్ని అడ్డుకొని గోరంట్ల టిక్కెట్టు సాధించుకున్నారని చెప్పవచ్చు. రాజమండ్రి రూరల్ టిక్కెట్ విషయంలో జనసేనలో టీడీపీ చిచ్చురేపిందని, అందుకు పవన్ తలొగ్గడం ఏమిటని జనసైనికులు విమర్శిస్తున్నారు. చంద్రబాబు ఈ విషయంలో ఇద్దరికీ న్యాయం చేస్తామని ప్రకటించిన నేపథ్యం వెనుక కందులకు నిడదవోలు సీటు ఆఫర్ ఇచ్చినట్లు అయ్యింది. మరి కందుల నిడదవోలు వెళ్ళి పోటీ చేస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఈ ప్రతిపాదనపై మీ నిర్ణయం ఏమిటి అని మీడియా అడిగిన ప్రశ్నకు అందరితో మాట్లాడి చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటామని, ఆ తర్వాత తెలియజేస్తామని కందుల దుర్గేష్ బదులిచ్చారు.

# 'వైనాట్ పులివెందుల' అని రాబోతున్నాం

పవన్‌ను విమర్శించే వైకాపా కాపు నేతలు, జగన్ చేస్తున్న కాపు ద్రోహంపై ఎందుకు మాట్లాడారు?

మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ సూటిప్రశ్న

**అమరావతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి రాష్ట్రానికి ఏదో న్యాయం చేస్తారని అనుకోవటం ఎండమావిలో నీళ్లున్నట్టుగా భ్రమించటమే అని వైకాపా నేతలతో పాటు సిఎం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తుంటే వైకాపా కాపు నాయకులు ఎందుకు ఖండించరు? అని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రశ్నించారు.. కాపు సామాజికవర్గంపై ఏమాత్రం చిత్తశుద్ధి లేని వైకాపా కాపు నాయకులు జగన్‌రెడ్డి ఆదేశాలతో పవన్‌కళ్యాణ్‌పై మాత్రం వ్యక్తిగత ఆరోపణలు, దూషణలకు దిగుతారా? అని నిలదీశారు.. రాబోయే ఎన్నికల్లో టిడిపి-జననేన కూటమి 170 సీట్లతో అఖండ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్నారు.. వైకాపా సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని తెలిపారు. జగన్‌రెడ్డిని ఎపుడు ఇంటికి సాగనంపుదామా? జగనాసురుడి రాక్షస పాలనకు ఎపుడు అంతం పలుకుదామని అని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.. రాష్ట్రంలోని ప్రతి వర్గం, ప్రతి కులం, ప్రతి మతం ప్రజలు జగన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో వ్యతిరేకంగా ఓటు వేయబోతున్నారని తెలిపారు.. టిడిపి-జనసేన పొత్తు రెండఉ పార్టీల కోసం కాదని, ఈ కూటమి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చటం కోసం, రాష్ట్రాభివృద్ధి సాధించటం కోసం , నిరుద్యోగుల భవిష్యత్‌నిర్మించటం కోసం తెలుగుదేశం-జనసేన తాటిపైకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తే, వైకాపాకు ఉలుకెందుకు? అని ప్రశ్నించారు. 99 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించటంతో వైకపాఆకు నిద్రపట్టటం లేదన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 అంటున్నారని, మేం వైనాట్ పులివెందుల అనే నినాదంతో ప్రజల వద్దకు రాబోతున్నాయని కూన రవికుమార్ అన్నారు.

# నేడు అనంతపురంలో కాంగ్రెస్ భారీ సభ

మల్లికార్జున ఖర్గే, షర్మిల రాక సభ విజయవంతానికి రఘువీరా, శైలజనాథ్ భారీ సన్నాహాలు

**అనంతపురం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త బ్యూరో:** వైఎస్.షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ తరఫున అనంతపురం నుండి ఎన్నికల సం గ్రామానికి సిద్ధమౌతోందని, ఇందులో భాగంగా అనంతపురంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు కొత్తూరు బాలుర జూనియర్ కళాశాల ఆవరణంలో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తోంది. ఈ సభకు ఎఐసిసి అగ్రనేత, మల్లికార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిలా రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరౌతున్నారు. ఈ సభకు ఎఐసిసి ప్రతినిధులతో పాటు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ముఖ్యులు కూడా హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వామపక్ష పార్టీలతో కలసి కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని ఎన్నికల కురుక్షేత్రం లోకి దిగనుంది. ఇందులో భాగంగా అనంతపురం సభకు కాంగ్రెస్ తో పాటు సిపిఎం, సిపిఐ, రాష్ట్రనేతలు,జిల్లా నేతలు కూడా హాజరౌతున్నట్లు తెలు స్తున్నది. ఈ సభను విజయవంతం చేయాలని, సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్‌లు ప్రత్యేకంగా పట్టుదలతో ఉన్నారు. తమ సత్తా ఏమిటో చూపించాలని, రఘువీరారెడ్డి గట్టిపట్టుదల తో ఉన్నారు. అలాగే పిసిసి మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రమరాజు కాంగ్రెస్, రాయలసీమ వ్యవహారాల ఇన్‌చార్జ్ జంగా గౌతమ్,అనంతపురం జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, దాదా గాంధీ, సుధాకర్, శంకర్,తదితరులు కూడా భారీ సన్నా హాలు చేస్తున్నారు. మడకశిర, సింగనమల, పెనుకొండ, కళ్యాణదుర్గం తదితర నియోజకవర్గాల నుండి జనసమీకరణకు కాంగ్రెస్ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు.



అనంతపురం కొత్తూరు జూనియర్ కళాశాలలో బహిరంగ సభ జరిగే ప్రాంతంలో కాంగ్రెస్ తరపున భారీ కటౌట్లు ఏర్పాటు చేసిన దృశ్యం

# నేడు శ్రీకాకుళంలో చంద్రబాబు 'రా కదలిరా'

**అమరావతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** 'రా కదలిరా'కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఈనెల 26వ తేదీన శ్రీకాకుళంలో పర్యటించనున్నారు.

ఇప్పటికే 21 పార్లమెంట్ స్థానాల్లో జరిగిన 'రా కదలిరా' సభల్లో చంద్రబాబు పాల్గొన్నారు. కాగా 'రా కదలిరా' 22వ సభలో భాగంగా శ్రీకాకుళంలో జరిగే సభలో బాబు ప్రజలనుద్ధేశించి బహిరంగసభల్లో పాల్గొననున్నారు.

# ఆశిష్ వివాహ వేడుకలో విజయ్ దేవరకొండ సందడి

స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు సోదరుని కుమారుడు ఆశిష్‌రెడ్డి,అద్వితరెడ్డి వివాహ రిసెప్షన్‌లో టాప్ టాలీవుడ్ సెలబ్రిటీలు సందడి చేశారు.. దీనికి సంబంధించినఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ వేడుకలో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ప్రత్యేక అతిథిగా పాల్గొనగా,



విజయ్, రష్మిత తదితరులు స్పెషల్ అప్పియరెన్స్‌లు వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.. కాగా అగ్రహీరోలు నాగార్జున అక్కినేని, నాగచైతన్య, రామ్ పోతినేని సహా చాలా పాల్గొన్నారు. అయితే 'గీతగోవిందం' పెయిర్ విజయ్ దేవరకొండ, రష్మికలు పెద్ద సందడే చేశారు.

# రోజురోజుకీ పెరుగుతున్న 'కన్నప్ప' క్రేజ్

మంచు విష్ణు టైటిల్ రోల్‌లో భారీ బడ్జెట్‌తో పాన్‌ఇండియస్థాయిలో రూపుదిద్దు కుంటున్న చిత్రం 'కన్నప్ప'.. మంచు మోహన్‌బాబు సమర్పణలో మంచు విష్ణు స్వయంగా నిర్మిస్తున్నారు. ఇది తన డ్రీం ప్రాజెక్టు అని ఆయన పలు సందర్భాల్లో ప్రస్తావించారు కూడా.



ఈసినిమా ముఖేష్ కుమార్‌సింగ్ దర్శక త్వంలో ఈ మూవీ సిద్ధమవుతోంది.. ఇప్పటికే అధిగ భాగం షూటింగ్ జరుపుకుంది.. కాగా, కన్నప్ప క్యారెక్టర్‌కు సంబంధించి పోస్టర్‌ను రిలీజ్ చేసి సినిమాపై హైప్‌క్రియేట్ చేశారు.. ఈమూవీలో మహాశివుడిగా డార్లింగ్ ప్రభాస్ కన్పించబోతునానని. ఆయన పక్కన పార్వతిగా కంగనా రనౌత్ ఉంటుందనే టాక్ విన్పిస్తోంది. అంతేకాదు మలయాళీస్టార్ మోహన్‌లాల్ కీలకపాత్రలో నటిస్తు న్నారు. ఇలా పెద్ద స్టార్స్ అందరూ ఈచిత్రం కోసం పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈచిత్రంలో శివుడి పాత్రకు సంబంధించి ఫస్టలుక్ పోస్టర్‌ను రెడీ చేశారని తెలిసింది.. .మహాశివ రాత్రి కానుకగా ప్రేక్షకులకు ఈ పోస్టర్‌ను అందంచనున్నట్లు తెలుస్తోంది. పాన్‌ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ప్రాజెక్టు కావటంతో ప్రతి అప్‌డేట్ ఆసక్తికరంగా మారింది.. ఈ ఏడాదిలోనే ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# 'క్వీన్' సీక్వెల్ గ్యారెంటీ..!



బాలీవుడ్ స్టార్ నటి కంగనా రనౌత్ లీడ్‌రోల్‌లో నటించిన చిత్రం 'క్వీన్'.ఈచిత్రానికి వికాస్ బహ్లా దర్శకత్వం వహించారు.. ఈ చిత్రం ఎలాంటి సంచలనాలు సృష్టి చిందో తెలిసిందే. పదేళ్ల క్రితం రూ.23 కోట్ల బడ్జెట్‌తో దీన్ని నిర్మించారు.. అంతేకాదు ఈచిత్రం బాక్సాఫీసు వద్ద రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టుకుంది.. కంగన కెరీర్‌లోనే ఒక గొప్ప చిత్రంగా రికార్డుల కెక్కింది. ఈవిజయంతో కంగన పేరు 'క్వీన్' కంగనా..గామారిందనే సంగతి విదితమే.. అంతేకాదు ఆమె మార్కెట్‌ను భారీగా రెట్టింపు చేసింది చిత్రం..ఈ సినిమాకు సీక్వెల్‌గా క్వీన్2 కూడ ఉంటుం దనే ప్రచారం ఇపుడు మొద లైంది.. అయితే ఈ విషయాన్ని కంగన కొట్టిపారయేకుండా అంతే బజ్ క్రియేట్ చేసింది.. అయితే ఇప్పటిదాకా ఈ సీక్వెల్ ప్రాజెక్టు గురించి అధికారిక ప్రకటన రాలేదు.. అయితే ఓ ఇంటర్వ్యూలో 'క్వీన్'కు సీక్వెల్ ఉంటుందని దర్శకుడు వికాస్ రివీల్ చేశారు.. దీనిపై అభిమానులు స్పందిస్తూ ఈ ప్రాజెక్టు వీలైనంత త్వరగా ప్రారంభంకావాలని కోరుకుంటున్నారు.

## బాలీవుడ్ భామలకు ఏమాత్రం తీసిపోని ...

# 'ఆంధ్రాప్యారిస్' తెనాలి అందం!

తెలుగందం శోభితా ధూళిపాళ్ల .. .పుట్టింది, పెరిగింది ఆంధ్రా ప్యారిస్ తెనాలిలో .. ఎంత మంది తెలుగు హీరోయిన్లు ఉన్నా, శోభిత మాత్రం టాలీవుడ్ నుంచి బాలీవుడ్‌కు దూసు కెళ్లింది.. ఎప్పటికపుడు ట్రెండ్‌కు తగ్గట్టుగా తనను తాను మలచుకుంటూ నార్త్ బ్యూటీలకు ఏమాత్రం తీసిపోని విధంగా తన కెరీర్‌ను కొనసాగిస్తోంది. ఆమె రేంజ్‌కు తగ్గట్టుగానే మంచి ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది.. మోడ్రన్ కల్చర్‌తో నిరంతరం హైలెట్ అవుతూనే ఉంది.. ఆమె ఫ్యాషన్, పాత్రల ఎంపికలు ఆమె మరింత ఇంకాస్త ముందుకు తీసుకెళ్తున్నాయని అంటున్నారు. తాజాగా ఈ భామ కొత్త డిజైన్‌లో ఇన్‌స్టాలోకి వచ్చేసింది. షోల్డర్‌లెస్ డిజైనర్‌లో మెరిసి పోయింది. కుర్చీలో కూర్చొని ఫొటోలకు ఫోజు లిచ్చింది.. అంతేకాదు టాప్ బ్లాక్ పీస్ ధరించి కుర్రాలను మైకంలో పడేసిందనే కామెంట్లు విన్పిస్తున్నాయి..



# 'గీతాంజలి మళ్లీ వచ్చింది' పెద్ద హిట్ అవ్వాలి..



అందాల నటి అంజలి టైటిల్ పాత్రలోనటిస్తున్న హారర్ ఎంటర్‌టైనర్ గీతాంజలి మళ్లీ వచ్చింది.. 2014లో తక్కువ బడ్జెట్‌తో రూపొంది బ్లాక్ బస్టర్ విజయం అందు కున్న 'గీతాంజలి' చిత్రానికి ఇది సీక్వెల్‌గా రాబోతోంది.. కోన ఫిల్మ్ కార్పొరేషన్,ఎంవివి సినిమాస్ బ్యానర్లపై కోన వెంకట్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. శివ తుర్లపాటి ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం మార్చి 22న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో టీజర్‌ను విడుదల చేశారు. వేడుకలో దర్శకుడు బుచ్చిబాబు, బాబీ, గోపీచంద్‌మలినేని, హీరో శ్రీ విష్ణు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ, కోన వెంకట్‌గారితో గత ఏడాది నుంచి పనిచేస్తున్నానని అన్నారు. త్వరలో ఆయనతో ఓ చిత్రాన్ని చేస్తున్నట్లు తెలిపారు.. కాగా గీతాంజలి మళ్లీ వచ్చింది.. చిత్రం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంంజలిగారు యాభై సినిమాలు చేయటం అంటే మామూలు విషయం కాదన్నారు. ఓ తెలుగు గమ్మాయి ఇన్ని సినిమాలు చేస్తూ సక్సెస్ సాధించటం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ అంజలి మాట్లాడుతూ, ఈచిత్రం తనకు చాలా ప్రత్యేకమన్నారు. ఇది నాకు 50వ సినిమా అని తెలిపారు. నా కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుంది అని అన్నారు. ఈచిత్రం మరింత ఎక్కువగా నవ్విస్తుందని, భయపెడుతుందన్నారు.. ప్రేక్షకులు థియేటర్లలో మంచి అనుభూతి పొందుతారని తెలిపారు. దర్శకుడు శివకు మంచి భవిష్యత్ ఉందన్నారు.. కార్యక్రమంలో కోన వెంకట్, దర్శకుడు శివ తుర్లపాటి, బుచ్చిబాబు, దర్శకుడు బాబీ, గోపీచంద్ మలినేని, సత్యం రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.



vaartha.com

## నిర్మాతగా సక్సెస్ ఆనందంలో బాలీవుడ్ బ్యూటీ

బాలీవుడ్ బ్యూటీ ఆలియాభట్ నిర్మాతగా రాణిస్తున్న సంగతి విదితమే.. గత ఏడాది డార్లింగ్స్‌తో నిర్మాతగా పరిచయమైంది.. ఆలియా తొలి ప్రయత్నంతోనే సక్సెస్ అందుకుంది.. నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ అయిన చిత్రానికి మంచి స్పందన వచ్చింది.. తాజాగా వెబ్‌సిరీస్ నిర్మాణంలో ఆలియా సక్సెస్‌ను సొంతం చేసుకుంది.. అమెజాన్‌తో కలిసి అమ్మడు పోచర్ అనే వెబ్‌సిరీస్ నిర్మించింది.. గత ఫిబ్రవరి 23న ఈసిరీస్ అన్నిభాషల్లోనూ అమెజాన్‌లో అందు బాటులోకి వచ్చింది.. మంచి ఆదరణ పొందింది.. అంతేకాదు రిలీజ్ రోజునే ఇండియాలోనే అత్యధికంగా వీక్షించిన సిరీస్‌గా రికార్డు క్రిమేట్ చేసింది.. ఈసందర్భంగా ఆలియాభట్ సోషల్ మీడియా వేదికగా సంతోషం వ్యక్తం చేసింది.. మంచి





స్పందన ఎంతో ఆనందాన్నిస్తోందని చెప్పింది.. ఇది చూడరు వారు తప్పకుండా చూడాలని కోరింది.. మంచి కంటెంట్‌ను ఎపుడూ ప్రేక్షకులు ఆదరిస్తారు అనే విషయం మరోసారి నా విషయంలోనూ రుజువైందని తెలిపింది.. 2015 బ్యాక్‌డ్రాప్‌లో సాగే వెబ్‌సిరీస్ అని,,తండ్రి చేసినపాపాలకు పరిహారంగా అడవిలోని వన్యమృగాల్ని రక్షించాలనుకునే పాత్ర ఆకట్టుకుందని తెలిపింది. ఏనుగు దంతాల కోసం 18 ఏనుగుల్ని చంపేశారు..అన్న వార్త బయటకు రావటంతో మాల షాక్ అవుతుందని, ఇది మూల కథ అని, అక్కడ నుంచి కథ ఎలా సాగింది అన్నది ఆసక్తికరంగా ఉంటుందని చెప్పింది..

# కవర్‌పేజీ కెక్కిన 'ఆపరేషన్ వాలెంటైన్' జోడీ

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్.,. తాజా పాన్ ఇండియా మూవీ 'ఆపరేషన్ వాలెంటైన్' త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో తెరకెక్కిన ఈచిత్రం మార్చి1న ప్రేక్షకులను అలరించనుందని మేకర్స్ తెలిపారు.. ఈచిత్రంలో బాలీవుడ్ బ్యూటీ మానుషీ చిల్లర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇదిలా ఉండగా, ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ లో వరుణ్‌తేజ్ బిజీగా ఉన్నారు.







ఎన్నడూలేని విధంగా ఈసినిమాను ఆయన ప్రమోట్ చేస్తున్నారు. ఇటీవల ముంబయిలో పలు ఇంటర్వ్యూలు కూడ ఇచ్చారాయన.. అంతేకాదు పుల్వామా ప్రాంతానికి వెళ్లి అమరులైన సిఆర్పీఎఫ్ జవాన్లకు వరుణ్ నివాళులర్పించారు.. ఇక ఇపుడు తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా, తాజాగా వరుణ్‌తేజ్, మానుషిలు జోడీగా ప్రముఖ మ్యాగజైన్ కవర్‌పేజీపై దర్శనమివ్వటం అభిమానుల్లో ఎంతో ఉత్సాహం నింపింది.. . ఆయా కవర్‌పేజీల ఫొటోలను మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్‌చేశారు. కవర్‌పేజీపై 'ఆపరేషన్ వాలెంటైన్' జోడీ మంత్రముగ్ధులను చేస్తోందంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈమూవీతో మానుషీ చిల్లర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుండగా, వరుణ్‌తేజ్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. పవర్ ఫుల్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారి రుద్ర పాత్రలో వరుణ్ నటిస్తుండా, రాడార్ ఆఫీసర్ పాత్రలో మానుషి కనువిందు చేయనుంది. దర్శకుడు శక్తిప్రతాప్ సింగ్ హుడా తెరకెక్కించారు.. తెలుగుతోపాటు హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది..

# 'క్రూ' టీజర్ రిలీజ్

విమానం హైజాగ్ కథతో ఎన్నో సినిమాలు వచ్చాయనే సంగతి తెలిసిందే.. వైమానిక సిబ్బంది ఇక్కట్లు, అల్లరి నేపథ్యంలో పూర్తిగా భిన్నంగా ఉండే సినిమా ఒకటి రాబోతోంది.. విమానంలో ప్రయాణికులతో కమ్యూనికేట్ చేస్తూ కీలకపాత్ర పోషించే ఓ అందగత్తె అయిన ఎయిర్‌హోస్టెస్‌ల కథ ఇది.. 'ది క్రూ' అనే టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది.. టబు, కరీనాకపూర్ ఖాన్, కృతిసనన్ ఇందులో ఎయిర్ హోస్టెస్‌లుగా కన్పించనున్నారు. కథలోకి వెళితే ముంబయికి చెందిన ముగ్గురు సాధారణ ఎయిర్‌హోస్టెస్‌లు తమ కలలను నిజం చేసుకోవటానికి ప్రయాణం మొదలెట్టాక ఏం జరిగింది? అనేది సినిమా.. ఊహించని దురదృష్టం వారిని వెంటాడినతర్వాత ఎలాంటి మలుపులు తిరిగిందో అనే విషయం ఈచిత్రం తెలియజేస్తుంది.. రాజేష్ కృష్ణన్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం మార్చి 29న విడుదల కాబోతోంది.. మేకర్స్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.. ఇది ఎంతో ఆకట్టుకుంటోంది. క్రూ చిత్రం పూర్తి వినోదాత్మకంగా ఉంటుందని తెలిపారు..



ఎయిర్ హోస్టెస్‌లుగా ఉన్న ముగ్గురు అందగత్తెలు ఎలాంటి అల్లరి చేశారని తెరపై అందంగా కన్పిస్తుందన్నారు. కేవలం టైటిల్‌తోనే ఈచిత్రంపై అంచనాలు పెంచేశారు.. టీజర్ మొత్తం నాన్ స్టాప్ కామెడీ అందిస్తోందని అన్నారు.అసంతృప్తిగా ఉన్న ముగ్గురు ఎయిర్ హోస్టెస్‌లుతమ జీవితాల్లో కొత్త ఎత్తులకు ఎదగాలను కుంటారు.. ఈ ముగ్గురులో యుక్తవయస్కురాలి పాత్రలో కృతి ఆడంబరాలకు వెళ్తుంది.. టబు ముగ్గురిలో పెద్ద అమ్మాయి.. చాలా తెలివైనది... పైగా ప్రశాంతంగా ఉంటుంది... కాగా కరీనా డ్రమిటిక్ గాళ్‌గా కన్పిస్తుంది. ఈ ముగ్గురూ విమాన సంస్థల నుంచి వస్తువులు దొంగిలిస్తుంటారు. ఈ చోరీలు బోలెడంత హాస్యాన్ని క్రియేట్ చేయనున్నాయి.. వీరి సరదా, గందరగోళం నుంచి హాస్యం పుట్టిస్తుంది.. అయితే అందంలో మాత్రం ఒకరికిఒకరు పోటీ పడుతుంటారు.. వీరి నటన గురించి చెప్పాలంటే ఏముంటుంది. ఈ ముగ్గురూ జాతీయ అవార్డులు పొందినవారే.. ప్రముఖ హాస్యనటుడు కపిల్‌శర్మ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నారు. బాలాజీ మోషన్ పిక్చర్స్, టిప్స్ అఫీషియల్, ఎఎఫ్‌కెసిఎన్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఇది పూర్తి వినోదాత్మకంగా ఉంటుందని థియేటర్లలో ప్రేక్షకులు హాయిగా నవ్వుకునేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

# ఎస్‌ఎస్‌ఎంబీ 29...ప్రత్యేకాలు!

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తొలిపాన్ ఇండియా మూవీ కోసం కొన్ని నెలలుగా సన్నద్ధం అవుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల జర్మనీలో ఇందుకు అవసరమైన ట్రైనింగ్‌ను కూడ పూర్తిచే శారట... త్వరలో సినిమాకు సంబంధించిన వర్క్ షాప్స్ కూడ స్టార్ట్ కానున్నాయని సమాచారం. ఈమేరకు ప్రముఖ దర్శ కుడు ఎస్ఎస్ రాజమౌళి సిద్ధం అవుతున్నారని తెలిసింది. నాలుగైదు నెలలుపాటు సాగే ఈ వర్క్‌షాప్‌లో మహేష్ తో పాటు ఆయన కూతురు సితార కూడ



పాల్గొనుందని విశ్వసనీయ సమాచారం.. దీంతో సినిమాలో సితార కూడ నటిస్తుందా? అన్న హింట్ లీకైందని తెలుస్తోంది.. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగేలా రాజమౌళి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దబోతున్నారని టాక్ ఉంది.. అడ్వంచర్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ఉంటుందని అంటున్నారు. గ్లోబ్ ట్రాటింగ్ జానర్‌లో, పాన్ ఇండియాను దాటి పాన్ వరల్డ్‌నే షేక్ చేసేలా బిహైండ్ ఐడియాతో రంగంలోకి యూనిట్ దిగబోతోందని సమాచారం.. ఇదిలా ఉంటే సితార లాంచింగ్‌కు ఇదే మంచి సమయమని అభిమానులు ఒకింత భావిస్తున్నారు. సితార ఎంటీ విషయంపై పూర్తి క్లారిటీ కోసం వీరంతా వెయిట్ చేస్తున్నారు.

# నాని, సుజీత్ మూవీ అనౌన్స్‌మెంట్

వరుస హిట్స్‌తో దూసుకెళ్తున్న నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం డివివి ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న 'సరిపో దా శనివారం' చిత్రంలో నటిస్తున్నారు. నాని బర్త్‌డే స్పెషల్‌గా టీజర్‌ను విడుదలచేసిన ప్రొడక్షన్ హౌస్ మరో సర్‌ప్రైజ్ అందించింది.. నానిపుట్టినరోజున డబుల్ ట్రీట్‌ను అందిస్తూ బ్యానర్‌లో నాని 32ని ప్రకటించారు.. డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మించనున్న కొత్త చిత్రానికి దర్శకుడు సుజీత్ దర్శకత్వం వహించ నున్నారు.. సరిపోదా శనివారం షూటింగ్ పూర్తయిన తర్వాత ఇది ఫ్లోర్స్‌పైకి వెళ్లనుంది... ఇది సుజీత్ సినిమా. పవర్ తర్వాత లవర్ వస్తాడు.. నాని32అని నాని ట్వీట్ చేశారు.. అద్భుతమైన యాక్షన్ రైడ్‌గా రూపొందించబడిన ఈ చిత్రం కాన్సెప్ట్ వీడియో ద్వారా అనౌన్స్‌చేశారు. ఒక హింసాత్మక వ్యక్తి అహింసాత్మకంగా మారినపుడు అతని ప్రపంచం తలక్రిందులుగా మారుతుంది.. ఇది సినిమా బేసిక్ లైన్ స్టోరీ, ఇది యూనిక్ , ఇంట్రెస్టింగా ఉంటుందని తెలిపారు. ఈచిత్రం 2025లో విడుదల కానుంది. మరిన్ని వివరాలను త్వరలో మేకర్స్ తెలియజేయనున్నారు.



# శుభ్రతపై అవగాహన కల్పించడం..



నెలసరి.. అమ్మాయి జీవితంలో సహజమైన ప్రక్రియ! కానీ దీనికారణంగా ఏటా 2 కోట్ల మందికిపైగా అమ్మాయిలు చదువు మానేస్తున్నారని తెలుసా? అపోహలు, సౌకర్యలేమి.. ఇలా దీనికి దారితీస్తున్న కారణాలు బోలెడు. దీన్ని మార్చాలన్న ఉద్దేశంతో తీసుకొచ్చిందే 'ఉజాస్'. అదిత్యా బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ప్రోగ్రామ్‌ని అద్వైతేషా బిర్లా మొదలుపెట్టారు. దేశంలో నెలసరి ఆరోగ్యం. శుభ్రతపై అవగాహన కల్పించడం ఈ ప్రోగ్రామ్ ఉద్దేశం. దేశం నలు మూలలకీ ఈ సమాచారం చేరాలని 'ఉజాస్ మెన్‌స్ట్రువల్ హెల్‌నత ఎక్స్‌ప్రెస్'ని తీసుకొచ్చింది అద్వైతేష.
ఈ వ్యాను దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలు. 106 నగరాల్లో లక్ష కి.మీ ప్రయాణించనుంది. స్థానిక ఎన్‌జిఒలతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతోంది. ప్రజలకు అర్థమయ్యేలా నెలసరి. దానిపై కొనసాగుతున్న అపోహలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వగైరా అంశాల గురించి తెలియజేస్తున్నారు. ఉచిత శానిటరీ




న్యాప్కిన్లనూ అందిస్తున్నారు. ఇది వ్యాను కాదు. మార్పుకు పిలుపు. ఎందుకంటే నెలసరి నాలుగు రోజుల సమస్య కాదు. ఆ సమయంలో చేసే నిర్లక్ష్యం ఎన్నో అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఆ సమయంలో ఆరోగ్యకరమైన, గౌరవప్రదమైన జీవితం ప్రతి అమ్మాయి హక్కు. దాన్ని కల్పించే ప్రయత్నమే ఇది' అనేఅద్వైతేష.. శానిటరీ ప్యాడ్లను స్వయంగా తయారుచేయిస్తోంది. దీని కోసం పాతిక మంది ఆడవాళ్లకు ప్రత్యేక శిక్షణా ఇప్పించింది. వస్త్రంతో తయారైన వీటిని తిరిగివాడుకునేలా చూస్తోంది. ఆమె ప్రయత్నాన్ని అభినందించాల్సిందే కదూ !

**చెలి చిట్కా**

❍. మజ్జిగపై పేరిననీళ్లను వృథాగా పారపోయకుండా చపాతీల పిండిలో పోసి కలపండి. రుచిగా ఉంటాయి.
❍. మైదాపిండికీ గోధుమపిండికీ పురుగుపట్టకుండా ఉండాలంటే నాలుగు చెమ్చాల ఉప్పును శుభ్రమైన బట్టలో మూటకట్టి పిండి డబ్బాలో వేయండి.

# వివక్షను దాటి రక్షణ రంగంలో..



అమ్మాయిలు రక్షణ రంగంలో అడుగుపెట్టి.. త్రివిధ దళాల్లో తమ సత్తా చాటుతున్నారు. కదనరంగంలో కర్తవ్య నిర్వహణలో ముందుకు సాగుతున్నారు. తవ ద్దైన యుద్ధ విన్యాసాలతో, శత్రుదేశాలపై గర్జిస్తున్నారు. మొన్న కర్తవ్యపథ్‌లో ప్రతిభచాటిన ఈ వీరనారీమణులు.. ఇప్పుడు సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరుగుతోన్న వరల్డ్ డిఫెన్స్ షో-2024లో తమ శక్తిని ప్రపంచానికి చాటనున్నారు. దేశ రక్షణలో మహిళలు మగవారికి ఏ మాత్రం తీసిపోరని చాటి చెప్పే సందర్భాలెన్నో ఇటీవలి కాలంలో ఆవిష్కృతమవుతూనే ఉన్నాయి. తాజాగా సౌదీ అరేబియా రాజధాని రియాద్ ఇందుకు వేదిక అయ్యింది. ఈ మధ్య జరిగిన వరల్డ్ డిఫెన్స్ షోలో ఇండియా తరఫున ఆరత వైమానిక దళానికి చెందిన స్క్వాడ్రన్ లీడర్ భావనాకాంత్, ఆర్మీకి చెందిన కల్నల్ పొనుంగ్ డోమింగ్, నేవీ లెఫ్టినెంట్ అన్ను ప్రకాష్‌లు పాల్గొంటున్నారు. రక్షణ రంగలో వస్తోన్న మార్పులనూ, విజ్ఞానాన్నీ, కొత్త ఆలోచనల్నీ, సామర్థ్యాలను అన్వేషించడానికి ఉన్న దారుల్నీ ఇక్కడ చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి పలు దేశాల అత్యున్నత స్థాయి సైనికాధిపతులు, ప్రభుత్వో అధికారులు, రక్షణ రంగంలోని కీలక విభాగాధికారులు హాజరు కానున్నారు.

**యుద్ధవిమానాలు నడిపేస్తూ...**2016లో భారత వైమానిక దళంలో ఫైటర్ ఫైలట్‌గా చేరిన మొదటి ముగ్గురు మహిళల్లో భావనాకాంత్ ఒకరు. బిహార్‌లోని దర్భంగా జిల్లా బెగుసురాయ్ ఆమె స్వస్థలం. మధ్యతరగతి కుటుంబం. ఖోఖో, బ్యాడ్మింటన్‌ల్లో ప్రతిభ చూపుతోన్న ఆమెను చూసి అంతా క్రీడాకారిణి అవుతుందనుకున్నారు. కానీ, సవాళ్లను సాధించడమంటే ఇష్టమున్న భావన ఫైలట్ కావాలని కలలు కన్నారు. 2014లో ఇంజినీరింగ్ పూర్తిచేసి కొన్నాళ్లు ఓ ఎంఎన్‌సి కంపెనీలో చేరారు. తర్వాత తన లక్ష్యం దిశగా అడుగులు వేస్తూ ఎఎఫ్‌సిఎటి పరీక్షలో ఉత్తీర్ణత సాధించి హైదరాబాద్ లోని ఎయిర్‌ఫోర్స్ అకాడెమీలో శిక్షణలో చేరారు. కఠోర దశలన్నీ అవలీలగా దాటేసి 2017లో ఫైటర్ స్క్వాడ్రన్‌లో చేరారు. అంబాలా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి మిగ్ 21 బైసన్ యుద్ధ విమానాన్ని 1400 గంటల పాటు ఒక్కరే నడిపి రికార్డు సృష్టించారు. ప్రస్తుతం భావన ఐఎఎఫ్‌కు చెందిన సుఖోయ్ ఎస్‌యూ-30 ఫ్లీట్‌లో ఫైలట్‌గా పనిచేస్తున్నారు. నేడు జరిగే చర్చల్లో రక్షణ రంగంలో లింగ వైవిధ్యం, మహిళల ప్రాతినిధ్యం వంటి విషయాలతో పాటు కంబాట్ ఏవియేషన్‌లో లింగ భేదాన్ని తగ్గించడంలో భారతవైమానిక దళ కృషిని వివరించనున్నారు.

**ఇంజినీరింగ్‌అద్భుతాలు చేస్తూ...**
పొనుంగ్ డోమింగ్‌ది అరుణాచల్‌ప్రదేశ్. భారతసైన్యంలో కల్నల్ స్థాయి పదోన్నతి అందుకున్న ఆ రాష్ట్ర మొదటి మహిళాధికారి. 2008లో భారతసైన్యంలో లెఫ్టినెంట్‌గా నియమితులయ్యారామె. నాలుగున్నరేళ్లలోనే మేజనర్ స్థాయికి ఎదిగారు. 2014లో డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో యునైటెడ్ నేషన్స్ పిస్ కీపింగ్ ఫోర్స్ మిషన్‌లో పనిచేశారు. 2019లో లెఫ్టినెంట్ కల్నల్ స్థాయికి పదోన్నతి పొందారు. పొనుంగ్ మహారాష్ట్రలోని వాల్ చంద్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుంచి సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఆర్మీలో చేరక ముందు కొంత కాలం ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేశారు. ఆమె నాయకత్వం వహిస్తోన్న యూనిట్ ప్రస్తుతం లాద్దాఖ్‌లోని డెమ్‌చోక్ సెక్టార్‌లో హై ఆల్టిట్యూడ్ రోడ్‌ని నిర్మిస్తోంది. దీనిద్వారా సుదూర ఔట్‌పోస్టుల్లో ఒకటైన పుక్చేకు కనెక్టివిటీని అందించనున్నారు. ఇది అతి సున్నితమైన ప్రాంతంలో వాస్తవ నియంత్రణ రేఖకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. అంతేకాదు, తూర్పు లద్దాఖ్‌లోని ఎల్‌ఎసి సమీపంలో ఉన్న అధునాతన ల్యాండింగ్ గ్రౌండ్‌ను యుద్ధ కార్యకలాపాలకోసం పూర్తి స్థాయిలో అప్‌గ్రేడ్ చేసే కీలక ప్రాజెక్టుకు కూడా నాయకత్వం వహిస్తున్నారు. ఈ కార్యనరకమంలో సైనిక కార్యకలాపాల్లో మౌలిక సదునాయాల అభివృద్ధి, ఇంజినీరింగ్ పోషించే కీలకపాత్ర వంటి విషయాలను ఈ సమావేశాల్లో ప్రస్తావించనున్నారు.

**యుద్ధనౌకలో సేవలందిస్తూ...** ఇక అన్ను ప్రకాష్ నావికావైమానిక కార్యకలాపాల అబ్జర్వర్. ఐఎన్ఎస్ కొచ్చి అనే ఫ్రంట్ లైన్ డిస్ట్రాయర్‌లో పనిచేస్తోన్న మొదటి మహిళాధికారుల్లో ఒకరు. భారతనౌకాదళంలో యుద్ధనౌకలో సేవలందిస్తోనన మహిళల ప్రాతినిధ్యం, దేశ సముద్ర రక్షణ సామర్థ్యాల గురించి ఇక్కడ చర్చించనున్నారు.

# నేలపై కూర్చోవడంలో ప్రయోజనాలు



తినేటప్పుడూ, టివి చూసేటప్పుడూ కుర్చీల మీదో, మంచాలమీదో కూర్చుని తినేస్తుంటారు. గంటల తరబడి సోఫాలపై వాలిపోతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో వెన్ను, నడుము, తుంటిలో నొప్పి వంటివి తలెత్తుతాయి. అదే సమయంలో నేలమీద కూర్చోవడం వల్ల బోలెడు ప్రయోజనాలూ ఉన్నాయి. అవేంటంటే..

★. నేలమీద కూర్చొని తినడం వల్ల.. ముందుకు వంగి తినాల్సి వస్తుంది. అలా చేసే క్రమంలో పొట్ట కండరాలు కదులుంటాయి. దీనివల్ల జీర్ణ ప్రక్రియ సజావుగా సాగడానికి సాయపడే రసాలు విడుదలవుతాయి.

★. గంటల తరబడి సోఫాల్లో కూర్చోవద్దు. ఆ అలవాటుని మానుకోలేకపోతుంటే గోడవారగా చాపవేసి కింద కూర్చుని వీపుని నిటారుగా ఉంచి, కాళ్లను చాచండి. దీనివల్ల నడుము కండరాలు బలపడతాయి. తరచూ కింద నుంచి లేవడం, కూర్చోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు తగ్గుతుంది. ఆకలి అదుపులో ఉంటుంది. అలసట, శరీర బలహీనతలూ తగ్గుతాయి.

★. నేలమీద పద్మాసనంలో కూర్చోవడం వల్ల శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. నడుము చుట్టూ ఉన్న కండరాల నొప్పి తగ్గుతుంది. ఇలా క్రమం తప్పకుండా చేయటం వల్ల మిమ్మల్ని మీరు దృఢంగా మార్చుకోవచ్చు.

# ముచ్చటైన వంకాయ రూపాలు






వంకాయలు చూడచక్కటి రంగులో ఆకర్షణీయంగా ఉంటాయి. ఇక రుచి గురించి చెప్పాల్సిందేముంది. అద్భుతమే. అందుకే శాకాహారుల్లో చాలామందికి నచ్చే కూర ఇది. అంత ముచ్చటైన వంకాయలకు..చీమ నుంచి పెంగ్విన్ వరకూ అనేక రూపాలిచ్చేశారు. భలే ఉన్నాయి కదూ!











# మెనోపాజ్ దశలో బరువు..



చాలామంది మహిళలు మెనోపాజ్ దశలో బరువు పెరగడం సహజం. శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల స్థాయులు తగ్గిపోవడం, వయసు పెరిగే కొద్దీ కండరాల దారుఢ్యం తగ్గి.. శరీరంలో కొవ్వు పేరుకుపోవడం మొదలైన కారణాలే ఈ సమస్యకు కారణమవుతా యంటున్నారు నిపుణులు. అలాగే వయసు పైబడే కొద్దీ శరీరంల జీవక్రియల రేటు మందగించడం వల్ల క్యాలరీలు కరిగించే శక్తి కూడా రోజు రోజుకీ క్షీణిస్తుంది. అయినప్పటికీ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సరైన ఆహార నియమాలు పాటించడం.. వంటి వాటి వల్ల బరువు తగ్గే అవకాశం ఉంది. ఈ క్రమంలో మెనోపాజ్ దశలో బరువు తగ్గాలంగే ఎలంటి విషయాలు దృష్టిలో ఉంచుకోవాలో తెలుసుకుందాం..

**సమతులాహారం..** మెనోపాజ్ దశలోకి చేరిన మహిళలు బరువు పెరగకుండా ఉండాంటే క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడంతో పాటు సమతులాహారం తీసుకోవడం కూడా ముఖ్యమే. దీనికోసం తాజా పండ్లు, కూరగాయలు, వంటి పోషకాలు ఎక్కువగా లభించే ఆహార పదార్థాల్ని తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే సంబంధత నిపుణులను సంప్రదించి వాళ్ల సలహా మేరకు ఆహారంలో మార్పులు చేసుకుంటే మెరుగైన ఫలితాలు పొందచ్చు.

**వ్యాయామం...** వయసు పైబడే కొద్దీ రకరకాల ఆరోగ్య సమస్యలతోసపాటు బరువు పెరగడం కూడా ఒక పెద్ద సమస్యగా మారుతుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశలోకి చేరిన మహిళల విషయంలో పెరిగే బరువుతో పాటు పలు అనారోగ్యాలూ వేధిస్తాయి. వీటి నుంచి విముక్తి పొందాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ఓ మార్గం. ఇంట్లో రోజువారీ పనులతో పాటు ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేయడం, నిపుణుల సలహాతో జిమ్‌లో చేరడం, పలు వ్యాయామాలు చేయడం అవసరం. దీనివల్ల బరువు తగ్గడం మాత్రమే కాదు.. ఆరోగ్య సమస్యలకూ చెక్ పెట్టచ్చు.




**ఒత్తిడి నుంచి విముక్తికి ...** మెనోపాజ్ దశలో చాలామందికి ఎదురయ్యే రకరకాల ఒత్తిళ్ల వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. ఫలితంగా ఈ సమస్యలు బరువు పెరగడానికి దారితీస్తాయి. మరి దీన్నుంచి విముక్తి పొందాలంటే మెడిటేషన్, యోగా.. వంటి శిక్షణ తరగతుల్లో చేరడం ఉత్తమం. దీనివల్ల అటు ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత సొంతమవుతుంది. ఇటు రాత్రుళ్లు నిద్ర కూడా బాగా పడుతుంది. ఫలితంగా బరువు తగ్గచ్చు.

**సంకోచం వద్దు...** కొంతమంది మహిళలు కొన్ని రకాల ఆరోగ్య సమస్యల గురించి డాక్టర్ వద్ద చెప్పడానికి వెనకాడుతుంటారు. మెనోపాజ్ తర్వాత వచ్చే సమస్యల విషయంలోనూ అలాగే చేస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. మీ సమస్యలన్నింటినీ ఎటాంటి సంకోచం లేకుండా చెప్పగలిగినప్పుడే, ఒకవేళ ఈ దశలో అవసరమైతే.. హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ బ్యాలన్సింగ్ థెరపీ.. లాంటి చికిత్సల గుఇరంచి వైద్యులు సూచించే అవకశం ఉటుంది. ఆయా చికిత్సల వల్ల కూడా మెనోపాజ్ దశలో బరువు పెరగడాన్ని అదుపులో ఉంచుకోవచ్చు.

# అన్నంతో దోసె

**తయారీకి కావల్సినవి :**... అన్నం - 2 కప్పులు, పుల్లని పెరుగు, రవ్వ, గోధుమపిండి- 1 కప్పు చొప్పున ఉప్పు-రుచికి సరిపడా, వంటసోడా - 1 టీస్పూన్, నీళ్లు - తగినన్ని.



**తయారీ :** ముందుగా మిక్సీలో అన్నం, పెరుగు వేసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. అనంతరం అందులో రవ్వ, గోధుమపిండి, వంటసోడా ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని, కొద్దిగా నీళ్ల పోసుకుని.. ఒక బౌల్లోకి తీసుకోవాలి. తర్వాత తగినంత ఉప్పువేసుకుని బాగా కలుపుకొని దోసెల్లా వేసుకోవాలి. అభిరుచిని బట్టి ఉల్లిపాయముక్కలు, క్యారెట్ తురుము వంటివి వేసుకుని గార్నిష్ చేసుకోవచ్చు.

# చర్మ సంరక్షణకు బొగ్గు పొడి

చర్మాన్ని సంరక్షించే మాస్క్ ! బొగ్గు పొడితో (యాక్టివేటెడ్ చార్‌కోల్) తయారుచేసిన కొన్ని పూతలు చర్మాన్ని తాజాగా ఉంచు తాయంటు న్నారు నిపుణులు.

◆ కాలమేదైనా చాలామందిని జిడ్డు చర్మం ఇబ్బంది పెడుతుంటుంది. ఇలాంటి వారు యాక్టివేటెడ్ చార్‌కోల్‌తో తయారుచేసిన మాస్క్ క్లెన్సర్‌ని వాడితే అతిగా విడుదలయ్యే నూనెలు తొగిపోతాయి. చర్మం మృదువుగానూ మారుతుంది. అలాగే ఈ మాస్క్ క్లెన్సర్ చర్మం సహజ నూనెల్ని కోల్పోకుండా చేస్తుంది.

◆. వాతావరణంలో ఉండే దుమ్మూ-ధూళి చర్మంపై చేరడం వల్ల స్వేద రంధ్రాలు మూసుకుపోయే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో కొద్ది బొగ్గుపొడి కలిసిన ఫేస్ మాస్క్ ఉపయోగిస్తే అది మృతకణాలను తొలగిస్తుంది. మురికి బయటకు వచ్చేలా చేస్తుంది. అయితే ఈ మాస్కులు వాడే విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల సలహా మేరకు చర్మతత్వాన్ని బట్టి ఎంచుకోవాల్సి ఉంటుంది.



**ఆధ్యాత్మికం**

# దయాస్వరూపిణి



కోల్‌కత్తా సమీపంలోని ఆ ఊరు కరవుకాటకాలతో విలవిల్లాడుతోంది. గ్రామస్థుల ఆకలి బాధలు చూసి పల్లెలోని రామచంద్రముఖర్జీ, శ్యామసుందరీదేవి దంపతులు చలించి పోయారు. రామభక్తులైన వాళ్లిద్దరూ తమకు పండిన ధాన్యంతో అన్నార్తులకు భోజన ఏర్పాట్లు చేశారు. వేడివేడిగా పులగం వండి కుటుంబసభ్యులతో కలసి వడ్డించసాగారు. గ్రామస్థులు ఆవురావురుమంటూ విస్తళ్ల వద్దకు వచ్చారు. ఆకలితో నకనకలాడుతూ ఉండటంతో పులగం వడ్డించిన వెంటనే గబగబా తినబోయారు. కానీ అది చాలా వేడిగా ఉండటంతో తినటం ఇబ్బందిగా ఉంది. వాళ్ల పరిస్థితిని రామచంద్ర పదేళ్ల కూతురు దూరం నుంచి గమనించింది. పరుగున లోనికెళ్లి విసనకర్ర తెచ్చి, పదార్థాలు చల్లబడేందుకు విసరసాగింది. అది చూసి అంతా ఉద్విగ్నతకు లోనయ్యారు. చిన్ననాటి నుంచే ఇలా తన మాతృ హృదయాన్ని, కరుణాంతరంగాన్ని ఆవిష్కరించిన ఆ దయామయి మరెవరో కాదు. రామకృష్ణపరమహంస ధర్మపత్ని, రామకృష్ణ సంఘజనని అయిన శారదాదేవి. పరుల కష్టాన్ని తన కష్టంగా భావించి పరితపించే సానుభూతి ఆధ్యాత్మిక జీవనానికి ప్రథమ అర్హత అని పసివయసులోనే నిరూపించారామె. తదనంతర కాలంలో ఆమె అన్నపూర్ణాదేవి అయ్యారు. పరమహంస శిష్యుల క్షుద్బాధనే కాదు. ఆధ్యాత్మిక పిపాసను కూడా తీర్చారు. స్థాయీ భేదం లేకుండా అందరూ శారదాదేవి మాతృప్రేమను ఆస్వాదించినవారే! ఎందరో విదేశీయులు కూడా ఆ ప్రేమమూర్తికి ప్రియశిష్యులయ్యారు. ఎవరు తనను ఆశ్రయించినా నీకొక అమ్మ ఉందని గుర్తుంచుకో! అమ్మను నేనుండగా.. ఇక భయమెందుకు? మంచివాళ్లే కాదు, తెలిసీ తెలియక చెడు నడత నడిచినవాళ్లు కూడా నా బిడ్డలే. పిల్లవాడు బట్టల్ని మురికి చేసుకుంటే. తల్లి దూరం పెడుతుందా? అంటూ అమిత ఆదరణతో అందరికీ సాంత్వననిచ్చేవారు. అందుకే రామకృష్ణ పరమహంస ప్రత్యక్ష శిష్యుడు స్వామి అభేదానంద శారదాదేవిని. శరణన్న ఆర్తుల దుఃఖాలను ఉపశమింపజేసే తల్లి, యోగీంద్రుడైన రామకృష్ణులతో పూజలందుకున్న జగజ్జనని, యుగధర్మాన్ని ఆవిష్కరించిన తల్లి, భక్తి విజ్ఞానాలను ప్రసాదించే దయాస్వరూపిణి అయిన శారదాదేవికి నిత్యం నమస్కరిస్తున్నాను అంటూ కీర్తించారు.

# కుంగుబాటుని గుర్తించాలి !



వెనుక పడు తుంటారు. అలసట, ఇతరత్రా ఆందోళనలు అన్నీ సాధారణమే అని కొట్టిపారేస్తుంటారు. కానీ, దీన్ని నియంత్రించకపోతే మరెన్నో అనారోగ్యాలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు మానసిక నిపుణులు. మరి దీన్నెలా గుర్తించాలో తెలుసా?

◆. ఒక్కోసారి కంటిమీదకు కనుకురాదు. వచ్చినా కలత నిద్రే. మరోసారి ఏడెనిమిది గంటలు నిద్రపోయాక కూడా అలసటగానే అనిపిస్తుంది. ఈ అలసట మనసునే కాదు.. శరీరాన్నీ ప్రభావితం చేస్తుంది. దాంతో ఒళ్లునొప్పులూ, తలనొప్పి వంటివి సహజంగానే ఇబ్బంది పెడతాయి. వీటికి ఒత్తిడీ, కుంగుబాటే కారణం కావొచ్చట. మరి ఇలాంటి లక్షణాలు తరచూ కనిపిస్తుంటే చికిత్స తీసుకోవడానికి వెనుకాడొద్దు!

◆ చిన్నచిన్న విషయాలు గుర్తుండవు. తెలియని దిగులు వెంటాడుతుంది. దేనిమీదా ఏకాగ్రత ఉండదు. అప్పటికప్పుడు భావోద్వేగాల్లో తీవ్ర మార్పులు కనిపిస్తాయి. చిన్న విషయానికే ఏడవడం, తీవ్రమైన కోపం, అపరాధభావం వంటివన్నీ కలగలపి కనిపిస్తుంటాయి.

◆. లైంగికవాంఛలు తగ్గడం కూడా కుంగుబాటు లక్షణమే. మెదడులోని అనేక విషయాలు అలజడి రేపడమే ఇందుకు కారణం. ఎక్కువ రోజులు భాగస్వామికి దూరంగా ఉండటానికి యత్నిస్తుంటే ఓసారి వైద్యులను సంప్రదించడమే మేలు.

వస్త్ర మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

Bharat tex 2024
Global Textile Expo
New Delhi | Feb 26-29

TEXTILES
FASHION
SUSTAINABILITY



భారత్‌దేశంలోని ప్రపంచస్థాయి అతి పెద్దదైన
మహా వస్త్ర పరిశ్రమ వేడుక

శుభ ప్రారంభోత్సవం

భారత్ టెక్స్ 2024

శ్రీ నరేంద్ర మోదీ గారిచే
గౌ॥ భారత ప్రధాని

26వ ఫిబ్రవరి, 2024 ఉ॥ 10: 30 గం॥

భారత్ మండపం, న్యూఢిల్లీ

10,000+ జౌళి పరిశ్రమ ఉత్పత్తులు
3,000+ విదేశీ కొనుగోలుదారులు
50+ సభా సమావేశాలు & చర్చా వేదికలు
3,500+ బ్రాండ్‌ల ప్రదర్శనల

భారత ప్రధాని దార్శనిక నాయకత్వంలో
పరివర్తనా పరిణామాలకు కొత్తచొరవలు

- PM మిత్రా పార్క్ పథకం క్రింద మౌలిక సదుపాయాల పటిష్టతతో రూ. 70,000 కోట్ల పెటుబడి ఆకర్షించి 20 లక్షల అదనపు ఉద్యోగాల కల్పన
- సమర్థ పథకం క్రింద 87% మహిళా లబ్ధిదారులకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉద్యోగ అవకాశాలు
- జాతీయ సాంకేతిక జౌళి పరిశ్రమ మిషన్- భారత దేశంలో వస్త్రపరిశ్రమ సాంకేతిక పటిష్టతకు రూ. 1,480 కోట్లు అంచనా వ్యయం
- నేతపనివారికి మరియు వృత్తి కళాకారులకు 65 లక్షల ఆధార్ ఆధారిత గుర్తింపు కార్డులు
- రాష్ట్ర మరియు కేంద్ర పన్నులు & లెవీలు రిబేటును (RoSCTL) మార్చి 2026 వరకు పొడిగింపు
- 2.5 లక్షల కొత్త ఉద్యోగాల కల్పనకు రూ. 25,000 కోట్లు పెట్టుబడి ఆకర్షించి M&MF మరియు టెక్నికల్ టెక్స్‌టైల్స్ పురోగతికి ఉత్పత్తి సంధాన ప్రోత్సాహక పథకం (PLI)

DD న్యూస్ పై ప్రత్యక్ష ప్రసారం

ఉచిత రిజిస్ట్రేషన్ కొరకు QR స్కాన్ చేయండి

జౌళి ఉత్పత్తుల ఎగుమతి పురోభివృద్ధి మండలి యొక్క సమాక్య (EPCs)

cbc 05125/15/0029/2324

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.